భూరియశంబిచ్చుఁ బురుషోత్తముం డెప్డు
వాక్పైష్ణవుణం బిచ్చు వాయుసుతుఁడు

గీ॥ ననుచు నాశీర్వచించెడు నమలమతిని
వింజమూర్యన్వయుండైన వేంకటవర
సింహగురువరుఁ డెప్పుడు సిద్ధసాధ్య
వినుతుఁ డైవట్టివిష్ణుని వినతిఁ జేసి. 1.

230. మామిళ్లపల్లి సూర్యనారాయణమూర్తిగారు.

వీరి నివాసస్థానము గోదావరిజిల్లా పెద్దాపురం తాలూకా ధర్మవరము. హరితసగోత్రము తండ్రి నారాయణగారు. తల్లి వెంకటరమణమ్మ. వీరు ధర్మవరము బోర్డుస్కూలుమాస్టరుగా నున్నారు. సంస్కృతాంధ్రభాషాజ్ఞానము కలవారు. వీరి జననము, సర్వధారి నామ సంవత్సర జ్యేష్ఠ బహుళ పాడ్యమి. వీరు రచించిన గ్రంథములు:—హరిహరస్తుతి వారణమాల (స్తోత్ర గ్రంథము) 2. జానకీపరిణయము. (హరికథ)

చ॥ అలఘుభుజంగరాజ గుణమాశ్రిత కోటికి మేలొసంగెనా
వలవిబుధాళి పుణ్యజనులచ్యుతు సత్కృపఁ జెందిరందునం
బలువిబుధుల్సుధాప్రమద వైభవమొందిరి తద్గుణంపు మే
లలయచలాప్తినింగనెడు నద్రిరధీరభుజంగరాడ్వరా. 1.

1. భుజంగరాజగుణము. { శేషుఁడనెడు రజ్జువు,
భుజంగరావుగారి సుగుణము.

2. విబుధాళి ... { దేవతాసమూహము.
పండితసముదాయము.

సభబూజనీయురాలైన ధీమతీసదయవ
శుభమోహనునీతిసీతాభి ధానకేసుజనకీర్తి. 4.

క॥ శుభములు కలుగును గావుత
శుభములుమీదంపతులకు శోభిలఁగలుగున్
విభవాలంకృత పరిణయ
శుభములుమీకగును గాత సుఖముగధరలోన్ 5.

229. వింజమూరి వేంకటనృసింహాచార్యులుగారు.

వీరి నివాసస్థానము విజయనగరము దగ్గఱసత్తెయ్యపేట. వయస్సు 53 సంవత్సరములు. విశిష్టాద్వైతులు. యజుశ్శాఖ, కౌశికస గోత్రులు. నాటుపురముద్రావిడులు, తండ్రిశ్రీనివాసాచార్యులుగారు, తల్లిమంగాంబ. అద్వైత, విశిష్టాద్వైత వేదాంతశాస్త్రములు ప్రధానవిద్యలు. అలంకార జ్యోతిశ్శాస్త్రాదు లుపసర్జనవిద్యలు.

సీ॥ సద్గమన్నాట్యన్నవాయుఁడౌ వేంకట
సత్యనారాయణ సత్తమునకు
నాతనిపత్నియౌ హైమవతీసీత
విజయలక్ష్మ్యాఖ్య చేవెలయుసతికి
నాయుష్యదీర్ఘ్యమబ్జాసనుండిచ్చుత
నారోగ్యమొసఁగుతనబ్జసఖుఁడు
ఐశ్వర్యమిచ్చునయ్యబ్జధరుఁడుచాల
సామ్రాజ్యమొసఁగుత శచిమగండు
నీతినిచ్చునుచాలనిర్జర గురుఁడెప్డు
విద్యలెలమినిడు విధిసుపత్ని

5. నలుగు మొదలగు ప్రత్యేకసందర్భపాటలు. వీరికిఁ దెలుఁగు, ఇంగ్లీషు, గ్రీకు, హిందూస్తాని భాషలువచ్చును. సంగీతమందు చాలయాశకలదు. వాద్యములయందు చాలయిష్టము. ప్రస్తుతమునిలువయున్న కుటుంబము, సువార్తికుఁడయినతండ్రిసమూయేలు, విద్యార్థియగుతమ్ముఁడు, అబ్రహాము. కుమారుఁడగు జార్జిబెన్ని. భార్యకృపమ్మ సువార్తికమయినసేవను రేపల్లెలోనే ప్రారంభించి యింతవఱకు నక్కడనే పని చేయుచున్నారు. రివరెండు బర్గరు దొరగారి చార్జిలోఁ బనిచేసిరి. ఇండియన్ క్రిస్టియన్ మేరేజిఆక్టు ననుసరించి గౌనర్న్ కౌన్సిల్ వారు వివాహ రిజిస్ట్రారుగా లైసెన్సు ఇచ్చినారు. తెనాలి, రేపల్లె తాలూకాలసెక్రటరీగాను, తెనాలిలోని లైబ్రరీకికూడ కార్యదర్శిగాను పనిచేయుచుండిరి. శూద్రజాతివారిమధ్య జరుగుచున్న పనియొక్కవ.

ఉ॥ శ్రీరమణీయకారణుఁడ శ్రీప్రభువా సకలాంతరాత్మసం
సారవిదూరఘోరకలుషవ్రజ నాశసమస్తజీవనా
ధారయశోవిహారవిబుధ స్తవనీయచరిత్రదీనమం
దారక యీవధూవరుల ధాత్రినిఁ జీవనలొందఁజేయుమా. 1.

గీ॥ ఘనులు శ్రీరావు బహదరు వినయగుణులు
పేరుగణగణ్యమోగుచు వెలయుచున్న
రాజశ్రీమాన్య సుభుజంగరాయపుత్త్రి
బాలికామణియగు హైమవతియకాదె. 2.

గీ॥ ఇలనుగీర్తికెక్కిన మహాదిష్టమతులు
సకలసౌభాగ్యముల నొందుసత్యనుతులు
ధరను రాజవంశంపు శ్రీగన్యపితలు
రాజశ్రీభుజంగేంద్రులే రమ్యమతులు. 3.

చక్కర॥ శుభమోసునామధేయాన్వితాత్మజానుగుణశీల
విభవాకృతాత్మరూపంపుఁబుత్త్రికావినయబాల

228. కూచిపూడి రాజరత్నముగారు.

వీరి తండ్రి సమయేలు. తల్లి హన్నమ్మ. కాపురము తెనాలితాలూకా కూచిపూడిగ్రామము. ఆ 1888 సంవత్సరము శుక్రవారమున జన్మించిరి. శాఖ అబ్రహాము. జీవనము వ్యవసాయము. తల్లియుఁ దండ్రియు, ఏ. ఇ. యల్. యం. సువార్తసేవకులు, మతభక్తిగల కుటుంబములో జన్మించి భయభక్తులతో పెంచఁబడి 1898 సంవత్సరములో గుంటూరు బోర్డింగులోఁ జేర్పఁబడి మూఁడవ తరగతి మొదలు మెట్రిక్యులేషను తరగతివఱకును జదివి 1908 సంవత్సరము జనవరి నెలలో వేదపారాయణమునకై ప్రత్యేకించఁబడిరి. డాక్టరు అబర్లీ, రివరెండు కెన్నడీదొరగార్ల యాజమాన్యముక్రింద థియలాజికల్ సెమినరీ (వేదవిద్య) లోఁ గృతార్థులై 1910 వ సంవత్సరము జనవరి నెలలో సువార్తికులుగా గుంటూరుజిల్లా రేపల్లెపట్టణమున నుంచఁబడిరి. ప్రస్తుతము మిషనుకు సంబంధించిన సంఘసూపరువైజరు, తాతకు విద్య లేదు. తల్లిదండ్రులతో నారంభము. తల్లి, తమ్ముఁడు, చెల్లెలు, భార్య, కుమార్తె, వీరిమరణము వలనఁగలిగిన మనశ్చింతల యనుభవమే శోధనలు, బ్రదుకుయొక్క యుద్దేశ్యములు:—1. కొరింథి, 9-16-17 వాక్యములు. సువార్తను ప్రకటింపవలసిన భారము వీరిమీఁదనున్నది. కవిత్వము:—ఇది నేర్పువలనఁగాక స్వాభావికముగా మొదట చిన్నచిన్న కీర్తనలతోఁ బ్రారంభింపఁబడి బడిలోఁబయితరగతులలో ఛందస్సు నేర్పుచుండఁగా వృద్ధిపరుపఁబడినది. దానియందెక్కువ కృషిచేయనందునను, ప్రోత్సాహపరచు వారెవరును లేనందునను, అదియాలాగైనది. సువార్తికమయిన సేవకుఁదగినంత కావ్యజ్ఞానముంటే అదే చాల తృప్తికరమని తరుచుగాఁ దలంపుగలుగును. వీరు రచించిన గ్రంథములు:—1. క్రీస్తుమతకీర్తనలు. 1905. 2. క్రీస్తు జన్మవిలాసము, 1918. 3. అడెసులకు సంబంధించిన పద్యములు, కీర్తనలు మొదలైనవి. అచ్చువేయవలసినవి:—1. ద్రాక్షతోట, ఉపమానవిలాసము, 2. యాత్రికుని ప్రయాణము, సంభాషణ, 3. పూవులగంపచరిత్ర, కథారూపము, 4. బడుల కుపయోగించు పాటలు,

భుజంగరాయ భూజానేన శ్రీంగార్యర్చనోత్సుకాం
మల్లికార్జున గోత్రేశః పాత్రీం శుభగుణాన్వితాం. 2.

భుజంగరాయ పృథ్వీశః పుత్రీం సుగుణసంయుతాం
కన్యాం హైమవతీం సీతాం వధూం సౌభాగ్యశాలినీం. 3.

వేంకటోప పదాన్విత సత్యనారాయణం వరం
రక్షతాం కృపయాజస్రం పార్వతీపరమేశ్వరౌ. 4.

227. సి. హెచ్. అచ్యుత రామశర్మగారు.

ఉ॥ శ్రీయుతు లయ్యదంపతులు చెల్వముగల్గియు లేత ప్రాయులై
యాయువు దీర్ఘమై దనరియక్షరునందున భక్తియుక్తులై
న్యాయపువర్తనం జెలఁగియద్భుత సత్యమునందు నిల్వనా
ధీయుతమూర్తి బ్రహ్మమిల దీవనలిచ్చుచుఁ బోచుఁగావుతన్. 1.

సీ॥ అలవడ్లమన్నాటి యబ్ధిసోముండైన
సత్యనారాయణస్వామికిలను
హైమవత్యంబయునర్ధాంగి యాయెను
సంతోషమొందంగ సభ్యులెల్ల
నాయురారోగ్యంబు లైశ్వర్యయుతులయ్యుఁ
బుత్రపౌత్రులనొంది భోగులనుచు
వర్ధిల్లుచుండి యపారప్రేమముగల్గి
మెలఁగుచునుండి యీమిథునమిపుడు

ఆ॥ హరునియందు భక్తినద్భుతంబుగనిల్పి
సత్యకీర్తులగుచు శాంతవృత్తి
నతిథిపూజసల్పు నాదిదేవుండును
దీవనలనొసంగుఁ దిరముగాను. 2.

శ్రీవేంకటేశభవతే సకలార్థసిద్ధిం
దుర్గాదదాత్వవితజేన మునీంద్రవర్గా. 5.

చ॥ నలువసురద్రుపంచకమువం గ్రమవద్ధతిచేయుచేయుకా
ఖిలనయిదింటిజేకొని జగమ్ము నగమ్మున వాత్మసజ్జనో
త్స్వలతకువేంకటేశ కరసర్గముజేసి నిసర్గపాణిమం
జులతరపంచశాఖి పద సూనృతమూనె నటందురీవులన్. 6.

చ॥ చతురుఁడు నీతివిద్యలను జాలబరేంగిత భావబోధలన్
రతుఁడుపరోపకారములఁ బ్రౌఢుఁడు రాజ్యరమావిభూతులన్
హితుఁడతిదీనరక్షణల నేర్పరి యర్థముగూర్చు చోననన్
వితరణివేంకటేశుఁడు వివేకిశశాంకుఁడు ధాత్రిలోపలన్. 7.

శ్లో॥ కైలాసవాసీభగవాన్ కాళహస్తీశ్వరశ్శివః
కరోతుతవకల్యాణం కరుణాకరుణాలయః. 8.

226. కాశినాధుని బ్రహ్మయ లింగారాధ్యులుగారు.

వీరి నివాసస్థలము మచిలీపట్టణము బచ్చుపేట. భైరవమూర్తి అయ్యవారి కుమారులు. ఆపస్తంబులు. ఆత్రేయగోత్రము. యజుశ్శాఖ. 86 సంవత్సరములు వయస్సు. 52 సంవత్సరములు బృందావన పట్టణమందలి హిందూ హైస్కూలులో సంస్కృతాంధ్రపండితులుగానుండి సుమారు పదిసంవత్సరముల క్రిందట అందుమండి విరమించియున్నారు. చాలవృద్ధులు. శివపూజాధురంధరులు. ఇప్పటికిని కార్తికమాసమంతయు నక్తముండి మాహేశ్వర పూజచేయుచున్నారు. శివరాత్రియునట్లే.

శ్లో॥ ఆపస్తంబ మునిప్రోక్తసూత్రమార్గాను గామినః
శ్రోత్రియాతయజుర్వేద శాఖినశ్శ్రుతిపోషిణః. 1

కీరాగమవచశ్ఛ్రీమచ్ఛ్రీశగేహవిధాయినః
బళ్లారినగరాధీశమహో ద్యోగావలంబినః

న్యాయమార్గపరిష్కృతుః నయశాస్త్రార్థవేదినః
శ్రుత్యర్థజ్ఞానినోనిత్యంసూనోర్వేంకటభూభృతః
వేంకట్రామప్రధానీశసన్నిధేస్స న్నిధేస్సతాం" ౧.

శ్లో॥ శ్రియంకరోతు నస్సదాపయోధిరాజనందనీ
కపోలభాగపత్ర చిత్రలేఖనైకతత్పరః
విరాజదబ్జ చక్రహేతిభాసిపాణిపంకజః
ప్రదీప్తచక్రపీ డితే భరాడ్భయాబ్ధిబాడబః. 1.

శ్లో॥ ఆయురారోగ్యమైశ్వర్య సంపదంవిపులాంయశః
వేంకట్రామప్రధానీశ దదాతుభవతీరిహః 2.

శ్లో॥ పరాయుఃకారుణ్యాద్యమ భటభ్రాంతమనసం
జపంతంపంచార్ణగ్రథిత మనురాజంజటిసుతం
యథాపిశ్రీమద్వేంకట కలితరామాఖ్యసచివం
తథావ్యాద్గౌరీశోజగ దవనరక్షాతినిపుణః 3.

శ్లో॥ గంగాపూరప్రచలిత జటాస్రస్తభోగీంద్రభీతా
మాలింగంతీమచలతనయాం సస్మితంవీక్షమాణః
లీలాపాంగైఃప్రణతజనతాం నందయంశ్చంద్రమౌళి
స్సర్వాభీష్టందిశతుభవతే వేంకటేశార్యమాశే. 4.

శ్లో॥ శుంభత్పరాక్రమనిశుంభ విముక్తచండ
చండాస్రబీజమహిషాసుర గర్వహంత్రీ

డుదు రని వేఱె చెప్పనక్కఱలేదు. ఈయన నర్సారావుపేటలో హిందూ పాఠశాలాధ్యాపకులుగాఁ బనిఁజేయుచున్నారు.

ఉ॥ సిరిహరులిన్ సరస్వతియుఁ శ్రీకరుఁడబ్జపితామహుండుని
శ్వరియు శివుండు సంతతము సంతసమిచ్చుచు గాతనీవధూ
వరులను సౌఖ్యదాయులయి వర్ధిలఁజేయుచునుండ్రుగాత నీ
కొఱఁతలు గల్గకుండ ననుకూలముగాదయఁ జూచుచుండెడున్

225. పి. వెంకటరామప్ప పంతులుగారు.

“ శ్లో॥ మహారాజౌఘమాన్యస్య విద్వత్కల్పావనీరుహః
లసద్వనీపకాఘాక్షిజీవం జీవకళానిధేః
రమారమణపాదాబ్జ సపర్యాసక్తచేతసః
తటాకదేవగేహాదిసప్తా పత్యవిధాయినః

అఖర్వగర్వసర్వారిశౌర్యదాన పయోముచః
పంగ్వంధబధిరానాథాధనావన కసద్ధియః
దేశికాంఘ్రిసరోజాతభక్తి మారందపాయినః
ప్రత్యర్థ్యుద్యమకాలాంభోధర రాజినభస్వతః

హూణభాషాలతోపఘ్న కాయమానితమేధసః
ప్రతీపధూపముకుటీ ఘృష్టపత్సరసీరుహః
కౌండిన్యమానిగోత్రాబ్ధి రాకాకైరవిణీవిభోః
ఆపస్తంబమునిప్రోక్తా సూత్రమార్గావలంబినః

శిరోభూతయజుర్వేదశాఖినః కృష్టిపోషిణః
వెంకటాధ్వరిపౌత్రస్య విశేషనయవేదినః

కృతము విజయవాడయందు నివసించియున్నారు. అద్భుతోత్తర రామాయ ణాది బహు గ్రంథకర్తలగు బ్రహ్మశ్రీ నాదెళ్ల పురుషోత్తమ శాస్త్రులవారి శిష్యులు. వీరు రచించిన గ్రంథములు:- 1. శ్రీరాఘవాశ్వమేధనాటకము. 2. ఆంధ్రీకృతసప్తశతి, 3. దుర్గాశతకము, 4. నాగేశ్వర శతకము, 5. సుశ్యా మలానవల మొదలగు గ్రంథములును, రసవంతములగు ననేక చాటుపద్యము లును జెప్పియున్నారు.

సీ॥ చెలువొప్పు కైలాస శిఖరభాగమున ని
ర్మలమణిమయ భర్మనిలయమునను
విలసితశశికాంత వేదిపై సకలశృం
గారంబు మీఱంగా గారవమున
సురసిద్ధసాధ్య కిన్నరమౌనిగంధర్వ
వరులు నుబ్రమథులు వరుసఁ గొలువ
మేఘంబుమీఁది క్రొమ్మించు తేజంబునా
భూషణద్యుతి మేనఁ బొల్పుమీఱ

గీ॥ నింపుగొలువుండి కన్నుల పండువుగను
నచ్చరలయాట పాటల నలరుచుండు
మంచుమలపట్టి హరుఁడు మన్నించురాణి
గాచుఁగాక మిమ్ముల సదా కరుణ వెలయ. 1.

224. పెళ్ళూరి శ్రీరామశర్మగారు.

వీరి నివాసము నరసరాట్పురము. వీరు పెళ్లూర్యన్వయసౌధ రాజ నిక్షిప్తరత్నదీపంబగు వేంకటరత్నమంత్రికిఁ దనయులు. కౌండిన్యస గో త్రోద్భవులు. షట్సహస్ర నియోగి మహాన్వయసంజాతులు అనాదినుండి యు నీవంశీకులు కవిత్వంబున వన్నెకెక్కినవారగుటచే వీరును దత్సానంబం

సీ॥ హైమగర్భుండు బ్రహ్మంబు మీకెప్పుడు
దీర్ఘాయురారోగ్య దీప్తి నొసఁగు
మహితకారుణ్యసంభావితుం డీశుండు
శాశ్వతైశ్వర్య విస్తారమొసఁగు
వసుమతీభారంబు భరియించువిష్ణువ
న్యోన్యానురాగ విన్యాసమొసఁగు
తివిరివిఘ్నంబులఁ దీర్చెడుగణపతి
పుత్త్రపౌత్త్రాదిసంప్రాప్తి నొసఁగు

గీ॥ సత్యమేమీకుఁగోరిన సౌఖ్యమొసఁగు
దేవునారాధనముసర్వధీ యొసంగు
వినయనయవృత్తి మాత్రసద్విజతులార!
హైమవతిసత్య నారాయణాఖ్యులార ! 2.

మ॥ కవిసంతోషణభాజనంబు విబుధౌఘప్రాప్తసమ్మోదమున్
వివిధస్తోత్రసమంచితంబును సుదృగ్విన్యాసమున్ దివ్యమా
నవసంపూజ్యముపుష్పధర్మ మహితానందంబునైనట్టిహై
మవతీభూరివివాహశోభనముసంభావ్యంబు కాదేకనన్ 3.

223 చించినాడ వేంకటరత్నశాస్త్రిగారు.

వీరి నివాసస్థలము బృందావనపుర శాఖానగ తింత్రిణీగర్తపురము (బందరు చింతగుంట పాలెము) వెలనాటివైదికులు. ఆపస్తంబసూత్రము. కౌశికసగోత్రము. తండ్రి లింగయ్యగారు. తల్లి రామమ్మగారు. సుమారు 25 సంవత్సరములవయస్సు. వీరు సంస్కృతాంధ్రములయందు సాహిత్యముకలిగి అవధాన నైపుణ్యము ధారణాశక్తియుం గలిగినవారు. వీరు కొన్నిప్రసిద్ధ సంస్థానములయందుఁ దమపాండిత్యమును జూపిబహుమతులందినవారు. ప్ర

భూషణము, 2. ఒకటవతరగతి భూషణము, 3. రెండవతరగతి భూషణము, మున్నగునవి.

గీ॥ అమరకీర్తి మార్కండేయ నాయకవరును
భామ తేజంబునిందిరా భాగ్యమంది
హైమవతిసత్య నారాయణాఖ్యదంప
తులుసతంబిష్టసిద్ధి నొందుదురు గాత. 1.

గీ॥ ప్రథగుణోన్నతికీర్తి సౌభాగ్యగరిమ
వినుత హైమవతీ సీతవిజయలక్ష్మి
వినుత హైమవతీ కుజావిజయలక్ష్మి
రైతలిర్పుత నెల్ల వారభినుతింప. 2.

222. కన్నేపల్లి సాంబశివ రఘురామస్వామిగారు.

వీరి నివాసస్థలము గంజాము మండలాంతర్గత ప్రియాగ్రహారము. విదర్భ దేశీయులగు వెలనాటి బ్రాహ్మణులు. గౌతమగోత్రము. అపస్తంబసూత్రము, తల్లి కామేశ్వరి. తండ్రి లక్ష్మీనరసయ్యగారు. చలమరపాలవలస హుందా మాల్కుదారులు. ఆశుకవులనివాదుక. ఆంధ్రకవి. ఇంగ్లీషుభాష ధారాళముగ మాటలాడను, వ్రాయను నెఱుఁగుదురు. వీరు రచించిన గ్రంథములు:—స్త్రీసాహసము. (నాటకము) 2. పద్మినీప్రభాకరము, 3. విఘ్నేశ్వరజననము, జననదినము విరోధిసంవత్సర ఫాల్గుణబహుళ చతుర్దశి.

మ॥ ధవవాక్యప్రతికూల కారణముచే దక్షాధ్వరంబందు మే
నువిసర్జించిగిరీంద్రుసద్గృహము నందుంబుట్టితద్భక్తి పు
ణ్య విశేషంబుననీశ్వరుంగని వివాహంబాడుకొన్నట్టి హై
మవతీకాంతభుజంగరాయసుతకున్ మాంగళ్యమైయుండుతన్ 1.

అనుగ్రహతాం త్వచ్ఛరణాంప్రణామార్థే
గౌరీసమాంపాలయ శంభుతుల్యః. 4

ధర్మేచ, అర్థేచ, కామేచ, త్వయైషానాతిచరి తవ్యాఅగ్నేరనువ్రతా ఇతిమంత్రార్థా ప్రదర్శితా.

శ్లో॥ వర్ధతాం ధరణితలేసదాభవంతౌ
వైదేహీదశరథ పుత్రతుల్యరాగౌ
సాయుష్యౌ ధనపశుపుత్ర పౌత్రయుక్తౌ
యద్వత్తౌ భవత ముమాగిరీశదేవౌ. (ఇతి) ౫.

శ్లో॥ శ్రీపాపశాస్త్రీ కోప్పూరుగ్రామేవాసీ శుభాశిషః
అచాదుండూరు సంస్థానపండితో సౌవధూవరౌ.

221. గరిమెళ్ల శివరామయ్యగారు.

వీరినివాసస్థానముచెల్లూరు. వెలనాటివైదిక బ్రాహ్మణులు. ఆపస్తంబ సూత్రులు. శాండిల్యస గోత్రికులు. తండ్రిగారు జ్యోతిషభాగత్రయముల యందును, వేదాంతమందునుపూర్ణమైనప్రజ్ఞగల గౌరీపతిసిద్ధాంతి గారు. తల్లిగారు శేరమాంబ. వీరి జననకాలము, ఈశ్వరబహుధాన్య సంవత్సరములలో నొక టయి యుండవచ్చును. వైశాఖబహుళ ౧౨ జన్మనక్షత్రము రేవతి. వీ రాంధ్ర భాషాభిసేవకులు. సామాన్య జనరంజకంబులగు కొన్నిగ్రంథములు రచించిరి. ప్రస్తుతము ప్రధానోపాధ్యాయులై యున్నారు. వీరుముద్రింపించిన గ్రంథ ములు:—1. హరికథేతి హాసమంజరి, 2. భగవన్నామ సమ్మేళనమాటలు, 3. జనరంజనీటప్పాలు, 4. చెల్లూరు నూతనమనోరంజనీమట్లు, 5. రైలు కీర్తనలు. 6. పడవపాటలు, ముద్రింపఁబోవునవి:—1. శైలునాటకము, 2. సముద్రమథననాటకము, స్వాల్పర్లములబడికి వచ్చునవి:—1. శిశుతరగతి

పాధ్యాయులు. ప్రకృతము ఉందూరులో శ్రీరాజా యినుగంటిరాజగో పాలరామసూర్య ప్రకాశరావుగారి యొద్ద నాస్థానపండితులు. వీరురచించిన గ్రంథములు: -1. దేవకీ నందనశతకము, 2. సత్యనారాయణశతకము, తెలుఁగు:- చిల్లరచాటుధారలు.

శ్లో॥ విశ్వంప్రియంభవతు వాంగిరిజాప్రసాదాత్
విష్ణుప్రియానసతువాం హృదయేనికాయే
భూయాస్త మాత్మజనలోత్తమ కీర్తియుక్తా
సంపత్సమృద్ధి పశుసృద్ధి యుతౌకుమారౌ. 1

అత్రవిశ్వప్రియమాశాస్తే ఇతిమంత్రార్థవివృతః.

శ్లో॥ అశ్మాయథాస్వంగుణ ముజ్జిహీతే
నోత్వంతథా హైమవతీప్రసాదాత్
త్వదీయ హృద్వారిజ చంచరీకే
మాత్వం విమోహీః ప్రణయంకుమార. 2.

అతిష్ఠేమమస్యాసం ఇతిమంత్రార్థ స్పష్టీకృతః.

శ్లో॥ యథాప్రసిద్ధా లసలీలసంగౌ
పరస్పరాభ్యా మభిముచ్యమానౌ
సంకల్పయంతౌ సుమనస్యమానౌ
ఇష్టాదియుక్తౌ భవతంకుమారౌ 3.

సఖాసప్త పదాభనమంత్రాంశో నిరూపితః.

శ్లో॥ ధర్మార్థకామాఖ్య సుపాశజాతై
రాకృష్టచిత్తోపి నవిస్మరేరిమాం

219 కానుభట్ట పద్మనాభ శాస్త్రిగారు

వీరు గంజాముజిల్లా శ్రీపర్లాకిమిడి మహారాజావారి సంస్థానమునందుఁ దెలుఁగు బాలికాపాఠశాలలో నుపాధ్యాయతవలన కృతార్థతనొందిన వారు. ఈసంస్థానమందలి రామనగర ప్రసిద్ధాగ్రహార వాస్తవ్యులు. వేగినాటిబుగ్వేదులు. కాశ్యపగోత్రులు. సంస్కృతాంధ్ర కవితావిచక్షణులు. వీరి జన్మపూర్వతము కీలకసంవత్సరము వీరిచే "శర్వాపార్వతీవల్లభా" అనుమకుటముగల శతకము, ఆంధ్రమునఁబూర్వోత్తర పద్యసందర్భముగ శార్దూల మత్తేభవృత్తములతో వ్రాయఁబడినది. మఱియు సర్వేశ్వరా అనుమకుటముతో సర్వలోకోప యోగప్రార్థనము మీఁదివృత్తములతోనే వ్రాయఁబడినది. మఱియు సంస్కృతమున బాలాస్తవము వ్రాయఁబడినది. మఱియును దత్తత్కాలోచిత చాటుగ్రంథములు వ్రాయఁబడుచు వచ్చినవి.

శ్లో॥ దంపతీమా వాదిమాతౌ
దంపతీ జగతాంపతీ
శివౌయా పర్వతశివౌ
రక్షేతాం పితరావరౌ. 1.

220. శ్రీపాదపాపయ్య శాస్త్రిగారు.

వీరి నివాసస్థలము కోవూరు. వెలనాటివైదికులు. ఆపస్తంబసూత్రము. కౌశికగోత్రము. తండ్రి మందయ్య శాస్త్రిగారు. తల్లి యజ్ఞసోమదేవ్యంబ. సర్వజిత్సంవత్స రాశ్వయుజ శుద్ధపూర్ణిమా భానువారము జన్మదివసము. ఆంధ్రగీర్వాణములయందు వ్యాకరణజ్ఞానమును, సాహిత్యమును గలవు. ఉభయకవితా రచనాసామర్థ్యముకలదు. సంహితాపదములు మాత్రము వేదము నం దభ్యసింపఁబడినవి. యాజుషస్మార్తము తెలిసినవారు. మఱికొన్ని చిల్లర లుతెలియును. శ్రీకళ్యాణా నందాంగ్లసంస్కృత పాఠశాలలో సంస్కృతో

స్వీయకవిత్వనిర్జిత కాళిదాసులౌ
కవివరలోక మొద్దఁ గ్రాలుచుండ
గాంధర్వవిద్యా ధురంధరలైనవా
రాంగనలోకచక్కిఁ బ్రభలుచూప
మృగమదశ్రీఖండ మిళితసువాసనల్
సంతసంబెంతో యొసంగుచుండ

గీ॥ నృత్యగీతస్వనంబులు నేర్పుఁజెలఁగ
భేరికాహళనాదముల్ మేరమీఱ
జనకపుత్రీ వివాహయశంబు దోఁపఁ
గనులపండువుగానుండెఁ గాంచినంత. 1.

చ॥ వరకవితాప్రసక్తులు నివారిత శత్రుసమూహులున్ ప్రభా
కరసమతేజులౌ నృపులఖండయశుల్ మతిగాయకోత్తముల్
సరసతనీవివాహమున సంబరమెంతయొగల్గఁజేరిరా
రతిగనవద్భుతంబు మదిరంజిలు దీనినిఁగూర్చివిన్నచో 2.

ఉ॥ శ్రీయుతసద్గుణాఢ్యుని వశీకృతమానవవర్గుసత్యనా
రాయణపాదనీరజవిరాజిత మానసకంజునిన్ బుధున్
న్యాయపథప్రవర్తకుఁ గవితామృత పారపిపాసుసత్యనా
రాయణమూర్తి ధారుణివిరాజిలుఁగావుత శాశ్వతంబుగన్. 3.

క॥ భాసురగాత్రిని హైమవ
తీసీతావిజయలక్ష్మిఁ దీరవితుష్టిన్
శ్రీసరసిజాత రాణులు
వాసిగనేలుదురుగాత ! వైభోగములన్. 4.

శంఖచక్రాదికసాధనోపేతుండు
బరిచితకైలాస పాలకుండు

గీ॥ సదయహృదయుండు గాంభీర్యసాగరుండు
మహితచారిత్రుఁడైన రమావిభుండు
హైమవతినిశ్రీసత్యనారాయణాఖ్య
సంపదలొసంగినిరతంబు సాకుఁగాత. 1.

218. పెళ్లూరు శ్రీనివాస రంగేశ్వర శర్మగారు.

వీరు పెళ్లూరువంశశుక్తి ముక్తాఫలంబగు శేషయామాత్యపుత్త్రులు. బాపట్ల గ్రామనివాసులు. కౌండిన్యసగోత్ర పవిత్రులు. 22 సంవత్సరముల యీడుగలవారు. షట్సహస్రనియోగివంశజులు. చిఱుత ప్రాయమునుండి యాంగ్లేయవిద్యాభ్యాస మొనరించిస్కూలుఫైనలు పరీక్షలోఁగడ తేరినపిదప కవితాప్రసక్తి యందించుక యాసజనింప నచటనచట బుధోత్తమసాంగత్య వశంబుననించుక కవిత్వము నలవరచుకొనిరి. తదుపరి, తద్వృద్ధిఁగావించి అష్టావధానశతావధానంబులఁ జెన్నపుర్యాది పుటభేదనంబులయందు సల్పియశంబుఁగాంచిరి. ప్రస్తుతము వీరు నరసారావుపేటలో సాల్టుడిపార్టుమెంటులోఁ గొలువున నున్నారు. ఆదినుండియు వీరిని బెనిచిపెద్దవారినిజేసి విద్యజెప్పించిన వారు వీరి పితృవ్యులు నీలంరాజవంశ క్షీరసాగరశశాంక శేషయ రాయమనీషి. వీరు రచించిన నాటకములు, -1. కుముదవల్లీ విజయము, 2. వంగవోలు రాజులచరిత్ర, 3. భావనభద్రావతీయము. సంస్కృతంబునఁగూడఁ గవిత్వము చెప్పఁగలరు.

సీ॥ తర్కాదిషట్ఛాస్త్ర ధారేయులైన స
త్పండితులొకచోటఁ బ్రబలుచుండ

కవనము వినినవారు వీరి నల్లపాటి పెద్దనతోఁ బోల్చుచుందురు. వీరనేక విషయములఁ జాలమంది శిష్యుల సమర్థులఁ జేసిరి. వీరికి బోధకతాశక్తి హెచ్చు కలదు. వీరి శిష్యులే కాక పుత్త్రులును, అవధానాశు కవిత్వముల నిపుణులు. శ్రీమదాశుకవి చక్రవర్తి అవధానపంచాననాది బిరుదవిరాజితులును, జగత్ప్రసిద్ధులగు కొప్పరపు సోదరకవులకు వీరు గురువులు. వీరి వంశము సుకవివంశము. వీరురచించిన గ్రంథములు:—1. కుచేలోపాఖ్యానము, 2 సావిత్రీచరిత్రము, 3. నరసింహదండకము, 4. నిరోష్ఠ్యనృసింహశతకము, 5. నీలకంఠశతకము, 6. నృకేసరిశతకము, 7. గర్భబంధచిత్రకవితానియమబంధుర పద్యప్రపంచము, 8. కాశీక్షేత్రాభిగమనము, 9. రామేశ్వరయాత్రాభి వర్ణనము, 10. సుకవితోదయము, మఱియు ననేకములగు పాటలును, కీర్తనలును రచించిరి. సంస్కృతమునను దేవతాస్తోత్ర శ్లోకములను రచించిరి. మఱియు, 1. ఇతిహాసము, 2. ఆగమము. 3. కావ్యము, 4. సంగీతము, 5. కవిత్వము, 6. లిపికర్మము, 7. దేశభాషాలిపిజ్ఞానము, 8. వాచకము, 9. అష్టావధానము, 10. శాకునము, 11. సాముద్రికము, 12. సూదకర్మము, 18. అగ్నిస్తంభము, 14. జలస్తంభము, 15. చిత్రక్రియ, 16. లోహక్రియ, 17. అశ్మక్రియ, 18. దారుక్రియ, 19. కృషిక్రియ మొదలగు పలువిద్యల నెఱింగిరి. మఱియు భారత, భాగవత, రామాయణాదికములగు ననేకదివ్యప్రబంధములు తాళీపత్రములఁ జక్కనియక్షరములతో లిఖించిరి.

సీ॥ శ్రీమద్రమాచిత్త జీవనజార్కుండు
  దేవేంద్రముఖదేవ భావితుండు
భోగిలోకాధీశ భోగశయానుండు
  వికసితసితపద్మవీక్షణుండు
పత్రిలోకేశ్వరప్రకట గంధర్వుండు
  జాంబూనద ప్రాంచితాంబరుండు

వుసు మకరందమున్న నుడిపొల్పా రెలుంగుచు నాధునిన్ సుధీ
జనవరు సేయుమమ్మ విలసన్మతు లౌనన లక్ష్మమాంబికా 4.

సీ॥ అవధానకార్యమ్ము లాచరించితివి మే
లసలత్సభాజను లభినుతింప
గ్రంథంబు లెన్నేని గల్పించితివి స్వీయ
మతమన్యమత మనుమాటలేక
లకవరాదిపురపాలనముఁ జూపితివాది
రాజులఁబోలి ధర్మంబు నెరపి
ఆశ్రితసులభుఁడవ్యాఘాతసద్వృత్తుఁ
డనుయశంబందితివఖిలదిశల

గీ॥ నింతకునుమున్న నేడు కవీంద్రపండి
తేంద్రులంగూర్చి భాషాభివృద్ధిఁదేర్చి
నందనవివాహమద్భుతానందమెసఁగఁ
జేయు నిను మెచ్చకుండినఁ జెనఁటిగాఁడె
ప్రకటగుణదీప శ్రీభుజంగ కవిభూప. 5.

217. పోతరాజు రామకవిగారు.

వీరి నివాసస్థలము గుంటూరుజిల్లా నర్సారావుపేటతాలూకా యేరుచూరుగ్రామము. ఆఱువేల నియోగిబ్రాహ్మణులు. ఆపస్తంబసూత్రులు. శ్రీవత్సమునిగోత్రులు. తండ్రి వరదరాజుగారు. తల్లి పుల్లమాంబగారు. జన్మదినసముహూణశకము 1838 సంవత్సరముకు సరియగు హేమలంబి సంవత్సర శ్రావణశుద్ధదశమి. సంపన్నగృహస్థులు. గొప్పసంతతివారు. వీరి యగ్రజులగు 1. శాయనకవిగారు 2. నరసయ్యగారు, 3. లక్ష్మయ్యగారు, వివిధవిద్యాప్రవీణులు, వీరికవనముగోష్ఠీ పాకమునఁ బండితపామరరంజకమైనది. వీరి

లించుక పేరుగల్గు కవిసేనియుఁ బండితుసేనిఁబిల్వనం
పించుచువిందుఁబెట్టుచును విందులకుం బలెఁగూఁతు పెండ్లిలోన్ 8.

216. ప్రత్తిపాటి కామేశ్వరకవిగారు.

వీరు ఆఱువేల నియోగిబ్రాహ్మణులు. ఆపస్తంబ సూత్రులు. ఆత్రేయముని గోత్రులు. తండ్రి రామదాసుగారు. తల్లి సీతమాంబ. జన్మదినము తారణసంవత్సర ఫాల్గున బహుళపంచమి. వాసస్థలము గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకా దమ్మాలపాడు. వీరు కొన్నిశతకములు మాత్రమే రచించిరి. అష్టావధానమున సమర్థులు దాంభికుల వృథావలేపనము సవిమర్శముగా నిష్పక్షపాతబుద్ధిలో వడంచు, దేశోపకారులు.

శా॥ శ్రీరామాంశజ రుక్మిణీ రమణి యార్తిన్ విప్రుఁదోకించినం
గామణ్యామృతదృష్టిఁజూచిరిపులంగన్నారఁగాఁ జేసిత
న్నారీరత్నము కేలుఁగేలఁగొని యానందాబ్ధిసోలార్చునా
ధీరగ్రామణి యివ్వధూవరులకెంతే గూర్పుఁగళ్యాణముల్. 1.

మ॥ తరుణీరత్నము ప్రాణనాథు మెయినర్ధంబందు రప్పల్కున
క్కురితస్నేహగ్రహించితిన్ విభుఁడునన్గామించె మందాకినీ
శిరముంజేరితి నంచుఁద్రుళ్లకమదిన్ సిగ్గందుమీయంచుఁదాఁ
బడిపోసంబొనరించు శాంకరిమిముంబాలించుతన్ దంపతుల్ 2.

క॥ సిరిఁగల దొరకూఁతురసతి
సిరిఁగల దొరకొమరుఁడీవచెల్లుననియుచే
సిరిబాంధవ్యము పెద్దలు
సిరిఁగల ఫలమనుభవించి చెలఁగుమువత్సా! 3.

చ॥ జనపదునింటి బిడ్డనని సర్వజనస్తుతి పాత్రినంచుఁగాం
తునినొక తీరుజాడక సతుల్ చరియించిన మార్గమూనిపూ

బాలశ్రీహైమవతి కేలువట్టునెడల
శ్రీమహోహరుఁ డాశీర్వదించుఁగాత. 4.

215. అబ్బరాజు హనుమంతరావుగారు.

వీరి నివాసస్థానము నరసారావుపేట తాలూకా వేలూరు. పితామహులు జ్యోతిశ్శాస్త్ర లక్షణవేదిరైన నృసింహామాత్యులు. జనకుఁడు మాఘపురాణవైకృత కావ్యనిర్మాణచణులగు శేషాచలామాత్యులు. వీరివయస్సు ముప్పదిసంవత్సరములు. వీరిచే రచింపఁబడిన గ్రంథములు:- 1. వాణీశతకము, 2. హరిహరనాథశతకము, 3. నిరోష్ఠ్యపితృశతకము, 4. అచ్చాంధ్ర నిరోష్ఠ్యనిర్గద్య నృగచరిత్రము, 5. కవికర్ణపేయము, 6. అంబరీషచరిత్రము, 7. సుగ్రీవపట్టాభిషేకము, 8. అచ్చాంధ్రనిరోష్ఠ్యనిర్గద్యదాశరధి చరిత్రము. ఇప్పుడు, ఐలవరము బోర్డుస్కూలు హెడ్‌మాస్టరుగా నున్నారు.

ఉ॥ శ్రీరమవతిన్ స్వనక్షతుల సీదళవుం బెనుపేరుటుర్వ్యలం
బాయక నిల్పియూమటకుఁ బక్షములం జెలిజంటనిల్పెనా
చేయెడపక్ష పక్షముల నేర్పశ లక్ష్మినిభూమినీశనుం
దాయఁగఁజేర్చి కుల్కుదారిదంపతు లాజయలక్ష్మిసత్యనా
రాయణరావుఁ గూర్మిమెయిరత్నపుఁబ్రోవులనిచ్చిప్రోవుతన్ 1.

మ॥ ఘృణనారాయణుఁ జేర్చియాత్మసుతలక్ష్మిం బెద్దలెన్నన్నదీ
ధనకాంతాభుజగేంద్రప్రధాని తమినుద్వాహంబుఁగావింపఁగా
ఘృణనారాయణుఁజేర్చి యాత్మసుతలక్ష్మిం బెద్దలెన్నప్పుధా
వనుఁడౌశ్రీభుజగేంద్రప్ర ధానితమిమద్వాహంబుగావించెనా 2.

ఉ॥ మించుభుజంగ రాజమణిమెచ్చుగఁ బండితపాళికిచ్చెఁబ
ట్టాంచుల పచ్చడాలు జరపోలు సరాల్ పతకాలు వేలుకీ

సుందరీమణులతోఁ జందురునిం బోని
నూత్నంపుకళల సన్నుతివహించి
చెలులతోఁ బాడెడు చిలుకగోర్వంకల
మృదుమధురోక్తులఁ గుశలపరచి
తనసువర్తనమునఁ దలిదండ్రులలరంగ
భక్తి విష్ణుని మయిఁబరగనిల్పి

తే|| పిన్నవయసున రాముని బెండ్లియాడి
ప్రజకుసంతోష మొదవించుపరమపూత
చరితసద్గుణభరిత భూజాతసీత
ప్రోచుసీతా విజయలక్ష్మిఁ బుణ్యవతిని. 2.

శా|| శ్రీలక్ష్మిసహితుండు ప్రేమనొసఁగున్ జెన్నారఁ శ్రీసంపదన్
భూలావణ్యవతీసమేతుఁ డిడుఁతన్ భూచక్ర సల్లాభమున్
నీలంగూడిన శోభనాంగుఁడు దయస్నేఖించు మాంగళ్యమున్
శీలంబొప్పఁగనూత్న దంపతులవాసిం బ్రోచుదేవుండిలన్.

సీ|| చిలువయున్నలువయుం జేతోముదంబునఁ 3.
జిరతరాయుష్యంబుఁ జేర్పఁగాత
మణియును నలనభోమణియును స్థిరమైన
దేదీప్యకాంతులఁ దేల్పఁగాత
ఇంద్రుఁడున్ హిమకరసాంద్రుఁ డౌచంద్రుఁడుం
జల్లదనంబు లొసంగఁగాత
గురుఁడును నలపరాశరుఁడును నీతిలో
విదులఁగాదయనుగావింత్రుగాత

గీ|| వద్దమన్నాటివంశాబ్ధి శీతచంద్రుఁ
డైన వేంకట సత్యనారాయణుండు

214. ప్రయోగప్రకాశరావుగారు.

వీరి జన్మస్థలము ఎలమంచిలి సమీపముననుండు కొరుప్రోలు. తండ్రి రామమూర్తి. తల్లి సుబ్బమ్మ. తెలంగాణి వైదికులు. ప్రస్తుతము గుంటూరు కాలేజి బ్రాంచిపాఠశాలలో నుపాధ్యాయులుగా నున్నారు. ఇదివఱకు దైవభక్తియను నొకపాటల పుస్తకమును, ప్రభుభక్తియనునొక పాటలపుస్తకమును; వ్రాసియుండిరి. మఱియుఁ బాఠశాలల బాలురకుపయోగమగు కొన్నిపుస్తకములనే వ్రాయుట వాడుకయయినను ఇప్పుడిప్పుడు పద్యరచనయందును నభిలాషవృద్ధియై కొన్నిగ్రంథములను వ్రాయుచున్నారు.

సీ॥ శ్రీరస్తు విజయోస్తు శ్రేయోస్తుధనమస్తు
  శాశ్వతవిభవోస్తు జ్ఞానమస్తు
శుభమస్తు సంతతసుఖమస్తు బలమస్తు
  సామ్రాజ్యవిభవోస్తు శాంతిరస్తు
కౌస్తుభమాణిక్య ఖచితముక్తాహార
  భూషాస్తువిజయోస్తు పుణ్యమస్తు
ఆరోగ్యమస్తు దీర్ఘాయుష్యమనోజ్ఞవ్య
  రాగోస్తుధీరస్తు రాజ్యమస్తు

గీ॥ భూరినిర్మలవిద్యా ప్రపూర్ణతాస్తు
వినయవితరణమస్తు వివేకితాస్తు
సరససద్గుణ సంపత్ప్ర శస్తిరస్తు
ధర్మరతిరస్తు నూతనదంపతులకు. 1.

సీ॥ జన్నంపువేడ్కతో జనకుండుకృషిసేయ
  దొరకిన చక్కని సరసిజాక్షి

ర్వార్థములిచ్చు కాంతముమనై మనుచుండఁదదీయభర్తృక
ర్వార్థులదేవభూజసముఁడైసుకృతోన్నతుఁడైచెలంగుతన్ 3.

మ॥ కొడుకుల్ కూఁతులు మోదమీనఁగ వెసంగోడండ్రునల్లుండ్రునె
వ్వడిసమ్మాన మొనర్పబందుగులు మేల్ వాత్సలమున్ జూపుచున్
నడువన్నన్నలు మన్మరాండ్రుమునిమన్మల్ మన్మరాండ్రొప్పనె
ప్పుడువీరల్ సుఖవార్ధిఁదేలనగుతన్ ముజ్జోలలంబాడుచున్. 4.

213. శ్రీడింగరభట్టుక వేంకటాచార్యులయ్యవార్లంగారు.

వీరుమున్ను "సింహపురి" యను నెల్లూరు పట్టణమును బరిపాలించిన "చింతపట్ల" వారికి ఆచార్యులయిన శ్రీడింగరుభట్టరు రాఘవాచార్యులయ్య వార్లంగారివంశీకులు. నివాసస్థలము శనివారపుపేట. శ్రీవైష్ణవులు. ఆపస్తంబ సూత్రము. శ్రీవత్సగోత్రము. తండ్రి తిరుమలాచార్యులయ్యవార్లంగారు. తల్లి వేంకటనరసమ్మ అమ్మ వార్లంగారు. సృష్ట్యాది 1955884988 సంవత్సర ములు గతించినపిదపసర్వజిత్తు నామసంవత్సర భాద్రపద శుద్ధనవమి శనివా రము జన్మదినము. వీరు జ్యోతిషశాస్త్రప్రవీణులు. ఆంధ్రగీర్వాణభాషలలో గవిత్వముచెప్పువారు. వీరురచించిన గ్రంథములు:—1. సౌరసిద్ధాంత దర్పణ ము, 2. జ్యోతిషబాలబోధ.

గీ॥ సత్యనారాయణునతని సతిని హైమ
వతిని శ్రీగారి శ్రీలక్ష్మి పతులనిశము
పుత్త్రపౌత్త్రాయు రారోగ్య భోగభాగ్య
సిరులొసంగుచువేగ రక్షింత్రుఁగాక. 1.

212. అక్కిరాజు లక్ష్మీనృసింహరావుగారు.

వీరి నివాసస్థలము వంగోలు. నియోగిశాఖ. ఆపస్తంబసూత్రము. హారితసగోత్రము. తండ్రి రామకృష్ణయ్యగారు. తల్లి వెంచులక్ష్మమ్మ. వీరివయస్సు 26 సంవత్సరములు. వీరి కాంధ్రాంగ్లేయములయందుఁ గొంతవఱకుఁ బరిచయముగలదు. ఆంగ్లేయమున మెట్రిక్యులేషన్ పరీక్షయందుఁ దేలిరి. ఆంధ్రకవిత్వమునందుఁ బరిశ్రమ చేసిరి. వీరు 5 సంవత్సరములనుండి ఈ పట్టణమందలి, పి. వి. ఆర్. హిందూ సెకండరీస్కూలునం దుపాధ్యాయులుగ నున్నారు. వీరు రచించినగ్రంథములు:—నాటకములు. 1. రుక్మిణీపరిణయము, (2)సులక్షణ (ధర్మాంగద) 3. రంభారావణ సంవాదము. (అంకము) 4. రామచంద్రవిజయము, (పూర్వమువంగోలు వేలి ప్రసిద్ధికెక్కిన మందపాటిసీరుల చరిత్ర) 5 శ్రీరామతీర్థస్వామివారి జీవితమును ("యజ్ఞభాసము" అనివారియుపన్యాసమున కాంధ్రీకరణము) ఇంకనుగొన్ని చిల్లరవి.

శా|| ఆనందంబులసర్గతింజెలఁగ క్షీరాంభోధిపైనప్సరో
గానంబుల్ చెలఁగన్ రమామణి వెసంగైపట్టిహర్షింమల
క్ష్మీనారాయణుఁ డెల్లవేళలనుగూర్మిం గూర్చుచుంగాత ల
క్ష్మీనారాయణనవ్య దంపతులకున్ గీర్తిప్రమోదంబులన్. 1.

ఉ|| హైమవతీశులట్టులిట హైమవతీశుఁడు సర్వమంగళా
ధామవిభూషణాఢ్యతసతంబుఁ బరస్పరమైత్రిఁ జూపిసౌ
ఖ్యామృతపూర మానియునవంత యశంబుఁబహించి మంచియుఁ
భూమిగృహస్థధర్మముల బోధలకిచ్చుత పెల్లలక్ష్యముల్. 2.

ఉ|| అర్ధశరీరిభార్యయను నార్యపదంబు కరంబుధారుణిన్
సార్థముగాఁగనీతవయ సాధ్వులసాధ్వియయి గాంతుకొప్పుస

గీ॥ కలితశుభయుత సూత్రి పెగడభుజంగ
రాయకవిరాజ శ్రీవిరాజమాన
పరిణయోత్సవవేళను బరిఢవిల్లు
పండితకవీంద్రమండితోద్దండసభకు. 6.

గీ॥ అమరదంతుర్తి సుబ్బరాయాహ్వయుండు
సుమహితంబుగఁ బెద్దాపురముననుండి
పంచరత్నంబులివి పంచెనంచితముగఁ
బెండ్లికానుక గాఁ గడుఁబ్రియముదనర. 7.

211. పండిట్. వి. యజ్ఞేశ్వరశాస్త్రిగారు.

గీ॥ మూర్తిభేదంబుచేతఁ ద్రిమూర్తులైన
దివ్యమూర్తులదంపతుల్ దీప్తమాను
లఖిలసుఖములనందిచ్చు హైమవతికి
రమణవేంకట సత్యనారాయణునికి. 1.

గీ॥ నిత్యమంగళకరులును నిర్మలాత్ము
లాదిపూజ్యులుశివ నామమందువారు
హైమవతిసత్య నారాయణాఖ్యవరుల
కాయురారోగ్యపుత్త్రపౌత్త్రాదికమిడు. 2.

గీ॥ తాతతాతలనామంబు దరలఁజేయు
సత్యనారాయణునిగోము సర్వమంగ
ళార్చనామోద హైమవత్యాఖ్యకన్య
కమలసౌభాగ్యపుత్త్రపౌత్త్రాదికమిడు. 3.

లిప్పటికి రచియింపలేదు. రాజుప్రోలు, పల్లెలమునను శబ్దములకుఁ గ్రమం
బుగ రాజోలు, పలివెలయని వ్యావహారిక నామములు.

గీ॥ శ్రీకరుఁడుభక్తవశుఁడులోకైకగురుఁడు
గుహకృపామతి నివ్వధూవరులనెలమి
ముదముగదురఁగ ననురాగమొదలఁబొదల
నాయురారోగ్యములొసంగి యరయుఁగాత. 1.

క॥ మిక్కిలిమక్కువనెక్కొన
నక్కనసిరిపడఁతిఁ దాల్చియలరెడివేల్పు
చక్కనిచెలువుదంపతులకు
నొక్కటిసరివలపులెసఁగ నొసఁగుతఁగోర్కుల్. 2.

క॥ కలువలచెలి నొదలవలి
మలసుతసామేనఁ దాల్చిమలగెడిశివుఁడీ
కలికివధూవరులకుబలు
కలిమిచెలిమికలిమిదోలుకఁ గావుతమెపుడున్. 3.

మ॥ సమశీలవ్రతయుక్తులంచిత సదాచారప్రచారాన్వితుల్
విమలోదాత్తగుణాకరుల్ వరశుభావిఖ్యాతిసంశోభితుల్
సుమనస్సంచయశస్తనిస్తులకులుల్ శుంభద్యశోభాసురుల్
కమనీయాకృతులీ వధూవరులుసౌఖ్యంబిమ్ములంగాంచుతన్ 4.

ఉ॥ భావములొక్కటన్ సరసభావ నిరంతరలాలితంబుగాఁ
బావనులీవధూవరులు పాలునునీరునుబోలెనేకమై
పూవునుదావియుంబలెనుబొల్పుగఁ గూడికఁజెందిసూర్యసం
భావితసర్వభోగములవారిగఁగాంతురుగాతనిచ్చలున్ 5.

క॥ ఈ యాంధ్రభాష నెచ్చెలి
నీయింటంజరుగుపెండ్లి నెమ్మదికోలకై
పాయమొనర్చిన రీతిగ
నాయమవిచ్చేసె సభకు నధికప్రీతిన్ 7.

క॥ పేరంటంబిది పెండ్లికి
నూరందఱువచ్చుచుండ నోపికతోడన్
గోరంతకొఱఁత లేకను
పేరంటమువచ్చెబాష పేరిటిసతియున్ 8.

క॥ శ్రీలొసఁగు మీకు నెప్పుడు
చాలగమీపుత్త్రపుత్త్రి జామాతృలకుం
బోలఁగసౌఖ్య పరంపర
లోలింగలిగించుఁగాత లోకేశుఁడొగిన్ 9.

210. దంతుర్తి సుబ్బారాయశాస్త్రిగారు.

వీరు రాజాప్రోలు తాలూకాలోని పల్వలనివాసి. త్రైలింగ్య వైదిక బ్రాహ్మణులు. ఆపస్తంబసూత్రులు. ఆత్రేయగోత్రము. తండ్రి గోపాలయ్య గారు. తల్లి సీతమ్మాంబ. జన్మదినము దుందుభిసంవత్సర శ్రావణశుద్ధపంచమి. సంస్కృతాంధ్రహిందీ హూణభాషాప్రవీణులు. ప్రస్తుతము పెద్దాపురస్థిత మిషను మహాపాఠశాలయందు సంస్కృత పండితులు. వీరు రచియించిన గ్రంథములు:— 1. భావశతకము—ఇది నాగరాజ విరచితసంస్కృతము నకునాంధ్రీకరణము. 2. పరమహంస విలాసము,—స్వకల్పితము. 3. ఆత్మ రణత్షము, ఇది వచనము. సంఘసంస్కరణము, సంస్కృతభాషాధ్యయన ములోనగు నుపన్యాసనములు. (ఇవి తెనుఁగువి) సంస్కృతకావ్యము

కామితకల్ప కభూజా
సేమంబుగఁగాతమీకు శ్రీహరికరుణన్ 1.

క॥ రాజామంత్రి ప్రెగ్గడ
భోజాధీమంతకల్ప భూరసా తేజా
పూజాపరులిడ మెచ్చఁద
నూజాపరిణయ మొనర్చియూర్జిత కీర్తి 2.

క॥ శ్రీలక్ష్మి హైమవతీ
శీలంబులుగల్గియుంటి సిరిసలెతానం
జాలంగశుభము నొందుత
బాలామణివిజయలక్ష్మి పరమాత్ముకృపన్ 3.

క॥ నారాయణ రాయనినిడ
నారాయణుఁడెపుడు మిగుల నచ్చికతోషన్
సారత రాదరణంబున
ధీరమతిం బ్రోచుఁ గాతధీరుల్ మెచ్చన్ 4.

క॥ ఈ దంపతులకు నాయువు
మోదంబలరారు సిరులుముఖ్యసుఖంబా
మోదంబుత్రి ప్రాప్తివి
నోదంబులుగల్గుచుండు నూర్జితకీర్తి 5.

క॥ కవిపండిత సంఘంబిట
సువిమలమతితోడ మీరుసోదరబుద్ధిన్
భువిలాసంబునఁ గూర్చితి
రవిధమునంగూడి యుండునార్యులు మెచ్చన్ 6

శ్లో॥ కల్యాణలక్ష్మీ కలయా సమగ్రా
కన్యావశాస్తాం కమనీయమూర్తి
ఆయుర్బలారోగ్యసుఖానురాగ
ప్రజానుకూల్యాది శుభాన్వితాతే 4.

శ్లో॥ బ్రహ్మాద్యృక్షుల భవేనృసింహా
భిఖ్యయా విలసితేన బుధేన
ఆశిషః శుభతి రల్పపదేయాం
నిర్మితాకృతి పతేశ్శుభసృష్ట్యై 5.

209. తిరుమల ఉప్పరపల్లె రంగాచార్యులుగారు.

వీరి నివాసస్థానము, అనంతపుర మండలములోని యుప్పరపల్లెయను చిన్నగ్రామము. అనంతపురమున నైతము పెద్దయిల్లును, శిష్యులునుగలరు. శ్రీవైష్ణవబ్రాహ్మణులు. శఠమర్షణగోత్రము. తండ్రి కృష్ణమాచార్యులుగారు. తల్లి లక్ష్మమ్మ. ప్రకృత కాపురస్థలముగుత్తి. కాళయుక్తి సంవత్సర ఆశ్వయుజ శుద్ధనవమి జననము. లండన్ మిషన్ హైస్కూలునందు 1888వ సంవత్సరము మొదలిప్పటివఱకుఁ దెనుఁగు పండితులుగానుండిరి. రసాలంకార సాహిత్యమందును, వ్యాకరణమందును తెలివిగలవారు. ఆంధ్ర గీర్వాణములందు సమాన పాండిత్యముగలవారు. చాటుకవిత్వమునందు శక్తి కలవారు. తెలుఁగువఁ బురంజనోపాఖ్యానమును నాటకరూపమున రచించినవారు. వీరిపూర్వికులు తర్క వ్యాకరణ సాహిత్యకవిత్వములం దసమాన పాండిత్యముగలవారు. ఆచార్య పురుషులైనందున శిష్యసంపదచేతనే, జీవించుచు, అనంతపురప్రభువుల యాస్థాన పండితులైమాన్యములు సంపాదించుకొన్నవారు.

క॥ శ్రీమద్భుజంగరాయా
ధీమహితయశోవిశాల దీపితతేజా

208. బొమ్మకంటి నృసింహశాస్త్రిలుగారు.

వీరి నివాసస్థలము గోదావరిజిల్లా ర్యాలిగ్రామము. వీరు త్రివింగవైదికులు. ఆపస్తంబసూత్రము. హరితసగోత్రము. తండ్రిపేరు శాస్త్రులుగారు. తల్లి సుభద్రమ్మగారు. నలసంవత్సర మాఘ శుద్ధ ౧౧ జన్మదినము. జగ్గంపేట సంస్థానపండితులు. కావ్యనాటకాలంకారాది సమస్తసాహితీ గ్రంథాధ్యాపకులు. మహాభాష్యాంత వ్యాకరణ శాస్త్రమును, అవయవాంతము వఱకుఁ దర్క గ్రంథమును, వ్యుత్పత్తివాదము, మంజూష మొదలయిన శబ్దఖండ గ్రంథములును, సూత్ర భాష్యమును, గురుముఖముగాఁ జదివిన వారు. తరుచు సంస్కృతమందు మాత్రము కవితారచన చేయుచున్నవారు. 1. తిలక సహస్రము, 2. మణిమంజరీ విఘ్నమను ద్వైతమత ఖండనగ్రంథము క్రమముగా శ్లోకరూపముగాను, వాక్యరూపముగాను రచించిరి.

శ్లో॥ శ్రీమన్ భుజంగ విభువర్యత వాత్మజాయా
వైవాహికోత్సవ సమాగము శోధనాయ
యత్ప్రేషితం వినయ వాగ్వితతం సుపత్రం
తత్ప్రేక్ష్య మోదభరితం మమచిత్తమాసీత్ 1.

శ్లో॥ తాదృఙ్మహోత్సవ నిరీక్షణకౌతుకేన
సంచోద్యమానహృదయోపి రుజాసకాంగః
నైశేత దాభి గమనాయ సుధీ ప్రయాసః
కల్యాణపద్య సరణింకలయే ఋధాస్వం 2.

శ్లో॥ గుణాలవాలస్యత వాత్మజాయాః
పత్యుశ్చ తస్యాశ్శుభమేవసిద్ధం
తథాపి మాదృగ్వచసాం ప్రమోద
స్త్వస్యానువాదోస్తు ముదావహస్సన్ 3.

గీ॥ అత్మవత్సర్వభూతాని యనెడునీతి
యరణమిచ్చెను నీతండ్రి యద్దిగొనుచు
పతియెద్దైవంబటంచు సంపదలఁబొదలి
మించియుండుము వ్రేలు వంటించుకొనక 4.

ఉ॥ పప్పును బెట్టియూపయిని పాయసమాదిగ నేదియేదిరో
యొప్పుగఁజేతఁబెట్టియదిగో శ్వశురోత్తమసద్గృహంబునీ
వప్పుడెపోదు వేయనివయంతఁ గికాకికలాడుచుండుచి
న్నప్పుడు నేడుతద్గతిఁజనంగదె ముద్దులపెండ్లికూఁతురా 5.

ఉ॥ ఆయతిగర్మమార్గమునిరంతరమున్ గయికొంచుసత్యనా
రాయణసద్వరుండు విమలామృత రాగరస ప్రవాహమున్
బాయకగొల్చి హైమవతిఁ బాలనజేయుత మెప్పుడున్ జగ
ద్గేయవివేకధుర్యుఁడయి కీర్తిధనంబుల పెంపుఁగాంచుచున్ 6.

మ॥ ధరవాత్స్యాయన సూత్రధర్మములు విద్యాప్రౌఢిమీఱన్ మహో
దరమొప్పన్ జరిపించుచున్ బరహితార్థంబుల్ నడింజేయుచున్
దిరమొప్పన్ దగుపుత్రపౌత్రికలతో దివ్యోపభోగంబులన్
ధరనూరేడులు కుంకుమాంకముఖ సౌందర్యమ్ముతోనుండుమా 7.

శా॥ ఆశీర్వాదముఁగోరి వ్రాసిన శుభాహ్వానంబుఁగైకొంచుని
ప్రాశః పాత్రములైనదంపతుల కళ్యాణందముంగూర్పఁగా
నీకుశ్వేడిదసర్వసంపదలతం జేయిచ్చువాఁడౌటది
గ్గేశాయాతకవీశ్వరాళిమదువుల్ గీర్తిద్యుతుల్వెంపవే 8.

కళింగగంగు, ఇంగ్లీషుతెలుఁగుభాషానిఘంటువు. ఇండస్ట్రీమున్నగు ననేక గ్రంథములు.

ఉ॥ శ్రీయుతుఁడాద్యుఁడవ్యయుఁ డశేషవిలాసుఁడజుండుసత్యనా
రాయణుఁడర్థిరత్నకళామర భూజుఁడు నైగమోక్తదీ
ప్తాయుతతేజుఁడంచితశుభావహుఁడో మెదుగాత మెప్పుడీ
ర్ఘాయురవాప్తసంపదలు రంజిల దంపతులన్ ముదంబునన్. 1.

సీ॥ శ్రీమన్మహాజనాశీర్వాద పదమూర్తి
సకలదిగంత విశ్రాంతకీర్తి
సాహిత్యసౌహిత్య చాతుర్యవిస్ఫూర్తి
యార్యానుకూల చర్యానువర్తి
భూజనస్తవనీయరాజ క్రియానేక
కార్య వినిర్వాహధుర్యశక్తి
కరుణామృతాసార భరితకనీనికా
మానితదీనావనానురక్తి

గీ॥ ఆత్మవత్సర్వభూతాని యనుచుఁదలఁచు
మాభుజంగునిపుత్రి హైమవతి పెండ్లి
ఆదిమిధునంబులగు గిరిజామహేశు
పరిణయంబువిధంబునఁ బరగుగాత. 2.

గీ॥ మొనసినూరేండ్లు వైదువతన మెసఁగి
శ్రేష్ఠమగు పుట్టినింటి ప్రతిష్ఠఁగాచి
యత్తమామలు కన్నుల నొత్తుకొనఁగ
శీలవేలువు హైమవతీలలామ. 3.

గీ|| ఖ్యాతిఁగని హైమవతియన సీతయనఁగ
విజయలక్ష్మియనంగను వేఱులేని
పేరనొకదానిదాల్చినీ పెండ్లికొమరు
లఖిలజనలోకరంజకులగుటకరుదె. 5.

సీ|| వీరిదాంపత్యముర్విని పార్వతీమహే
శ్వరమాత్ర సత్యమైపరగుఁగాత
వీరివాల్లభ్యముర్విని భార్గవీచక్ర
ధరమాత్రలభ్యమై తనరుఁగాత
వీరిసౌభాగ్యముర్విఁబులోమజాపురం
దరమాత్ర భోగ్యమైపరలుఁగాత
వీరిసౌందర్యముర్విని రతీశంబర
హరమాత్రధార్యమైయలరుఁగాత

గీ|| వీరి పూతస్వభావముర్వినినరుంధ
తీవసిష్ఠైకజీవమై దేఱుఁగాత
వీరియాయుః ప్రమాణముర్వినిసరస్వ
తీవిధాత్రైకమానమై తనరుఁగాత. 6.

207. నందిరాజు చలపతిరావుగారు.

వీరి వయస్సు సుమారు 35 సంవత్సరములు. తండ్రి సుబ్బారాయఁడుగారు. తల్లిసుబ్బమ్మ. వీరు రచించినగ్రంథములు:—(పద్యకావ్యము) విజ్ఞానదీపము, 600 నూతనసైన్సు శాస్త్రవిషయములతోఁ గల్పింపఁబడిన, అద్భుతకథాసంవిధాన విలసితమైనది. (గద్యము) ఉపన్యాసదర్పణమనఁబడు ఆంధ్రసాహిత్య దర్పణము, (నాటకములు) చిత్రాంగి, నలనాటకము, రాజ

పద్యాత్మక శ్రవ్యప్రబంధము) 3. విచిత్రరాఘవము, (గద్యపద్యరూపకదృశ్య ప్రబంధము, 4. ఆంధ్రీకృతోత్తర రామచరితము, (గద్యరూపకదృశ్య ప్రబంధము.)

ఆర్యాగీతి॥ శ్రీహైమవతీసీతా జయలక్ష్మీనామ కన్యకాంశ్రీశః
వేంకటసత్యోపపదం నారాయణనామకం వరంచావ్యాత్॥ 1.

శ్లో॥ సుకృతయశోధన వంతా సుపుత్రవంతా సుగుణగణనికాంతా
పూర్ణసుఖాయుష్మంతా భూయాస్తాం ధ్రువమిమావధూకాంతా 2.

క॥ రహివిద్యమునగ వెలసెన్
మహిమంత్రి ప్రెగడవద్దమన్నా టికులో
ద్వహులగు భుజంగరాడ్థూ
ర్వహవేంకటరామమంత్రి వరులిరువురకున్. 3.

క॥ వారలసుకుమారీసుకు
మారులు కళ్యాణదివ్యమంటపమునఁజె
ల్వారుదురుగాత యీసుకు
మారుఁలరతీ రమాకుమారులభాతిన్. 4.

సీ॥ ధన్యుఁడీవరుఁ డఘుఁడ్వంసియాశంకరు
వంశముసత్యాత్ముఁడైనరాము
వంశము నరసమూహాధారుఁడగు విష్ణు
వంశమునుంబూనియవతరించె
నాగ వెంకటసత్యనారాయణాభిఖ్యుఁ
డాల్పైనీకన్యకతద్రమ గతిని
గిరితనయా జానకీ రమాంశములను
గాంచియీయొడ నుద్భవించెనాగ

భూమైశ్వర్యశివున్ వరించెననుచున్ ముల్లోకముల్ లౌకిక
వ్యామోహంబునముంచు హైమవతి శశ్వత్పుత్రపౌత్రాదికో
తోమాంగల్యము నెల్లకాలమును సంతోషంబు సద్వృత్తియ
త్యామేయార్థము లీవధూవరుల కీయంగోరి ప్రార్థించెదన్
శ్రీమద్రామచరిత్రమట్లు మృదులస్ఫీతంబు బాల్యంబునన్
శ్రీమద్భారతమట్లుయౌవనమునన్ శ్రీకృష్ణలీలాగతిన్
కౌమారంబునవార్ధకంబునఁ ద్రయీకాండాంత వాక్నైపుణిన్
సామర్థ్యంబునఁబల్కునేర్చి జనకుల్ సంబంధులున్ మిత్రముల్
శ్రేవింపన్నుతిపాత్రమౌత మెపుడున్ శ్రీయుక్తమీద్వంద్వమెం
తేమోదంబుననీసభాసదులు సద్వృత్తాన్వయాచారవా
ణీమాధుర్యవినోదులిచ్చెదరుసస్నేహంబునన్ దీవనల్
రామంబైనకురంగశాబకము, స్ఫూర్జచ్ఛూలముంజేతులన్
గోమాభాగశిశుంద్రిశూలమును దత్తుం డివ్వఁ జేతాల్చునో
కామాతీతుఁడుప్రోచువీరినల మార్కండేయ సర్వేశుఁడా

(1) శ్రీమద్భూధరరాజకన్య=పార్వతి, 2. హైమవతి=పెండ్లిపార్వతి, 3. మార్కండేయసర్వేశుఁడు=మార్కండేయేశ్వరుఁడు, ఏశుఁడు=ఏసు.

206. పంగులూరి రామచంద్ర శర్మగారు.

వీరి నివాసస్థలము గుంటూరు డిస్ట్రిక్టు ఒంగోలు తాలూకా పంగులూరు గ్రామము. ఆఱువేలనియోగులు. ఆపస్తంబసూత్రము. కౌండిన్యసగోత్రము. తండ్రి నరసయ్యగారు. తల్లి సీతమ్మ. జన్మదినము:-సిద్ధార్థిసంవత్సర కార్తీక శుద్ధపూర్ణిమ. నాటకాలంకార ప్రకరణ సాహిత్యసహితమగు గీర్వాణపాండిత్యముగలవారు. ఛందోవ్యాకరణలక్షణ విశిష్టవివిధకవిత్వ ప్రయుక్తమగునాంధ్రపాండిత్యముగలవారు. వీరిచే రచింపఁబడిన తెలుఁగుగ్రంథములు:—
1. దధిమథనవిలాసము, (గీతప్రబంధము) 2. ప్రద్యుమ్న విజయము, (గద్య

205. శ్రోత్రపల్లి సూర్యారావుగారు.

వీరు గోదావరిజిల్లా పిఠాపురము డివిజనులోని చెందుర్తిలో శ్రీముఖ సంవత్సర చైత్ర బహుళ ౧౨ గురువారము సూర్యోదయ సమయమున జన్మించిరి. కౌండిన్యసగోత్రము. తెలుగాణివైదికులు. ఆపస్తంబసూత్రము. తండ్రి రామన్నగారు, తల్లిసుబ్బమ్మ. వీరు 17 సంవత్సరము మొదలుకొని వాడలో రాజయోగి ముద్రాక్షరశాలలోను, సరస్వతీ ముద్రాక్షరశాలలోను బనిచేయుచుండియిప్పుడు చెన్నపురి ఆంధ్రసాహిత్య పరిషత్కార్యస్థానము మేనేజరుగానున్నారు. వీరికి సంస్కృతము, తెలుఁగు, ఇంగ్లీషు, హిందుస్థాని కన్నడము, ఓఢ్రము మొదలైన భాషలలో వ్రాయను, జదువను, మాటలాడను, నేర్పుగలదు. తెలుఁగున రసవంతముగాఁ గద్యపద్యములలో వీరుస్వకపోలకల్పితముగా గ్రంథములు రచింపఁగలరు. వీరు రచించిన గ్రంథములు:—1. సంస్కృతనాటక కథాసారము, 2. దుర్యోధనాభిమానము, 3. కన్యకాపరమేశ్వరీనాటకము, 4. కపిలగోవు, 5. ఫసానెఅజాయబ్, 6. జపానుదేశచరిత్ర 7. ఆనందసాగరము, 8. గుణమంజరి, 9. శుద్ధాంధ్రనిరోష్ఠ్య నిర్వచనకుచేలచరిత్ర, 10. హరిశ్చంద్ర మహారాజుకథ, 11. త్రిలోకసుందరి, 12. నైవేద్యము, 13. వీరస్త్రీలు, 14. శాంత, 15. సత్యవాక్యము మొదలైన గ్రంథములు దాదాపు ముప్పదినలుబది గ్రంథములు.

శా॥ శ్రీమద్భక్తభుజంగరాడ్వరునకు శ్రీమించుతత్సంతతిన్
గోముప్పన్ శిరసావహింతు నెటినక్కుం జేర్చిలాలింతు నేన్
బూమెల్గావిదెదాన కంకణమునా ముంజే నటంచఁదువం
దాక్షాదార్ఢ్యమునిల్పినట్టుల భుజంగాంకంబుఁ గావించునా
సీమాతీతదయాస్వరూపుని శతంజీవత్వసౌభాగ్యము
శ్రీమైశ్వర్యదృఢానురాగవిలసద్దాంపత్యముం జెల్వమున్
శ్రీమద్భూధరరాజ కన్యయని పేర్మిన్ సత్పుత్రాఢిచే

శా॥ శ్రీమద్దివ్యచిరాయువున్ స్థిరతరశ్రీయున్ వదాన్యత్వమున్
సామాన్యేతరదైవభక్తియు సదాసత్సంగతిన్ సత్యమున్
నేమంబొప్పఁగనిచ్చి హైమవతినిన్ శ్రీసత్యనారాయణున్
క్షేమన్ రక్షణసేయుఁ గాతవిభుఁడా శ్రీశంకరుం డెల్లెడన్ 1.

చ॥ నిరుపమభక్తి నేసతి వినిర్మలపాదసరోజమున్ వధూ
వరులు వివాహకాలమున వాంఛఁదలిర్పఁగఁ గొల్చి సౌఖ్యముల్
స్థిరముగఁ బొందుచుందు రిల సిద్ధయశోయుతులై నితాంతమా
గిరిసుతయీ వధూవరులఁ గీర్తివిశాలుర సేయుఁగావుతన్ 2.

మ॥ ధరణిన్ దంపతిభావమెవ్వరు యథార్థంబైతగం దాల్చుచుం
జిరజీవిత్వము భక్తసంతతులు సంసిద్ధంబుగా నిత్తురా
స్థిరకారుణ్యులు నాదిదంపతులు నా శ్రీపార్వతీశంకరుల్
ధరదాంపత్య సుఖంబునిచ్చెదరు గాతన్ బ్రీతినశ్రాంతమున్. 3.

క॥ శ్రీసర్వేశ్వరుఁ డీడును
నా సంపద్గరిమ సత్యనారాయణకున్
భాసురతరముగ హైమవ
తీసీతావిజయలక్ష్మి దేవికి నెపుడున్ 4.

క॥ జనమాన్య సులక్షణములఁ
దనరారు వధూవరులకు ధనధాన్యకళా
ఘనపుత్త్రపౌత్రబలముల
మునుకొని దయ సేయుదురు త్రిమూర్తు లనిశమున్ 5.

స్తారావసరమిదిగదా
తారావళిచే నొసఁగితి ధన్యుఁడనైతిన్. 27.

204. కొండముది నరసింహకవిగారు.

వీరి నివాసస్థలము గుంటూరు మండలములోని బాపట్లకు సమీపమున నుండు అప్పికట్ల, ఆర్వేలనియోగులు. ఆపస్తంబసూత్రము కాశ్యపసగోత్రము. తండ్రిఅక్కయామాత్యుఁడు. తల్లిశాయమాంబ. కాళయుక్తి నామసంవత్సర మాఘ బ ౧౪ జన్మదినము. వీరికి ఆంధ్రవ్యాకరణ విశిష్టంబులగు సాహిత్యమునందును, కవిత్వమునందును జ్ఞానముగలదు. వీరికి సంస్కృతభాషాపరిచయమున్నది. 1890-91-92-93-94 సంవత్సరముల అముద్రితగ్రంథ చింతామణి మయూఖములఁబరిఖపరిఘాది శబ్దములయొక్క వివాదముల వీరు వ్రాసిన వ్యాసములు చాలకలవు. చిన్నతనమున విద్వాంసులుగల కొత్తపల్లిమున్నగుస్థలముల నష్టావధానము చేసినవారు. ఆశుకవిసింహుల సోదరకవులను, చీరాల, పూళ్ల, బాపట్ల సభలయందు వారి యాశుధారా కవిత్వమును వీరి యాశుధారా కవిత్వముతోనే మిక్కిలి నుతించినారు. శ్రీహార్డింజి ప్రభువుగారి జన్మదినసోత్సవమున బాపట్ల మీటింగులోవారి యౌదార్యాది గుణముల నాశుధారా కవిత్వముచేఁజక్కఁగావర్ణించినారని 26జూన్ మద్రాసు మేయిలు హిందూ పత్రికలయందుపొందుపరచినారు. వీరికి భూజీవనము గ్రామోద్యోగముగలదు. వీరు రచించిన యాంధ్రగ్రంథములు:—1. వేంకటేశ్వరశతకము, 2. దుర్జనభంజనీ శతకము, 3. జగదీశ్వర శతకము, 4. వత్సలనీతి శతకము, 5. పాంచాలీ పరిణయనాటకము, 6. సైంధవ పరాభవనాటకము, 7. కవిచర్యప్రహసనము, 8. ఆత్మారామచరిత్రము, 9. భోజచరిత్రము. 10. శ్రీ రాణీ చక్రవర్తినిగారి ట్రిమేసనుకు సరియైనతెలుఁగుపద్య కావ్యము, శ్రీయెడ్వర్డు చక్రవర్తి శ్రీజార్జిచక్రవర్తి గార్లమీఁదఁగృతులిచ్చినవి. మఱియుఁగొన్ని చిల్లరవి.

క॥ మాబాబునీకుపెండ్లను
మాబాగుకమలంబె పెండ్లిమాటయుకర్ణంబే
డిబూరెలుబాపమ్మను
సేబాసయపుణ్య మన్వడుసేనకజనముల్. 22.

మ॥ పతివ్రతాగ్రను నత్తరామలకు సేవత్సేతలన్ స్వాధ్వికిన్
సుతసౌభాగ్య చిరాయువుల్లలుగునందుం జెప్పఁగా శేఖలం
కృతహైమవాణి సువర్ణమాలఁగొని లక్ష్మిన్ భర్తనారాయణుం
గుతుకస్వాంతకఁగొల్వనచ్చెనవఁగా గొండయ్యనావశ్రద్ధముల్ 23.

క॥ శుభదులు పురాణదంపతు
లభిప్సితార్థమ్ము లిడుదు రభినవజాయా
విభులకు శ్రీభాషామా
విభులనయము మనములందు బెరిగెడు పెరిమన్ 24.

క॥ చెన్నదుముగలిగినాక
చెన్నదు వడికుదురగు వరునికి సత్యునికే
చెన్నఁగనిచ్చితి రేమిము
చెన్నఁదుగనలేదు నన్ను చెలిమింగనుఁడీ. 25.

చ॥ కవితరచింపనేరనని కాదనకూరక యుండలేక యొ
క్కవితము గాఁ జెంచితిని హైకొనుమయ్య భుజంగరాజసీ
కవితకవీశ్వరుండనెడు ఖ్యాతిధరిత్రిని నొప్పనింతజో
కవితవుగావచించినది హైకొనను వదాన్యశోభితా 26.

క॥ తారావళిజివిగలదు కృ
తారావముతోడఁ బెండ్లియయ్యెనుగులని

మ్మమితారయువు విక్రమమును
హిమలు నవనవధూనికాయములకు నిరంతరుపమచేసెన్ 18.

క॥ గురుహారరుద్రులాలగ్నము
నరసిజ శుక్ర గురు చంద్రతరణులతో శుభులై
వరుసం బంచేష్టికఫల
వరదులగుదురు సతతంబు వధూవరులకిలన్ 19.

క॥ బుధుండొకండెమింటను శృతాం
బుధులింపారఁగ నిరంతట బుధులును నమృతం
బుధునుల్పెక్కులు చిత్రం
బుగరపయి భుజంగరాజ పుత్రిక పెండ్లిన్. 20.

సీ॥ బూరెలుతిందువా బొబ్బట్లు బాపడయున్న
వద్దనిపిస్తరిపైని వంగు
గోధూమపూరీలు గాంధిగోత్రుఁడయున్న
బదులు చెప్పఁడు పంచె బదులు చేయు
చేయిగాఁ బలయు సేమ్యా యొజ్జనయ్యనా
జేయూతనిమ్మని చేయుసన్న
లడ్డులు బాగుండెవడ్డింతునన్న సే
గుండె గొట్టుకొనును దిండిపోతు

గీ॥ చిక్కనౌపాలలో మంచి చక్కెరయును
శేలకులఁగొట్టి పాడియును జాలఁగలిపి
చేసిరీపాపెముదినునా నీసమంత
రైనసందు లేదను గాక మానిద్విజుఁడు. 21.

సీ॥ ఒకక్రేవఁ గనకట్టి తగ తెయ్యి థా తెయ్య
టంచు గణికలు నాట్యంబులాడ
నొకచోట నీటుగా శుకపికస్వరముల
వాంశిక వైణికుల్వలికి పాడ
నొకదండ సందడి నొండొరుల్రాయుచు
ద్రోయుచు నెల్ల పౌరులును జాత
నొకచేల వెన్నెల నదయించు దీపాల
వెలుఁగువజాన పదులునుగూడ

గీ॥ నొకెడ నవవిధ వాద్యంబు లొప్పుమెఱయ
నొక్కప్రక్కబట్టులు నుతుల్చక్కఁ జెప్ప
నింక నొకవంక నైదువ లెత్తవార
తులను వెలుఁగఁ బెండ్లిదంపతులకుఁ దులను. 15.

క॥ తులతేరుదంపతులకని
తులమూచినటులుగఁ జేసెఁ దోయజభవుఁ డే
తుఁదలమ పొగడఁగన్నియ
తులకుండోలఁగంగ వశమె దొరలకునైనన్ 16.

గీ॥ రవిశశికుజ శశిజగురుకవిశనుల
కాష్ణజాలు మూఁడిటను కాయమునను బదిఁట
రెంట నాల్గిట వెండియు రెంట నెన్మి
దింటనైదింట నుబదునో కంటనుండి 17.

క॥ క్రమముగ నాలోగ్యమ్మున
మమునస్క రధూమి విద్య[illegible]

షట్కర్మసక్తులు శాస్త్రార్థవేత్తలె
న్నంగను వల్లమన్నాటివారు
ధర్మాది పురుషార్థమర్మ విజ్ఞానాతి
నైపుణుల్వల్లమన్నాటివారు
విష్ణునిపైభక్తి వైష్ణవప్రతిపత్తి
బాటింత్రు వల్లమన్నాటి వారు

గీ॥ ఇట్టి సకలగుణంబుల పుట్టినిల్లు
వల్లమన్నాటివారల వంశమందు
జననమందిన వేంకట సత్యమూర్తి
గోరనారాయణుని లక్ష్మి కూర్మితోడ. 11.

గీ॥ హైమవతి కుంకుమంపు రేఖామహితని
టలయుగుడు వేంకటేశ్వరుఁడలికనేత్రుఁ
డాయెతో మ్మెక్క నిల్పినయాతనికిని
డెంతయుంతు లెంతైనఁగావింత్రు పతుల. 12.

క॥ మంగళసూత్రమ్మును బ్రే
మంగళమునఁగట్టె సర్వమంగళ కరుణన్
మంగళదేవీ నామకు
వెంగళనారయ శుభంబు వృద్ధిం బొందన్. 13.

క॥ ఓసీసేపాయీమా
యీసీతాయిమగనిపయి నెట్టిలోకను మా
సేసలు జల్లెను నంచును
భాషింతురు [illegible] సకలగుణమున్ 14.

సద్వృద్ధుల్ దనపాటి బంధులు సఖుల్ భాసిల్ల సంక్రాంతముం
బృథ్వీదేవులు వేదఘోషములతో మిన్నంటి దీవింపనిం
హృద్వారంబు వెలందివైవాహ్యవిహారార్యంతంబు సంతుష్టులై
యుద్వాహోచితమైన కానుకలతో సువ్యక్తుగా నచ్చివి 6.

దృగ్వల్లీనిభదేహ హైమవతికిం దుల్యుండు నారాయణుం
డీద్వంద్వంబు ఘటించు ధాతమతి నెంతే. నీద్యమానంచుఁదా
ముద్వేలాద్భుతచిత్తులై జగములన్యోన్యంబు భాషింపఁగా
సుగానాంభోవరించె లక్ష్మికిని నిత్యోత్సాహసంపన్నుఁడై. 7.

క॥ వేంకటరామయ కొమరుఁడు
వేంకట నారాయణునకుఁ బ్రీతిని లక్ష్మి
పంకేజలోచనను సా
లంకృతగా నిచ్చెఁ బెగ్గడ భుజంగుండున్ 8.

గీ॥ హైమవతి, సీత, లక్ష్మిని, భీమునకును
రామునికిని గ్రమమున నారాయణునకు
నగవరుఁడు జనకుఁడు పయోబ్ధి గడఁగి కడుఁ
బ్రేమతో నిచ్చి రానిందు వింతయేమి. 9.

గీ॥ హైమవతి సీతలక్ష్మిని భీమునకును
రామునికిని గ్రమమున నారాయణునికి
(1) (2)
నగవరుఁడు జనకుఁడు పయోబ్ధిఁ గడిగియుడు
గుల నెలమితోడ నిచ్చినగలదు వింత. 10.

సీ॥ నిష్ఠాగరిష్ఠులు నిత్యాగ్నిహోత్రులు
వ్యాయులు పడమన్నాటివారు

(1) నగన్, (2) వరుఁడు=ధర.

క॥ శ్రీకాళీలక్ష్మనగ
జావరులు క్రమముగనార్ష జంపతులకువి
ద్యావైభవ విజయార్థము
శ్రీవిజ్ఞానము లిడుదురు కృపగలవారై. 1

క॥ హైమవతి (1) వేంకటాద్రిని
రాముని (2) సత్యవలసీత రమణవిజయల
క్ష్మీమానిని నారాయణుఁ
గామించుటతెలఁపనర్హ కార్యమయయ్యెన్ 2.

సీ॥ హైమవతియఁటగోరె నారాయణునఁట
తమ్మునాతగదా చెప్పఁవలయుఁదవ్ జ్ఞలరసి
నిర్ణయించిరఁట హిరణ్యవర్ణయగుట (3)
నగునుముమ్మాటికేఁ జెప్పిదగువిశుండు 3.

ఉ॥ శైవుఁడుగాడు తండ్రి భుజంగమరాజ బహద్దరిప్పుడు
పూర్వపురుమూర్తు లోకుఁడని ప్రెమ్మింపనుగానను నేను గోరితి
న్నావిరుగాఁగ వైష్ణవుని నాకను రూపవయోగుణాధ్యనా
నావిభవోజ్జ్వలుండనిరొ నాజయలక్ష్మియు సత్యరామునిన్. 4.

శా॥ విద్వద్వంద్యుఁడుదాత సప్తగుణముల్వీక్షించి వార్షించిదై
నాద్వైతిన్ హరిభక్తియుక్తుఁబ్రియుఁడై యూపత్నమనాట్టిడ
సద్వంశంబునఁబుట్టినట్టి వరునిన్సత్యాఖ్యనారాయణు
న్సద్విద్యాదిక కాయమానవుల కంగ్గిందవ్ర్యాపేక్షించి సం 5.

(1) శివుడని పురాణప్రసిద్ధి, (2) రామసహస్రనామము.
(3) శ్రీసూక్తము.

క్షితిలోనీమిధునంబు సంతతి శుభక్షేమంబు సంప్రాప్తమై
యతిసౌభాగ్యమునొందునంచుఁ బలికెన్ వాయింధిరాధీశుఁడున్ 2.

202. కోరాడ దుర్గానాగేశ్వరముగా

శ్లో॥ శ్రియంతనోతు వాంసదా విదేహనాధనందినీ
ఘనస్తనాంతచర్చికామనోజ్ఞకుంకుమాంకితా
నవోపగూహలగ్న యామయాద్యవిద్యుతాయథా
అలాసకాసశేయహృత్కలాపి బంధుబంధురం. 1.

శ్లో॥ శివాంఘ్రిపృష్ఠగంగోదక తరళచంద్రంపరనశాం
తమాభ్రాంత్యాభీతో విధురతిహితయో బాధయతితాం.
అయుంమ్ముగ్ధే సంధ్యాపసర నటనోజ్జృంభితనదీ
విలోలచ్ఛభ్రాంశుప్రతినిధి తీశ్వోస్తు సుమనసో॥. 2.

203. మంగు వేంకట లక్ష్మీనృసింహరావుగారు.

వీరి కాపురస్థలము తెనుకు తాలూకాలోని పాలమూరు. ఆనందసంవత్సర ఫాల్గున శుద్ధ ౬ జన్మదినము గోలకొండ వ్యాపారివైష్ణవులు. భారద్వాజ గోత్రము. ఆశ్వలాయన సూత్రము. తండ్రి భగవానిరావు పంతులుగారు. తల్లి వేంకటరత్నాంబ. వీరు చేసిన గ్రంథములు:—1. శ్యమంతకోపాఖ్యానము, 2. శ్రీకృష్ణభక్త సంవాదము, 3. కేశవశతకము, 5. సూర్యశతకము, 6. శ్రీకృష్ణవిలాసము, 6. శశికళాపరిణయము, (శుద్ధాంధ్రనవకావ్యము) శ్రీకృష్ణవిలాసము, 50 పద్యములు మాత్రము, కట్టుపద్యములు. 7. శ్రీలక్ష్మీవిజయము, 49 పారముల గ్రంథము (అచ్చుకాలేదు.)

క॥ ఆసర్వజ్ఞానిరాము
న్నాదిగలోనియొప్పుసత్య నారాయణుతో
భాసిల్లుఁగాత! హైమవ
తీసీతావిజయలక్ష్మి స్థిరసంపదలన్. 2.

శా॥ భూతిస్ఫూర్తివిలాసవద్భుజగరాడ్భూషాచిత్తప్రేరణం
బ్రీతిన్ దంపతులైన హైమవతి నారీసత్యనారాయణుల్
స్వాతిప్రాభవశక్తిమైసఫల దివ్యాపూర్వదాంపత్యవి
ఖ్యాతిన్ ధాత్రిని నిల్పియాత్మవిభయాహ్లాదంబుసంధింమతిన్. 3.

201. మణికొండ శేషాచల గుప్తగారు.

వీరనివాసస్థలము కృష్ణాజిల్లా బెజవాడతాలూకా మైలవరము వైశ్య కులోద్భవులు. తండ్రి బాపయ్యగారు. తల్లి మాణిక్యమాంబ. ఇదివరలో మైలవరము యూనియన్ మెంబరుగాను, చైరుమనుగానున్నారు. ఇప్పుడు విలేజి మున్సిబుకోర్టులో బెంచిమెంబరుగానున్నారు. బారిసు వెసల్ పత్త్రములవర్తకము. వీరిచేరచియింపఁబడిన గ్రంథములు:— 1. అక్రూరోపాఖ్యానము, 2. అనంతపద్మనాభోపాఖ్యానము 3. నృగమహారాజచరిత్ర. 4. ఘల్లాణరాజచరిత్ర హరికథలు వ్రాసియున్నారు. వామనచరిత్ర ద్విపదా వ్రాయుచున్నారు.

శా॥ శ్రీకళ్యాణగుణాకరుండు సురసంసేవ్యుండు ధీరాత్ముఁడున్
సాకల్యంబుగనీనృపావరులకున్ సామ్రాజ్యసౌభాగ్యముల్
యేకాలంబునఁగల్గునం దమఁ గృపతో నిందిరాకాంతుండురా
లోకఖ్యాతిగనిచ్చుతాపరములన్ లోపంబులేకుండఁగన్. 1.

మ॥ శతవర్షంబులుదీర్ఘమాయువనుచున్ శాసించిదీవించుచున్
సతతంబున్ ఘనహేమరత్నమయమై సత్కీర్తిచంద్రార్కమై

వీరిజ్ఞాతులు, వీరితండ్రిగారితో సమకాలికులు శర్గాముపాస్త్రుల్లు గీర్వాణాంధ్రోభయభాషాప్రవీణులు సోదరులునైన పాటిబండ పిచ్చయ్యయను నామాంతరముగల పురుషోత్తముడుగారు చిత్రకేతూపాఖ్యాన శుద్ధాంధ్రకంసవిజయాది గ్రంథకర్తలుగను మూర్తిరాజను నామాంతరముగల గురుమూర్తిగారు ఋశ్యశృంగోపాఖ్యానాదిగ్రంథకర్తలుగనునై విరాజిల్లిరి. ఈసోదరులలో జ్యేష్ఠులు విద్యాగురువులైకొందఱుపండితులను గవులనుగానొనర్చిరి. వీరిగ్రామమునకొలఁదికాలమునందటివఱకుఁబండితుల కాటపట్టయి యాప్రాంతముల "పండితులకాటపట్టగు పాటిబండ" యను ప్రఖ్యాతిగాంచినది. వీరికనిష్ఠపితృవ్యులైన పాటిబండ వెంకటరమణయ్య పంతులుగారు. అనర్గళమైనసంస్కృతాంధ్రోభయ భాషాసాహిత్యముగలవారై బెజవాడలో న్యాయవాదిప్రముఖులై కీర్తినిగాంచుచున్నారు. వీరు కవిపండితవంశములో జన్మించినవారుగాన బాల్యమునుండియుఁ గవితాభిరుచివిశేషముగలవారై వీరిపినతండ్రిగారి సహాయముచేత పూర్ణవిద్యాభ్యాసకులై ప్లీడరుపరీక్షకుగడతేరి ప్రస్తుతము గుంటూరిలో రెండవగ్రేడు ప్లీడరుపనిని జేయుచున్నారు. వీరువిద్యార్థిదశలో నష్టావధానమును జేయగలిగియుండిరి. వీరుసహజాంధ్రకవితా ప్రవేశముగలవారైనను ఉద్యోగవశమునవకాశముఁ జేసికొనలేనివారై యాసక్తికలిగియు నిప్పటివఱకుఁ పెద్దగ్రంథములఁ జేయలేదుగాని 1-ఈశ్వరశతకము, 2-నానాదేవదేవిసందర్శనము, 3-కాశీయాత్రమొదలగుకొన్ని చిన్నపద్యగ్రంథములును కలిమాహాత్మ్యము, పండితలక్షణాంధ్రనియోగి జనౌన్నత్యాది పద్యమాలికలును రచించిరి.

మ॥ తనమేనెల్లనలంకరింతు కళకాత్మన్మెచ్చి కేల్గొందుగా
నినమేనిన్ననొసంగ హైమవతికాదాయిద్దిసామ్మెలె
మ్మనుభోగింపుమనిదాతఁ జేసితవరూపాసత్యనారాయణా
ర్యునకిప్పించినయీశ్వరుండె కృపఁగూర్చున్ దంపతిశ్రేయముల్ 1.

చారువధూవరాత్మక ప్రశస్తవిభూషణ మెంచియిచ్చిబ
త్పేరిమిరెండువంశములు పేరువహింపఁగఁజేసె, బంధువుల్
సూరిగణంబు సర్వజను లున్మదమందఁ గమించు దంపతుల్
పౌరికసజ్జనస్తుతుల సంతసమెచ్చఁ జెలంగి యాత్మలోఁ
గోరిన కోర్కెలెల్లసమకూడుచు నుండఁ జిరాయురున్నతుల్
భూరిశుభంబులందుచును బూర్ణసుధావిధునాస్మలంగణ
శ్రీరమణుండొనర్చుతవిశేషకృపామతివేడ్కఁ గాంచుమన్. 1.

ఉ॥ వాణిహిరణ్యగర్భులవవాసిదలిర్ప, శచీపురందరుల్
క్షోణిఁ జరించునట్టులయి సొంపులుగుల్క సతీమహేశ్వరుల్
బోణిమినందు మెల్లరును బోల్ప, నిజాశ్రిత రాజి మెచ్చిమా
రాణియు రాజనన్నిరులరాసియు సంతతిమీఱనిత్యక
ల్యాణవిలాస మైగ్నృహ మెలర్ప, మనవ్వలెఁ గూర్మి దంపతుల్. 2.

చ॥ సిరులకుఁ దావలంబులయి, చెల్మి వెలుంగఁ బరస్పరానురా
గరసఘనంబులై, హృదయకంజములచ్యుతసూర్యసత్కృపా
కిరణవిరాజమానరుచిఁ గీర్తిముదంబునుగూర్ప నీవధూ
వరులకు మేలుగావలెను వాసవముఖ్యసురానుకూలతన్. 3.

200. పాటిబండ సూర్యనారాయణరావుగారు.

వీరిజన్మస్థానము గుంటూరుజిల్లా సత్తెనపల్లితాలూకా పాటిబండయను గ్రామము. ఆఱువేలనియోగులు. ఆపస్తంబసూత్రము. భారద్వాజగోత్రము. తండ్రి వెంకటప్పయ్యగారు. తల్లిసుబ్బాంబ. వీరు క్రీ. శ. 1879-80. సం॥ ల ప్రాంతములజన్మించిరి. వీరితండ్రిగారు గ్రామకరిణీకము చేయుచు సహజకవితాధురీణులై యాంధ్రమునఁ బ్రభులింగలీలాది పద్యకావ్యములరచించిరి.

199. మండ శివరామయ్యగారు.

వీరి ప్రస్తుతనివాసస్థలము శ్రీవిజయనగరము. వేఁగినాటి వైదికులు. ఆపస్తంబసూత్రులు. భారద్వాజసగోత్రులు. రామస్వామిశాస్త్రులవారి పుత్రులు. తల్లిగారిపేరు సరస్వతమ్మ. ప్రమోదూతసంవత్సర చైత్రశుద్ధ నవమి జన్మదినము వీరు ఆంగ్లేయ విద్యనభ్యసించి పట్టపరీక్షయందును, యల్. టి. యను నుపాధ్యాయ పరీక్షయందును. కృతార్థులైయున్నారు పట్టపరీక్ష కాఁగానే విశాఖపట్టణమండలపుఁ గలెక్టరు కచేరిలో నొక సంవత్సరముద్యోగముచేసి తరువాత ఖాసీముకోట జమీందారువరగు శ్రీమారెళ్లవేంకటాచలము పంతులుగారికి వాలుగేండ్లుట్యూటరను పేర నాంగ్లేయవిద్యాగురువులుగానుండి యిప్పుడు పదిసంవత్సరములయినది, శ్రీవిజయనగర మహారాజావారి యాంగ్లేయకలాశాలయందు విద్యార్థులకు ఆంగ్లేయభాషను జెప్పుచున్నారు. వీరితమ్ములును, సహాధ్యాయులునగు సుబ్బారావుగారు పట్టపరీక్షయందును బి. యల్. అనుధర్మశాస్త్రపరీక్షయందును కృతకృత్యులై విశాఖపట్టణమండలన్యాయసభలో న్యాయవాదిగానున్నారు. వీరితండ్రిగారు ఆంధ్రగీర్వాణ భాషాసాహిత్యముగలిగి యుభయకవిత్వములయందును ప్రవీణులై యుండుటంజేసి తద్వాసనాబలముచేతను చిన్నతనమునందు సంస్కృతవిద్యార్థులతోను, బిమ్మటవిద్వాంసులతోను సహవాసము లభించుటచేతను, వీరికిసంస్కృతమందుఁ గొంతపరిచయముగలదు. తెలుఁగుగ్రంథములను ఆసక్తితోఁజదువుచుండుటచేత నొకరీతి కవితాధారయలవడినది. ఉత్సవసమయములయందువీరురచియించిన యుత్పలమాలికలు సంగీతకృతులు గొన్నిగలవు.

ఉత్పలమాలిక

శ్రీరమణీయలీలవిలసిల్లెను పద్మభవుండు మేటిసిం
గారమెసంగమాలికముఁ గాంచనమున్ జతకూర్చినట్టి శ్రీ

ఆయుష్యంకమలాసనో వితనుతా దారోగ్యమర్కస్సదా
దద్యాత్ప్రీతిమచంచలాం మనులభూమార్ధాంగజానిశ్శనః. 5

శ్లో॥ లోలాలక్ష్మీంపరిహాయ సింధుతనయాంస్థాతుంవశః క్తః క్షమా
త్తద్వక్షస్థల ఏవసమ్యగుపవేశ్యానందమగ్నోహ్యభూత్
సోయంశ్రీరమణః కరోతి నితరాంప్రేమాతిరేకంమిథో
దంపత్యోర్వరనయోః పరస్పరతపస్సంపత్ఫలీభూతయోః. 6.

శ్లో॥ ఇంద్రశ్శ్వంద్రవిణ నిచయంస్వద్ధాత్వేతయోర్వై
తేజస్విత్వంవితరవిమలంతేజ అగ్నే సురేషు
ఆయుర్దాతాభవ సుమహివిష్ణుసమ్యగిద్ధోఘృతేన
స్వీయాన్ పుత్రాన్ పితర ఇవతౌదంపతీ రక్షతాత్త్వం. 7.

శ్లో॥ ఆయుఃప్రదస్స్వాదనయోర్హుతాశో
ఘృతప్రతీకోఘృతయోనిరగ్నిః
ఘృతంచ పీత్వామధుచారుగవ్యం
పితేవపుత్రానభిరక్షతాదిమౌ. 8.

శ్లో॥ భువన విదితవంశే వడ్లమన్నాడకీక్ష్యే
వరమము మభిజాతం కన్యకాంచప్రసూతాం
నృపవరతనవంశే శ్రీయుతేసందధానో
విధిరభవదిదానీంతుల్య సంధానకర్తా. 9.

శ్లో॥ బృందావనాఖ్యనగరస్థితపాఠసద్మ
న్యధ్యాపకేనపరిమాత్యుప నామభాజా
ఆశీః పురస్సరమియం నరసింహనామ్నా
ప్రాహీయతాత్రభవతాంభవతాంసుశేఖా 10.

చుటచేతను, వధూవరుల కాపురము (శేముషీయశోగాన సమేతముగుటచే) నిత్యసౌఖ్యసమేతమగుననియు నాశయము.

198. వరిమి నరసింహముగారు.

శ్లో॥ శ్రీనివాసస్సదాపాతు
శ్రీభుజంగాధిపంప్రభుం
శ్రీసమానాంవధూంచైవ
శ్రీవిష్ణుసదృశంవరం. 1.

శ్లో॥ విద్వద్రాజశిఖామణేశివపదో జాతేవనిత్యైకతా
నాగేశేవినివారితా తవయుచాద్విత్వంమృగాం జ్యోర్కయోః
శ్రీత్వంచాప్యపనీత మగ్నిషుశుచిత్వేన క్షిష్ణుద్రాగగా
త్వద్భక్త్యాదద్య చతుష్ట్వమిష్టకలనాత్పంచత్వ మింద్రద్రుమః. 2.

శ్లో॥ బృందావనాఖ్యనగరేనివసన్ త్సుఖేన
కాలన్నయామిఫణిరాజ కృపావిశేషాత్
ఆనాయిమన్నికటమద్య భవత్సుతాయాః
పాణిగ్రహోత్సవనివేదక పత్రికాసా. 3.

శ్లో॥ కార్యాన్తరస్యవశగో౽హమశక్నువన్ త్సం
ద్రష్టుంగత్యావీక్షితుమహో సుమహోత్సవంతం
భావత్కనూతనవధూవరయోః కరోమి
హృద్యామకృత్రిమగిరాశిషమత్రతిష్ఠన్. 4.

శ్లో॥ దంపత్యోర్వరవధ్వోరాయుష్యంవితరతాత్సర్వేశ్వరస్సర్వదా
తేజోగ్నిర్విదధాతు సౌఖ్యమనిశంనానావాక్పాటవంవాక్పతిః

సీ॥ జగతిరామాత్మజుండు భుజంగరాయసు
తనుగొనుట, పురాణసమ్మతముగాన
చెలిమి ననుకూల దాంపత్యములరునందు
నే కొంకవు లెల్ల వీరిదీవింప నేల ! 2.

చ॥ అతులితశేముషీవిభవుఁడైన భుజంగమరాజకన్యకా
యుతమగుటన్ స్వనామముల నొప్పినదంపతులన్ శివారమా
పతిహరులున్ యశోఘన మహారముగాఁగ ననుగ్రహించుటన్
సతతముగా పురందంబలరు సౌఖ్యసమేతము లైనసుంపరన్. 3.

(1) పద్యములో భుజంగశబ్దము సర్పమునందు వర్తించుచున్నది. అనాడు శ్రీరాముని కుమారుఁడగు కుశరాజు సర్పములకు రాజయిన తక్షకుని కుమార్తె కుముద్వతిని వరించి పరిగ్రహించినటులను వారి దాంపత్యము, అన్యోన్యముగా జరిగినటులను పురాణములే చెప్పుచున్నవి. కాన భుజంగరాజకన్యకలను రామాత్మజులు వరించుట సహజమనియును, వారి శ్రేయోభివృద్ధికి మఱలఁబడి తాశీర్వాదములంతగా అవసరము లేవనియును, పద్యార్థము, "భుజంగరాజాది శబ్దము" లో శ్లేషను గ్రహించునది.

(3) పద్యము- -భుజంగమరాజ (శేషుఁడనియు, ప్రస్తుతజమీందారు, అనియు) శేముషీయుతుఁడనియు (శేముషీమతి శేషునియు, జమీందారు, కవి కాన శేముషీయుతుఁ డైయుగువనియు) అతని దుహితృస్వభావసిద్ధముగఁ దండ్రి గుణగౌరవము పొందునదియే కాక అట్టి కాంతచే నిర్వహింపఁబడుట చేతను కుమారుని నామము ([illegible] శబ్దము శివవిష్ణులందు వర్తించుచుండుటం జేసియు, కుమార్తె నామము, పార్వతి, (హైమవతి) లక్ష్మల (లక్ష్మి) నామములతోఁ గలసియుండుటం జేసియు తదభిమానయుతులై పార్వతీశంకరులు (శ్వేత[illegible]) శ్రీమహావిష్ణులు [illegible] ధనప్రదాయకులై వర్తిం

197. మచ్చ సూర్యారావుగారు.

వీరి నివాసస్థలము గంజాముమండలాంతర్గతమగు జలుమూరు. వీరి పూర్వులు మహమ్మదీయాంగ్లేయ ప్రభుపాలితహిందూసేనాంతరోద్యోగములలో ప్రసిద్ధికెక్కినవారు. తెలగాసంశము. 1904 సంవత్సరము, ఎమ్. ఏ. పరీక్షకు పఠనీయమగు "శ్రీకృష్ణాంధ్రనిరోష్ఠ్యనిర్వచన కుశచరిత్ర, శ్రీవైదర్భీపరిణయాది మహాకావ్య ప్రణేతయు, పర్లాకిమిడి ఆంగ్లేయకళాశాలయందాంధ్రపండితులును అగు మచ్చ వేంకటకవిగారు వీరి జనకులు. తల్లి వేంకటరత్నమాంబ. సహోదరుఁడు ఆనందరావు. దొరతనమువారి కహితుండగు నర్సిపట్టణనివాసి జర్దాసన్యాసిరామవీరుని నిర్జించినకతన విశాఖపట్టణమండలపు జడ్జీగారివలన నొకకైజారు బహుమానముపడసి సీ. పీ. బ్రౌనుదొరగారి యాస్థానాంధ్రపండితులలో నొకరయి సుబేదారుబిరుదాంకితులగు మచ్చగంగయ్య దొరగారు వీరికిఁబితామహులు. ప్రస్తుత ముద్రితములగు, ఆ రామ శ్రీ రామోత్కర్షప్రాస్తావిక పద్యావళ్యాది ప్రబంధనిబంధనులగు మచ్చలక్ష్మీనారాయణ కవివరుండీయన కొకప్రేలు విడిచిన పినతండ్రి. వయస్సు ఇరువదియైదు సంవత్సరములకించుకమించునది. సంస్కృతాంధ్రాంగ్లేయ భాషాపరిచయముగలవారు. ప్రకృతము కృష్ణాజిల్లా పెనుగొండగ్రామములో పోలీసుసబ్ ఇనిస్పెక్టర్ ఉద్యోగములో నున్నారు. వీరు రచించినవి. 1. శ్రీశంకరస్తోత్రరత్నావళి, 2. సరో[illegible]యము. 3. స్వనిష్ఠాన్వితమగు చంపకమాల- ముఖ్యములు.

గీ॥ విపులాకారమ్ముదిగ్గజ
ములలంబాద్యంబమేయమతీ [illegible]
తము "శ్రీశైవపర్వత
హ్యము" దంగుతులఁగదునోముగ ప్రాంతమ్మున. 1.

నీళ్వముల్ప్రవష్టుటంబులై నెగడనట్లు
హరియురస్థలవాసిని యైనలక్ష్మి
యివ్వధూవరులకు సిరులిచ్చుఁగాత. 2.

సీ|| దోషాకరుండని త్రోసిపుచ్చక వానిఁ
 గరుణతోఁదలఁపువ్వుగా ధరించి
కరమధోగతిపాలుగాఁ గోరునవకగం
 గను బ్రీతిను త్తమాంగమునఁబూని
కాలకూటంబని కలతనొందక దాని
 గళమున నవలీల నాభరించి
విషమునిశముఁ గక్కు ద్విరసనంబులని దూ
 రకవానిఁ గంఠహారములఁజేసి

గీ|| యెట్టివారైనఁ దనునాశ్రయించువారి
నట్టెచేపట్టి రక్షించునట్టిశివుఁడు
కరుణతోడుత నివ్వధూవరుల నెపుడు
కంటికిని ఱెప్పవిధమునఁ గాచుఁగాత. 3.

ఉ|| అంగనలన్న భర్తలకు నర్ధశరీరిణులంచుఁ దెల్పు నా
భంగి, నిజేశుగాత్రమున భవ్యతరార్ధమునందు నిల్పియుం
బొంగెడు సర్వమంగళ యపూర్వదయామయమైన చిత్తవృ
త్తింగని యివ్వధూమణిని దీర్ఘసుమంగళిగా నొనర్చుతన్. 4.

గీ|| కలిగి చేదోడువాదోడుగా మెలంగ
నలకతోవందపదవాణ్యుఁ దగుచుఁబాటి
నెనసి, యీ రేడు జగముల నేలుచున్న
బ్రహ్మదేవుఁడా యివ్వధూవరుల బ్రోచుఁగాత. 5.

196. చీమలకొండ అద్వైతబ్రహ్మశాస్త్రిగారు.

వీరి నివాసస్థలము పీఠికాపురము. తెలగాణ్యులు, వైదికబ్రాహ్మణులు ఆపస్తంబసూత్రము. భారద్వాజగోత్రము. తండ్రిపద్మనాభ శాస్త్రిగారు. తల్లినరసాంబ. స్వభానుసంవత్సర మార్గశిరశుద్ధ షష్ఠిజన్మదినము. ఆంధ్రగీర్వాణభాషాసాహిత్యములును గవిత్వమునను బ్రవీణతగలవారు. అగ్రహారికులు, గీర్వాణభాషనుగొన్ని అష్టకములు; ఆంధ్రమునఁజాటువులును రచియించియున్నారు. ఇంతవఱకును సంసిద్ధమైన గ్రంథములేవియు రచించినవి సమగ్రముగా లేనందున వానినుదహరించలేదు.

సీ॥ సకలలోకైక రక్షకుఁడెవ్వఁడార్తజ
నావనోద్యోగియైయుండు నెవఁడు
భాసురతరసత్కృపాసింధుఁడెవ్వాఁడు
దీనులపాలినిధానమెవఁడు
శిష్టరక్షణదుష్ట శిక్షణచణుఁడెవ్వఁ
డన్నిఁటఁబరిపూర్ణుఁడగు నెవండు
దాసులహృదయ నివాసుఁడెవ్వాఁడవా
ఙ్మానసగోచరమహిముఁడెవ్వఁ

గీ॥ డట్టిపద్మజవాసవాద్యమరముకుట
రాజితపదాబ్జుఁడాది నారాయణుండు
పరకృపామతినివ్వధూవరులకెపుడు
మానసాభీష్టము లొసంగి మనుచుఁగాత. 1.

గీ॥ తనదుస్వాధీనవల్లభాత్వంబు, భర్త
యందుగాఢానురక్తినిత్యానపాయి

శివశాస్త్రులవారు. తల్లి వేంకమాంబ. చిత్రభాను సంవత్సర ఆషాఢబహుళద్వాదశీ బుధవారము జన్మదినము. వీరు ఆంధ్రగీర్వాణములలో ననర్గళమైన పాండిత్యముగలవారు. కాశీసాహిత్యపరీక్షలో గృహీతార్థులు. ఉభయకవితాకోవిదులు. ప్రకృతము వీరు శ్రీశ్రీశ్రీ విజయనగర మహారాజకీయాంగ్ల కళాశాలలో నాంధ్రపండితులు. వీరు రచించిన గ్రంథములు:—సంస్కృత గ్రంథములు:— 1. విషమాయుధవిజయభాణము, 2. గణపతిస్తవరాజము, 500(శ్లోకములు) 3. అష్టకములు. ఆంధ్రగ్రంథములు:—1. ఉత్తరయాత్రాచరిత్రము, (వచన కావ్యము) 2. విజయవిలాసమునకు వ్యాఖ్యానము, 3. ఉద్యోగపర్వమునకు టిప్పణము.

శ్లో॥ సదాశివః పాతువధూవరానసౌ
పరస్పరాలోకనజాతకౌతుకౌ
వివాహవేషోజ్వల దివ్యవిగ్రహౌ
శచీమహేంద్రావివసంస్థితౌ ప్రియౌ. 1.

శ్లో॥ నానాదేశసమాగతాఖిలకవీంద్రాళిః ప్రభావాదియం
పౌష్కల్యాత్తపసశ్చతే గుణవతీ భర్తుర్మనోహారిణీ
జీయాద్ధైమవతీత్వదీయవికృతిర్విద్యావతీ నామతః
సౌభాగ్యస్యనిధిశ్చిరత్ర విమలా పుత్రైః ప్రపౌత్రైః ప్రభో ! 2.

శ్లో॥ హైమవతీ హైన్యశూన్యం దీర్ఘాయుర్దిశతు తేజగత్స్రష్టా
కళ్యాణిత ద్వధూటీ దద్యాద్విద్యాసుపాండితీం గుర్వీం. 3.

శ్లో॥ హైమవతి ! దిశతు తేసౌభాగ్యముత్తమం గౌరీ
కల్యాణి ! భక్తవరద స్తత్పతిరపి సంపదోనంతాః. 4.

ర్యములు, సంస్కృతగ్రంథములు:—1. కర్మయోగము, 2. దేహదేహిభావ నిర్మూలనము ఇత్యాదులు.

శా॥ యోవిజ్ఞాననిధిర్నిధి స్సుమనసాంకల్యాణరత్నాకరో
నారీయస్య నిజాత్మనావిజయలక్ష్మీసంజ్ఞికాశోభతే
లక్ష్మీర్భాగ్యనిధిర్నిధిస్సుకృతినాం యోభానిధిర్ధీనిధిః
సశ్రీమాన్జయతుశ్రియాప్రవిలసచ్ఛ్రీసత్యనారాయణః 1.

వ సం త తి ల క మ్.

కాన్తావిమౌ సుకృతినౌ బలసత్వభాజౌ
ప్రేమాన్వితౌవితత సాత్వికభావయుక్తౌ
శబ్దార్థసంగి వపుషౌపరిపూర్ణకామౌ
నిత్యంశ్రియాహిజయతాం సుఖభోగరక్తౌ 2.

వంశస్థం॥ విశిష్టలోకాంసముపాగతారమా
ధ్రువంహియాభాతి మనోరమాపతేః
భుజంగరాయస్యసతీ ప్రియాత్మజా
దద్యాత్ శుభంశాంభవమూర్తిరస్యాః. 3.

శ్లో॥ ప్రియంవరంప్రాప్యనిజాత్మవశ్యయా
సరూపముర్వ్యాంలసతిప్రభావతీ
కలావతీహైమవతీ మనోరమా
శివోఽస్తుతస్యాస్సుఖ దోరమాపతి. 4.

195. గొర్తిసూర్యనారాయణశాస్త్రిగారు.

వీరి నివాసస్థలము గంజాముమండలములోని ప్రియాగ్రహారము. వెలనాటి వైదికులు. ఆపస్తంబసూత్రులు. శ్రీవత్సగోత్రులు. తండ్రి[illegible]

మ॥ వరవిద్యాబలవృద్ధి, బుద్ధివిభవప్రాజ్ఞస్ఫురత్కీర్తిని
ర్భరభక్తిప్రథితాంధ్రమాతృ పరిచర్యాప్రాప్తవిఖ్యాతిసు
స్థిరదాంపత్యముసంగి ప్రోచుతనతక్షేమప్రదుండీవధూ
వరులన్ శౌరిసమస్తమంగళకరైశ్వర్యాతిరేకంబుగన్. 5.

చ॥ ప్రవిమలభక్తితోడనిజ భర్తనుగొల్చుచునార్యులందతిన్
సువినయశాంతిసంయుతమునో విభవంబునఁబూజసేయుచున్
భువిజనియించె నేమొకో యనూన గుణాకరయైనయట్టిహై
మవతియొయంచుఁబల్కు మతి మన్నతిపాత్రముగమ్ముమానినీ ! 6.

ఉ॥ ఆయతకార్యశౌర్యప్రశమార్జన ముఖ్యగుణప్రశస్తసు
శ్రీయుతకీర్తిలక్ష్మినిభరించి కరద్వయిసెత్తియార్యులో
హో యనునట్లుసత్యనియమోన్నత పీఠివసించిసత్యనా
రాయణనీదునాహ్వయముసార్థకమానటులంజరింపుమా 7.

194. కొండమూరి వెంకటరత్నశాస్త్రిగారు.

వీరి జన్మభూమి గుంటూరు జిల్లా ఒంగవోలుతాలూకా అద్దంకిగ్రామ సమీపమునంగల కొండమూరు. బడగల నాడికన్నడీ నియోగులు. శ్రీవత్సస గోత్రబుకాశ్యపీయాశ్వలాయన సూత్రాన్వయాభిజాతులు. తల్లి కామాక్షుంబ. తండ్రి వెంకటప్పయ్యావధానులుగారు. వీరి జన్మము ప్రమాది సంవత్సరము. వీరు తర్కవేదాంతాది శాస్త్రములందు విద్వాంసులు, సంస్కృతాంధ్ర కవిత్వములందు నేర్పరులు. వీరు పెక్కురకు వ్యాకరణసాహిత్యవిద్యల నొసంగినవారు. వీరు ప్రకృతమునర్సారావుపేట బోర్డుసెకండరీ స్కూలులో సంస్కృత పండితులు. వీరురచించిన గ్రంథములు, తెలుగు గ్రంథములు:—1. వేదాంతచంద్రిక, (సత్ చిత్ ఆనందము అనిమూఁడు భాగములుగలది) 2. తత్త్వప్రకాశ, 3. మాయానిర్వచనము, 4. గౌడపాదకారికలకు టీకాశాస్త్ర

వేంకట మహీపతి గంగాధరరామారావు బహదరు జమీందారువారియొద్ద పెక్కు పారులు దివాన్, సర్వముక్త్యార్ పదవుల నలంకరించి, నిరతాన్నప్రదాతలయి కీర్తిశేషులయిన వేంకట సుబ్బారాయఁడుగారు వీరిపితామహులు. వీరిజన్మదినము స్వభాను సంవత్సర కార్తీక బహుళత్రయోదశీ జయవారమునకు సరియైనది 27-11-1883. వీరు, యెఫ్. ఏ. పరీక్షయందుఁ గృతార్థులయి బి. ఏ. పరీక్షలో రెండుశాఖలయందుఁ గడతేఱి ప్రస్తుతము గుంటూరులో ఏ. యి. యెల్. యం. గరల్సు హైస్కూలులో సహోపాధ్యాయులుగానున్నారు.

క॥ శ్రీకరమైపండితక
వ్యాకరమైసర్వ సుజనహర్షాస్పదమై
మీకీమహిత పరిణయమ
స్తోకోదంచిత విభూతిశోభిలుఁగాతన్. 1.

క॥ వాణియుహరి రాణియుశ
ర్వాణియువిద్యా నిరంతరశ్రీసౌభా
గ్యానంతసంపదలఁగ
ళ్యాణంబులనొసఁగు గాత హైమవతికిలన్. 2.

క॥ శరణాగతవత్సలుఁడీ
శ్వరుఁడురుసంపద్గణముఁ బ్రసాదించిధరన్
జిరజీవిగ నొనరిచిసు
స్థిరకీర్తిసమన్వితునిఁగఁ జేయుతవరునిన్ 3.

గీ॥ ఆర్యవిధివిహితముగ బ్రాహ్మణమహీప !
భవదుపానీతమహనీయ వాక్ప్రభావ
మాయురారోగ్య పుత్త్రపౌత్త్రాభివృద్ధి
నెపుడుదంపతుల కనుగ్రహించుఁగాత 4.

ఏదేవికఖిలేశుఁడిం పొందఁగాఁజేయు
విశ్వసృష్ట్యాదులు వేడుకలగు
నేమాతనిజభర్తృ హృదయంగమతనొంది
భక్తజనాలికిఁ బట్టుకొమ్మ.

గీ|| ఆమహాలక్ష్మి సంప్రీతయౌచు నెపుడు
మంత్రిప్రెగడభుజంగ భూమండలేంద్రు
ననుగుకూఁతురు హైమవత్యంబవరుని
సత్యనారాయణాహ్వ యుసకలసంప
దాయురారోగ్యములనిచ్చి యనుపమాన
పుత్త్రసంతతినొడఁగూర్చిప్రోచుఁగాత. 1.

చ|| జగతిననాదిదంపతులు శాశ్వతులున్ నిజసంశ్రితావన
ప్రగుణితసత్కృపానిధులు భారతిబ్రహ్మయులక్ష్మిమాధవుం
డగజహరుండుబ్రోచెదరనంతకృపన్ వధువున్వరున్జనా
తిగవిభవాయురున్నతులు తేజమరోగతనిచ్చినిచ్చలున్. 2.

శా|| సీతారాములచాడ్పునన్ ఘనసునాసీరేంద్రపత్నీశ్రియం
బూతారుంధతిశక్తితాతలగతిన్ బొల్పారునన్యోన్యసం
ప్రీతస్వాంతతనీవధూవరులు నుద్వేలాయురారోగ్యసం
ప్రోతైశ్వర్యసుపుత్త్రసంతతి మహాభోగాప్తిశోభిల్లుతన్. 3.

193. వింజమూరి వేంకటసుబ్బారావుగారు.

వీరినివాసస్థలము పీఠికాపురము. జన్మస్థలము రాజమహేంద్రవరము తాలూకాలోని తొర్రేడుఅనుగ్రామము. తెలుఁగునాటివైదికులు. ఆపస్తంబ సూత్రము. గౌతమగోత్రము. తల్లిలక్ష్మీనరసమ్మగారు. తండ్రివేంకటేశముగారు. కీర్తిశేషులును ప్రస్తుతపు పీఠికాపురాధీశులజనకులును అగుశ్రీరాజారావు.

రీవిజయనగరములో నుద్యోగమందుఁ బ్రవేశించుటచే నిచ్చట నేస్థిరపడిరి. వీరు గోలకొండ వ్యాపారివైష్ణవులు. భారద్వాజగోత్రము. యజుశ్శాఖ. ఆపస్తంబ సూత్రము. తల్లిపేరులచ్చమాంబ. వీరుబాల్యమందు విజయనగరములోనున్న యాంగ్లేయపాఠశాలలో నాంగ్లేయభాషనభ్యసించి 1883 సంవత్సరములో ప్రవేశపరీక్షయందుత్తీర్ణులయిరి. పైపరీక్షకుఁజదువుచుండఁగాఁ దండ్రిగారుస్వర్గస్థులగుటచే నా విద్యావ్యాసంగము మఱిజరుగలేదు. విజయనగర సంస్థానాధిపతులగు, ఆనందగజపతి మహారాజావారి యాస్థానాలంకారభూతులు. విద్వత్కవీంద్రులునగు శ్రీమన్ముడుంబై నరసింహాచార్యస్వామివారియొద్ద సంస్కృత విద్యనభ్యసించిరి. ఆంగ్లేయసంస్కృత ద్రావిడాంధ్ర భాషలయందు వీరికి ప్రబలపాండిత్యముగలదు. ఆంధ్రగీర్వాణభాషలయందు సరసముగఁ గవిత్వము చెప్పఁగలవారు. పూర్వమీమాంసయందును అద్వైత విశిష్టాద్వైత వేదాంతములయందు నిరూఢప్రజ్ఞగలవారు. 1885 సం॥ మొదలుకొని 1892 సం॥ వఱకుపాఠశాల పుస్తకాలయాధ్యక్షుని యుద్యోగములోనుండి జ్ఞానసామగ్రిసంపాదించి యాసంవత్సరములో నె పాఠశాలసంస్కృతోపాధ్యాయపదమందు నియోగించఁబడిరి. నాటినుండి నేటివఱకు నాయుద్యోగములోనే యున్నారు. దుందుభిసంవత్సర ఆషాఢబహుళచతుర్థి వీరిజన్మదివసము. వీరు రచియించిన గ్రంథములు:—1. సంస్కృత గ్రంథములు:—1. శఠగోపసహస్రము, 2. షేక్స్పియరు నాటకకథామంజరి 3. సంస్కృత కవిజీవితములు, 4. ఆర్యభాషా చరిత్రము, తెలుఁగుగ్రంథములు;—సత్యవ్రత చరిత్రమను ప్రబంధము. 2. పార్థసారథి శతకము.

సీ॥ ఏలేమకృపజల్లులీలా కటాక్షంబు
సురనాథవైభవ స్థూలలక్ష్మి
మేసాధ్విశుభనామ మేపారఁగాభువి
మంగళంబులకెల్ల మంగళంబు

ఉ॥ శ్రీకరమై చెలంగఁగ నశేషచరాచర జంతుజాలమున్
వీకసృజించి పెంచిమరపించినటించు మహానుభావుఁడ
స్తోకదయావిశేషమున తోషణ మొప్పధరాతలమ్మునన్
సాకుమనీవధూవరులు సౌఖ్యములొంద చిరాయువిచ్చుతన్. 4.

ఉ॥ శ్రీరమణీయసద్గుణవిశేషవిరాజిత సత్ప్రభావశృం
గారవిలాస సంస్కృతప్రకాశచరిత్ర సమస్త వైభవో
దారమహానుభావసుఖదాయక రక్షకదేవదేవనీ
భూరిదయన్ వధూవరులు భోగములొంద ననుగ్రహింపవే॥ 5.

చ॥ సకలగుణాభిరాములగు సత్సుతులన్ ధనధాన్యవృద్ధియుం
బ్రకటితమైనకీర్తియు నపారముదం బొదనంగ నెల్లకో
రికలొనగూర్చి తద్దయుధరిత్రిని నిత్యమునీ వధూవరుల్
సుకరముగా సుఖింపదయ జూపుమ సర్వశరణ్య నెమ్మదిన్. 6.

మ॥ సుతులన్ సంపదలన్ సమస్తశుభముల్ శోభిల్లఁగా నెంతయుం
జతురత్వంబునఁ గూర్చి సంతసము హెచ్చంజేసి యానూత్నదం
పతులం బ్రోవుమునీకృపారసము బొల్పారం బ్రసాదించి శా
శ్వతసౌఖ్యాధిక చక్రవర్తి పరమేశా భక్తసంరక్షకా. 7.

ఉ॥ శ్రీయుతుఁడున్ సమస్తజనసేవితుఁడున్ ఘనలోకనాథుఁడున్
గేయచరిత్రుఁడున్విమలకీర్తి ధనుండగుసర్వరక్షకుం
డాయతసత్కృపన్ భువిని హైమవతీసతినల్లసత్యనా
రాయణరాయనిన్ పిరుఁ రంజిలఁ జేసి చిరాయువిచ్చుతన్. 8.

192. మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు.

వీరిప్రకృతనివాసస్థలము విజయనగరము. పూర్వనివాసస్థల మనకాపల్లి సముగ్రామము. 1862 సం॥ లో వీరితండ్రిగారగు రఘునాథాచార్యులవా

వాయురారోగ్యభోగ్యభాగ్యములొసంగి
కరుణఁజల్లని చూపులఁగాంచుచుండ్రు. 3.

191. సూరివరపు సీతారామ సోమయాజులుగారు.

వీరినివాసస్థలము మైలవరము. తెలగాణ్యపు వైదికులు. ఆపస్తంబసూత్రము. వాధూలసగోత్రము, తండ్రి యజ్ఞనారాయణ సోమయాజులుగారు. తల్లిపిచ్చమ్మ సోమిదేవమ్మ. చిత్రభాను సంవత్సర చైత్ర శుద్ధ 2 జన్మదినము. ఆంధ్రగీర్వాణములయందు, జ్యోతిషమందు, ఆంధ్రకవిత్వమందుఁ బ్రవీణులు. శ్రీరాజానూరానేని వేంకట పురుషోత్తమజగన్నాథ గోపాలరావు బహద్దర్ జమీందారు, శ్రీరాజా వేంకట పాపయ్యారావు బహద్దర్ జమీందారు, శ్రీరాజానూరానేని వేంకట నారాయణరావు బహద్దర్ జమీందారుగార్ల ఆస్థానపండితులు. నేటివఱకు చిల్లరగా రచించిన పద్యములు మాత్రమే కలవు.

శా॥ శ్రీమద్వేదమయ ప్రభావవరదా చిద్రూపసత్యవ్రతా
కామక్రోధ విదూరసర్వసమలోకస్తూత్యనిత్యాపరం
ధామాసద్గుణ నిర్వికల్పజగదాధారామహాదేవనీ
ప్రేమంజూపుమ యీవధూవరులపై ప్రీతిన్ శుభంబొప్పఁగన్ 1.

శా॥ శ్రీకళ్యాణగుణాకరస్తుతబుధ శ్రేష్ఠాళివాంఛప్రదా
లోకాతీతపురాణ పూరుషఘనాలోకోత్తరశ్రీయుతా
పాకారిప్రముఖాళిసేవితపదాబ్జద్వంద్వసంరాజితా
నీకారుణ్యము నీవధూవరులపైనిల్పంబ్రసాదింపుమా. 2.

ఉ॥ శ్రీరజితాద్రివాసకురసేవిత పాదసరోజభక్తమం
దారభవాబ్ధిపోత పరితాప విదార నిరామయానిరా
కారనిరంజనా ప్రథితగౌరవదాయక యీవధూవరుల్
భూరికృపావిశేషమున భోగములందఁగఁ బ్రోవుమాభవిస్. 3.

ము. తండ్రి పెద్దిరాజుగారను రాజయ్యగారు. తల్లి సూరాంబ. వికృతిసంవత్స రాషాఢశుద్ధ పంచమీభానువాసరము జన్మదినము. మహారాజరాజశ్రీ శ్రీ శ్రీ పిఠాపురము రాజావారి యాస్థానోద్యోగియులు. స్కూలు ఫైనలు క్లాసుజ దువునప్పుడు (1911 ॥సం॥) ఆంగ్లేయకవి సార్వభౌముఁడగు టెనిసన్ ప్రభు విరచితమైన "డోరా" యను పఠనీయగ్రంథమును "తార" యను పేరిటనాంధ్రీ కరించి ప్రచురించి యున్నారు. సావిత్రీ చరిత్రము, (అముద్రితము.)

శా॥ శ్రీనొప్పారి పరస్పరంబువిపులంప్రేమంబు మైనుండి భ
క్తానీకంబులు గొల్వవైభవముతోన శ్రాంతమున్నట్టుల
క్ష్మీనారాయణులాయువున్విభవమున్ శ్రీయున్సుఖంబిచ్చిల
క్ష్మీనారాయణులొమిముం గనెదరీపృథ్వింగృపాదృష్టులన్. 1.

గీ॥ శాంతికిరవును దయకువాసస్థలంబు
భక్తజనకల్పవృక్షమైనరలు రామ
నామనారాయణుఁడు నమ్మవామహాసతి
సీతయును మిమ్మునెపుడు రక్షింత్రుగాత. 2.

సీ॥ అలరజితాద్రిపై హైమవతీదేవి
వామభాగంబున వరలుచుండ
పుత్రరత్నంబు లిర్వురునంకతలమునఁ
గూర్చుండి మోదముగూర్చుచుండ
సంతతవిజయ రక్షణమందు కలనైన
లోనఁబరాకును బూనఁబోక
అమర, భుజంగరాయనితోడ సంబంధ
గరిమచేఁ బెంపునుగాంచితనరు

గీ॥ సామినారాయణుండైన శంకరుండు
నతనియర్ధాంగమా హైమవతియుమీకు

వీరజనారాధ్య విజయవిఖ్యాతివై
యెల్లెడసత్కీర్తి నెసఁగుమమ్మ
లలితవిలాసనిస్తుల కాంతిలక్ష్మివై
తులలేని సిరులచే నలరుమమ్మ

గీ॥ హైమవతి, సీత, విజయ, లక్ష్మ్యంబయనఁగఁ
జతురగతిని నీయందుఁ బొసంగఁజేసి
నట్టి నీతండ్రిగారి వాక్యముఫలింప
మనగదమ్మ భుజంగరాయని నిసుంగ. 4.

సీ॥ దీర్ఘాయురారోగ్య దివ్యప్రభలమీఱి
మీమేలిమూర్తులు మెఱయుఁగాత
దరిలేనిసిరులచేఁ దామరతంపరై
మీభూరిసంపద మీఱుఁగాత
సతతాభివృద్ధిచే జయరమావాసమై
మీమహావిభవంబు మించుఁగాత
జానొప్పివసుమతీ చక్రంబునిండార
మీకీర్తివల్లికల్ ప్రాకుఁగాత

గీ॥ భువిముడుంబ నృసింహార్యకవియొసఁగిన
ప్రాకటాశీస్సులెల్లఁ దప్పకఫలింపఁ
జెల్లుగావుత మీయభీప్సితములెల్ల
నవవధూవరులార! యుత్సవములార! 5.

190. అల్లమరాజు వేంకట గౌరీరాజుగారు.

వీరి నివాసస్థలము గోదావరి జిల్లాలోని చేబ్రోలు. ప్రస్తుతము పిఠాపురము. ఆరామద్రావిడబ్రాహ్మణులు. అపస్తంబసూత్రము. హరితసగోత్ర

పోవగాదృక్కాంతు లీనగామోహములఁ
గావఁగానొండొరుల్ పూనిమీరు
చల్లఁగాఁగరము వర్ధిల్లగానేసబ్రోల్
చల్లఁగాఁబెద్దవారుల్లసిల్లి

గీ|| మీసతీపతులందిన యీసుఖంబ
యేవుఁగాంచుత శుక్లపక్షేందుగతిని
సతతమోవర్ధమన్నాటి సత్ఫలప్ర
భారవహమూర్తి దంపతులార ! పేర్మి 2.

సీ|| సద్గుణాఢ్యుండు నీజనకుఁడానందింప
విమలశీలుండవై వెలయుమయ్య
సత్కవిరాజనీశ్వరుఁ డౌనఁగనాంధ్ర
భాషాభిరతుఁ డవైపరగుమయ్య
సరససద్భావనీ సాధ్వీసంతసమంద
ఘనసుధీయుతుఁడవై గ్రాలుమయ్య
భవ్యవర్తనులు నీబంధుగుల్వినుతింప
నమలవిఖ్యాతిచేనలరుమయ్య

గీ|| మంచివారెల్ల నిన్ను బ్రేమించునటుల
శ్రితజనావనసంసక్తిఁ జెలఁగుమయ్య
వసుధనోవర్ధమన్నాటివంశతిలక !
రమ్యవేంకట సత్యనారాయణాఖ్య ! 3.

సీ|| భవ్యసతీత్వవైభవ హైమవతివౌచు
నఖిలసంపూజ్యత నెగడుమమ్మ
గురుశుభోపేత సద్గుణజాతసీతవై
ఖ్యాతదయాసక్తిఁ బొదలుమమ్మ

వరులక్ష్మ్యన్యసుఖానురాగ లగుచున్వర్ధిల్లఁగాఁబార్వతీ
పరమేశుల్దయఁజాలుకొల్లపుడు సద్భావంబుదీపింపఁగాన్. ॥

189. ముడుంబ నరసింహాచార్యులుగారు.

వీరివాసస్థలము తాళ్లరేవు. ప్రస్తుతము నీలపల్లి బాలికాపాఠశాలలో సహోపాధ్యాయులుగానున్నారు. శ్రీవైష్ణవబ్రాహ్మణులు. ఆశ్వలాయన సూత్రము. శ్రీవత్ససగోత్రము. తండ్రి శ్రీమాన్ దొడ్డయాచార్యులుగారు. తల్లి సీతమ్మగారు. నందనసంవత్సర వైశాఖశుద్ధ తృతీయజన్మదినము. వీరు మన్రిడే యోగేశ్వరపు సుబ్రహ్మణ్యశాస్త్రిగారును కవకవులు. నరసింహసుబ్రహ్మణ్యకవుల నుపేరంబరగుచున్నారు. వీరిరువురును కాకినాడయందు వసించి రెండు సంవత్సరములు నేత్రావధానము, వ్యస్తాక్షరిమున్నగు కష్టతరములగు కార్యములతో నష్టావధానము సేయుటయు నాశుప్రబంధములఁ జెప్పుటయుఁ గొంతవఱకు ధ్యసించిరి. వీరివిద్యాగురువులు బ్రహ్మశ్రీ శృంగారకవి సర్వారాయఁడుగారు. భుజంగరాడ్తత్త్వమాలయును నేకాశ్వాసముగల యొకపద్యకావ్యమును బ్రథమ పాఠశాలలబాలికా బాలకులకుపయుక్తమగు రాజభక్తికీర్తనలు, అభినయ గీతములు మొదలగుకొన్ని చిన్నిపొత్తములను వీరు ప్రత్యేకముగా రచించి ప్రకటింపించిరి.

క॥ శ్రీవిభుఁడో మతనిత్యం
బావేంకట సత్యమూర్తి హైమవతీసీ
తావిజయలక్ష్మియ సెడిన
భూవరులఁ జిరాయువొసఁగి తోరపుగరుణన్. 1.

సీ॥ ఇంపుగాఁగనులనీక్షింపఁ గానాశీర్వ
చింపఁగా సత్కవిశ్రేణిమిమ్ము
హాయిగా నురటీలు వేయఁగా మున్నవల్
సేయఁగాదాసదాసీజనంబు

మును, రాయచూరుముట్టడియను నామాంతరముగల కృష్ణరాయవిజయమను మఱియొక చరిత్రాంశకము నాటకమును, వాసవీవిలాసమను నొకపురాణ కథాప్రయుక్తమగు నింకొక నాటకమును రచించినారు.

శా॥ శ్రీవాణీగిరిజాసరోరుహభవుల్ శ్రీశంకరశ్రీశరా
జీవాప్తేందుసురేశదేవగణముల్ శ్రీవార్ధినాయుర్వరా
భావస్ఫూర్తులనీవధూవరుల కవ్యాజానురాగోదయ
శ్రీవర్ధిల్లనొసంగి ప్రోచుతయశశ్శ్రీచంద్రికల్ బర్వఁగాన్. 1.

గీ॥ హైమవతిసీత, విజయలక్ష్మిమృగాక్షిఁ
బురుడుసేయఁగఁ జాలునీముద్దుగుమ్మ
హైమవతిసీత విజయలక్ష్మిమృగాక్షి
సత్యనారాయణేశ్వరు సఖియయగుటఁ
బ్రమదమయ్యెడుహిత బుధవరులకెల్ల. 2.

ఉ॥ పాయనికూర్మి హెచ్చ నిరపాయముదంబలరార సత్యనా
రాయణరావుధర్మసతి హైమవతీ మణిఁగూడియర్థకా
మాయతధర్మమోక్ష పురుషార్థములన్విహరించుఁగాతదీ
ర్ఘాయువుఁబుత్త్రసంపద నిరామయదేహముఁగల్గిసర్వదా. 3.

ఉ॥ హైమవతీశశాంకధరులంబుధికన్యక చక్రపాణి ; పౌ
లోమియువజ్రపాణియునలోల పరస్పరమైత్రిఁగల్గిశో
భామహిమంబుతో మెలఁగుభంగి నభంగపరస్పరానురా
గామితసౌఖ్యసంపదలనందెద రీశుభదంపతుల్ధరన్. 4.

మ॥ పరిపూర్ణాయువు, మైత్రి, పుత్రధనసౌభాగ్య ప్రభాకీర్తివి
స్ఫురణౌదార్యదయానుభావములు సంపూర్ణంబుగానీవధూ

స్రగ్విణి॥ జ్ఞానధారే యశ్శ్రీసత్యనారాయణా
దానసచ్ఛీల శాంతప్రభావుండవై
ధీనిధుల్ మెచ్చ సత్కీర్తినిన్ గాంచుమా
మానుగానీ ధరామండలంబంతటన్. 2.

సీ॥ శతవత్సరంబు లీక్షితిశుభోపేతని
స్తులభోగములను బొందుదురుగాత
జనులెల్లరును మెచ్చుకొనుసుశీలముగల్గి
దిశలసత్కీర్తిఁ జెందెదరుగాత
సత్యవ్రతాసక్తి నిత్యంబురాజిల్లు
చిలనుగౌరవము వహింతురుగాత
ధనహేమవస్తు వాహనచయంబులతోడ
సుకృతాభి రక్తిగాంచుదురుగాత.

గీ॥ భువినినసుకూల దాంపత్యమునశచీసు
రేంద్రులోయనమీరు చరింతురుగాత
వినుతహైమవతీసీత విజయలక్ష్మి
రమ్యవేంకట సత్యనారాయణాఖ్య 3.

188. చంద్రమౌళి చిదంబరరావుగారు.

వీరిజన్మస్థలము గుంటూరుమండలములోఁ జేరిన రేపల్లెతాలూకాలోని ఊజలిగ్రామము. ఆర్వేలనియోగి బ్రాహ్మణులు. అపస్తంబసూత్రము వత్ససగోత్రము. తండ్రిరామయ్యగారు. తల్లినరసమ్మ. వయస్సు 32 సంవత్సరములు. బాపట్లకోర్టులో న్యాయవాదిగనున్నారు. ఆంగ్లేయాంధ్ర భాషలలో నించుక పరిశ్రమముకలదు. విద్యార్థిగానున్న కాలములో " అష్టావధానము చేయుచువచ్చినారు. చిత్తూరుపుట్టడి యనునొక చరిత్రాంశకమగునాటక

నోలలాడించిదయ మించిమేలొనర్చి
చిరతరాయురారోగ్యముల్ శ్రీలు నించి 3.

గీ|| బ్రహ్మయొసఁగెడుఁ గాక దీర్ఘాయువొనర
విష్ణువొసఁగుత సంతానవృద్ధియశము
శివుఁడొసంగుత నైశ్వర్యశ్రీసమృద్ధి
మనసులక్ష్మికి నారాయణునకుఁ క్షేమ. 4.

గీ|| శారదాదేవి సద్విద్యసురగనిచ్చు
ధనమునొసఁగును లక్ష్మి తాత్యాగమునకు
సకలసౌభాగ్యములనిచ్చు శర్వరాణి
మనసులక్ష్మికి నారాయణునకుఁ క్షేమ. 5.

187. ముడుంబ కృష్ణమాచార్యులుగారు.

వీరినివాసస్థలము తాళ్లరేవు. శ్రీవైష్ణవబ్రాహ్మణులు. ఆశ్వలాయన సూత్రము. శ్రీవత్సగోత్రము. తండ్రి శ్రీమాన్ దొడ్డయాచార్యులుగారు. తల్లి సీతమాంబగారు. జయసంవత్సర జ్యేష్ఠశుద్ధదశమి జన్మదినము. వీరాంధ్రభాష యందత్యంతాభిలాషులై పదునాలుగేండ్ల వయస్సునుండి యుపదకవిత్వమును పద్యకవిత్వమును నేర్చియుండిరి. ప్రస్తుతము స్వగ్రామమునందే ప్రథమపాఠశాలలో సహాయోపాధ్యాయులుగా నున్నారు. విద్యార్థులకుపకరించుకథా నాటకములు, కీర్తనలు, నీతిపద్యములు, మున్నగునవి కొన్నిరచించిరి.

క|| శ్రీరమణుఁడు హైమవతీ
నారీరత్నంబు సత్యనారాయణునిన్
శ్రీరమ్యవిభవసంయుతు
దైరాజుఁ జేయుఁగాత వత్సాంతంబున్. 1.

న్నారు, ఇది భాషాంతరీకరణముగాక స్వకపోలకల్పిత మైనదిగా నున్నది. ఇదియును ముద్రింపఁబడ వలసి యున్నది. పైనుదహరించిన గ్రంథములలో మొదటిరెండింటికిని గోదావరిహిందూసమాజమువారి గ్రంథకర్తగారికి బహుమానముసంగిరి.

ఉ|| శ్రీకరమైనచూపులను శ్రీలనుజల్లుచు శ్రేయమిచ్చుచున్
ప్రాకటవైభవోన్నతుల పారముగాఁ బ్రజకిచ్చి ప్రోచుచున్
లోకకుటుంబుఁడౌతనమనో విభుహృత్కమలానువృత్తయౌ
శ్రీకమలాయతాక్షి కృపసేయుత నీమిథునంబునిత్యమున్. 1.

ఉ|| తల్లులఁగన్నతల్లినగతల్లజసత్తనయామతల్లిహృ
ద్వల్లభునుల్లమున్నపుడు తథ్యముదానగుస్త్రీమతల్లిశ్రీ
పల్లవపాణికిన్ మునుపు వాంఛలొసంగినకల్పవల్లినీ
కెల్లపుడున్ శుభంబులును గీర్తియుసంతతినిచ్చులక్ష్మిరో. 2.

సీ|| పల్కుభేదము లేక వల్లభునకు నెప్డు
జిహ్వాగ్రముననుండు చిగురుబోడి
సంగీతసాహిత్య సరసవిద్యారస
స్ఫూర్తినిఁ బ్రజఁ బ్రోచు పుణ్యచరిత
మహితమహిమఁ గల్గుమహతి మ్రోయించుచుఁ
బ్రాణేశునానందపరమగరిత
అజ్ఞానతిమిరంబు నంతరింపఁగఁ జేసి
సుజ్ఞానదీపంబుఁ జూపుజనని.

గీ|| వెలయనోముత సతముమావిజయలక్ష్మి
తన్మనోభవు నారాయణున్మదల్లి

లయగ్రాహి.

దంపతులఁ బ్రోతురని లింపులు తలంపులోన
రింపుమను బ్రీతిననుకంపదనరారన్
సంపదలనిచ్చి కరుణింపుదురు లోకముస్రు
జింపఁగను బెంపఁగ లయింపఁగ గుణాళిన్
బెంపుగ వహించు బలితంపుదొర లబ్ధిమురి
పెంపుసుత గౌరి పటికంపురుచి మైదీ
పింపఁదగు నాతియును సుఖింపఁగ నొనర్తురిల
జంపతులనొండొరులు సొంపులు వహింపన్. 7.

186. నండూరి మూర్తిరాజుగారు.

వీరినివాసస్థలము రామచంద్రపురము తాలూకాలోని పాలతోడు. ఆఱువేలనియోగులు. ఆపస్తంబసూత్రము. శ్రీవత్సగోత్రము. తండ్రి సోమరాజుగారు, తల్లి నరసమాంబ. వీరు 1904 సంవత్సమున బి. ఏ. పరీక్షయందుఁ గృతార్థులయితి అందుఁ దెలుఁగులో మొదటితరగతియందుఁ జెన్నరాజధానికి మొదటివారుగా నిలిచి బంగారుపతకమును బహుమానముగాఁ బడసిరి. వీరికిఁ జిన్ననాటనుండియుఁ దెలుఁగునందెక్కువ మక్కువ. వీరు ప్రస్తుతము గోదావరి జిల్లాలో రెవిన్యూడిపార్టుమెంటులో నెలకు నలువది రూపాయల జీతముగల యుద్యోగములోఁ గాకినాడ పురముననున్నారు. వీరురచించిన గ్రంథములన్నియు హూణభాషనుండి యాంధ్రీకరణములు. 1. వివేకానందోపన్యాసములు. 2. సనాతన ధర్మములు, 3. జపానుచరిత్ర, 4. శుక్తిమతి, 5. భక్తియోగోపన్యాసములు. 6. కర్మయోగము. ఇవి అచ్చుపడియున్నవి. ఇదిగాక షేక్స్పియరు మహాకవికృతమైన Hamlet అను నాటకమును గూడఁ దెనిగించియున్నారు. అది యింకను ముద్రితముకాలేదు. రామానందమను పేరనొక నాటకముకూడ వ్రాసియు

త్మజ హైమవతీసీతా
విజయసులక్ష్ములంబ చెలఁగు విభుఁగూడి మహిన్. 3.

ఉ॥ విప్రజనప్రకీర్తితవివేక విభాసిభుజంగరావుమం
త్రిప్రెగడాన్వవాయజలధి ద్విజరాజుకళావిశాలుఁడా
త్మప్రియసూతి హైమవతి ధర్మరతిన్ మదనాభిరామరా
మప్రభుసూనుఁగూర్చెఁ గృతమంగళులై దురుగాకదంపతుల్. 4.

మ॥ అనురాగంబున నాథుతోఁ గలిసి దివ్యప్రాభవోపేతయై
తనరన్ హైమవతీవధూటియును సీతాదేవియున్ లక్ష్మియున్
ఘనకారుణ్యముతోడఁ బ్రోవుదుర భిఖ్యాఖ్యాతినొప్పారఁగా
ధనధాన్యంబులఁగూడఁ హైమవతి సీతాలక్ష్మమాంబన్మహిన్. 5.

సీ॥ అతినిష్ఠమును హైమవతి తపంబొనరించి
పరమేశునర్ధాంగ పదవినొందె
సుర్వసాధ్యపణప్రయుక్త సీతకళాభి
రాము శ్రీరాముభర్తగ భజించె
నవరాత్రములచండదివి జారితోఁబోరి
విజయయై కామేశ విభునిఁబొందె
లలితపాల్కడలిబత్తపముగావించి వె
ల్వడిలక్ష్మి మురవైరి వక్షమెక్క

గీ॥ జగతిఁదదభిఖ్యఁబూని భుజంగరాజ
కన్యశివుఁడును రాముఁడుగాముఁడగుచు
వలరు వెంకటసత్య నారాయణునివి
పరిణయంబయ్యెఁ బుణ్యవైభవముగాద.

ఇవటూరి నాగలింగ శాస్త్రిగారియొద్ద వీరువిద్యాభ్యాసము గావించిరి. శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు వీరిసహాధ్యాయులు. కావ్యములు చదువునప్పుడే వీరుసంస్కృతమున కవిత్వముచెప్పుట ప్రారంభించిరి. ఇరువదవయేట అష్టావధానముగావించి యొర్రగూడెము తాలూకా తహశ్శీలు దారుగారగు సామినేని నరసింహారావు నాయఁడుగారివలన నత్యధిక బహుమానములఁ బడసిరి. వీరికుభయభాషలయందు నవపద్యమగు సాహిత్యముగలదు. ఉభయభాషలయందును ప్రౌఢముగాఁ గవిత్వముచెప్పఁగలరు. వీరు ప్రస్తుతము రాజమహేంద్రవరమున నివసించియున్నారు. వీరురచించినగ్రంథములు:-1. శ్రీగౌతమీమాహాత్మ్యము ఉత్తరభాగము, పద్యకావ్యము, తెలుఁగు. 2. సప్తసాగరసంగమ మాహాత్మ్యము, పద్యకావ్యము. 3. భద్రాద్రిరామచరిత్రము, పద్యకావ్యము, 4. గౌతమీపుష్కరమాహాత్మ్యము, పద్యకావ్యము. 5. కాశీమజిలీకథలు, పదివాల్యుములు, వచనము. 6. కాదంబరి తెలుఁగు, వచనము. 7. శ్రీశంకరాచార్యచరిత్రము, వచనము. 8. రసికానందము, నాటకము. 9. కన్యా వరశుల్కనిరసనము, 10. నారదచరిత్రము, వచనము.

శ్లో॥ శ్రీమత్కల్యాణభావప్రథితగుణ గణస్యూతభాస్వచ్చరిత్రౌ
దివ్యాలంకారశోభాసమధిక లలితస్వప్రతీకప్రకాశౌ
లక్ష్మీనారాయణౌ తౌ భువనచయ పరిత్రాణసంసక్తచిత్తౌ
లక్ష్మీనారాయణాభ్యామరమిహ దిశతాంమంగళందంపతీభ్యాం 1.

ఉ॥ శ్రీయురమందునందొదధరిత్రియు నీలయుఁగ్రాలఁజాలశో
భాయుతమూర్తియైభువనపాలన ఖేలనుఁడైనయాదినా
రాయణమూర్తి ప్రోచునలరామయ మంత్రితనూజసత్యనా
రాయణరావుసద్గుణవిరాజితు హైమవతీవధూయుతున్. 2.

క॥ ద్విజవర్గాశీర్వాద
ప్రజనితవర మహిమవైభవముగభుజంగా

లలితాస్యమ్మునమస్మితంబలరఁ బ్రోల్లాసంబునందేలున
జ్జలజాతేక్షణసర్వమంగళ మిమున్ సంప్రీతితోఁ బ్రోచుతన్. 3.

సీ॥ శ్రీహైమవతిరీతిఁ జెలఁగు నీ బిడయని
హైమవతీనామ మమరనిడిరి
సీతపోలికఁబతిఁబ్రీతిఁ బాయదటంచు
సీతాభిధానంబుఁ జేసిరలమి
విజయంబుచేకూరు విద్యనీమెకునంచు
విజయాఖ్యనిచ్చిరి విమలమతిని
నారాయణునకీమె దారయౌననియెంచి
లక్ష్మిపేరిడి రహోలాక్షణికులు

గీ॥ కాననీరేడుజగముల దానకడుపు
లోన నిడుకొనికాపాడు లోకనాథుఁ
డయిదువతనంబు కొడుకులనాత్మజాలను
నవవధూటికి నిచ్చు ననారతంబు. 4.

ఉ॥ రాజభుజంగరావుమనరాజ్యము నందలితెల్గుభాషకున్
భోజుఁడు దీనభాషకునుబోలె నితోధికతంఘటింపఁగాఁ
బూజితులైనపండితులపుంజములం దగ గారవించి తా
భ్రాజితకీర్తియై చెలఁగ భవ్యగుణంబుల లోక మెన్నఁగన్. 5.

185. మధిర సుబ్బన్న దీక్షితకవిగారు.

వీరి జన్మగ్రామము తాళ్లపూడి. వెలనాటివైదికులు. ఆశ్వలాయన సూత్రము. ఆత్రేయగోత్రము. తండ్రికొండయ్యగారు. తల్లిసోమిదేవమ్మ. విభ వసంవత్సర మార్గశిరశుక్ల ద్వితీయజన్మదినసము, కాటవరమను గ్రామమున,

రుధిరోద్గారి సంవత్సర ఆశ్వయుజ బహుళషష్ఠి జన్మదినము. వీరికి ఆంధ్రగీర్వాణములయందు సాధారణ పాండిత్యము. ఆంధ్రగీర్వాణ వ్యాకరణములయందు సామాన్యజ్ఞానము. ఉభయభాషలయందు కవనధోరణిగలదు. శ్రీరాజా వెలుగోటిముద్దుకృష్ణయాచేంద్ర బహదర్ వారి హైనెస్సులలో నాంధ్రపండితులు. వీరురచించిన గ్రంథములు—1. సంస్కృతమున కృష్ణచరిత్రము, 2. తెలుఁగున దశావతారచరిత్ర వచనకావ్యము

శ్లో॥ వాసుదేవస్సదాపాయా దిమాం నూతనదంపతీ
వైష్ణీసప్తపదీపాద సంస్పర్శనమహోత్సుకః

సీ॥ విజయలక్ష్మీ వధూ వేంకటసత్యనా
రాయణవరులకు రమ్యయశుల
కామ్నాయసంచోదితా యుఃప్యసంతతు
లబ్జసూతియొసంగు నతులకృపను
సంతతారోగ్యంబు సారసమిత్రుండు
బలము నిచ్చుత మహాబలుఁ డనిశము
నవ్యాహతైశ్వర్య మమరాధినాథుండు
కరుణించుఁగాంతినిఁ గమలసదన

గీ॥ స్మృతియు మతిబుద్ధులను బృహస్పతి యొసంగుఁ
బ్రజ్ఞఁ బ్రతిభను శ్రీచక్రరాజనిలయ
యర్థిజనులందుఁగరుణయు నచ్యుతుండు
నిర్మలయశంబు నిత్యంబునిఖిలభర్త. 2.

ఉ॥ చెలియా! పంతముచెల్లెశంకరుఁడు నీసెజ్జంబ్రకాశింప గో
మలహస్తంబులఁదమ్ములంబొసఁగుమమ్మా యుంచుఁ బల్కాంతెలుల్

శా॥ శ్రీమంత్రిప్రెగడాన్వయాంబునిధి సత్శీతాంశుఁడున్ ధన్యుఁడున్
ధీమంతుండు భుజంగరాట్ప్రభుఁడు తద్విజ్ఞాననిష్ఠాఫలం
బీమా పెండ్లికుమార్తె హైమవతి పేరే చేయు వేవేలు సౌ
ఖ్యామోదంబుల భర్తతో భువి సుపుత్రావాప్తి వర్ధిల్లుతన్. 1.

శా॥ శ్రీమీఱంగ సమస్తలోకములఁ గుక్షిం దాల్చి రక్షించు శ్రీ
భామావల్లభుఁ డెల్లకాలమును సంపద్వైభవాయుష్యముల్
నేమంబుల్ మిగులంగఁ గూర్చి యధిక స్నేహంబు దీపింపఁ దా
నోముం గాత భువి న్వధూవరుల నత్యుత్సాహ మేపారఁగాన్. 2.

చ॥ తనసతి సర్వమంగళను దా నెడఁబాయఁగలేక యాత్మసం
హననమునందు నర్ధముగ నామెను జేకొని మించి భక్తర
క్షణ మొనరించు శంభుఁడు జగద్విదితంబుగ సర్వభద్రముల్
బొనరఁగ నిచ్చి యెల్లపుడుఁ బ్రోచుత దంపతులన్ సుఖంబునన్. 3.

మ॥ పలుకుందొయ్యలి నెయ్యమొప్ప తనసంభావించి సేవింపను
జ్జ్వలపద్మాసనమందునుండి జగముల్ సంసృష్టి నింజేయు నా
నలుమోముల్ గలసామి మేటికరుణం బాటించి ధీయుక్తులం
గలుగం జేయుత మావధూవరులకుం దత్కన్యకాత్యాగికిన్. 4.

చ॥ చటులమనీషి జంద్రుఁడును చంద్రిక వోలెఁ బ్రియానుకూలరై
చిటిపొటిబిడ్డలం గనుచుఁ జెల్వుగ హైమవతీలలామ తా
నటు హిమశైలమాదినిట నబ్ధిపరీతవసుంధరాపరి
స్ఫుటపటుకీర్తిఁ గాంచుచును పూర్ణసుఖంబులఁ గాంచుఁగావుతన్. 5.

వెంపటి రామనాథశాస్త్రిగారు.

వీరి నివాసస్థలము వెంకటగిరి. వెలనాటివైదికులు. ఆశ్వలాయన సూత్రులు. హారితసగోత్రులు తండ్రి సుబ్బాభట్టుగారు. తల్లి రామలక్ష్మిదేవి.

బడినది.) 2. అడిదము రామకవిరచించిన "ఛెఱువుమీదిపద్యముల" పై విమర్శనము, 3. అడిదము సూరకవిజీవితము. (అచ్చుపడనున్నది.)

చ॥ స్థిరతరకీర్తిలోకములఁ జేసి చిరాయువొసంగుధాతయున్
సరసవచఃప్రశక్తి నిడి సన్నుతికెక్క చరించువాణియున్
గరముప్రీతాళికోర్కు లిడఁగాఁ బరుగెత్తుకృపామతిన్ వధూ
వరులఁ జిరాయురున్నతుల వాగ్విభవాఢ్యులఁ జేయుఁగావుతన్.

చ॥ కరమనురక్తిలోకములఁ గాచి ప్రమోదమొసంగు శౌరియుం
గురుతరవైభవోన్నతులఁ గూర్చి జనంబులఁ బ్రోచులక్ష్మియుం
గరముప్రీతాళికోర్కు లిడఁగాఁ బరుగెత్తుకృపామతిన్ వధూ
వరులఁ బ్రమోదమానసులవైభవయుక్తులఁ జేయుఁగావుతన్. 3.

చ॥ తిరమగు సౌఖ్యమిచ్చి జగతీజనరక్షణ సేయుశంభుఁడున్
సుగుచిరయుక్తి భద్రములశోభిలలోకము లేలువంబయున్
గరముప్రీతాళికోర్కు లిడఁగాఁబరుగెత్తు కృపామతిన్ వధూ.
వరులను సౌఖ్యసంయుతుల భద్రనిరూఢులఁ జేయుఁగావుతన్ 4.

183. పీసపాటి వేంకటరమణయ్యగారు.

వీరి నివాసస్థలము రాజమహేంద్రవరమునకు సమీపముననున్న ముని కూడలి. వెలనాటి వైదికులు. ఆపస్తంబసూత్రము, గౌతమగోత్రము, తండ్రి సుబ్బావధానిగారు, తల్లి అచ్చమాంబ. విరోధినామ సంవత్సర చైత్రశుద్ధ సప్తమి జన్మదినము. ఆంధ్రకవిత్వమునందించుక పరిచయముగలదు. పౌరాణ భాషకూడఁ గొంతవఱకభ్యసించిరి ప్రస్తుతము కొవ్వూరుసబుమేజస్ట్రేటుగానున్న శ్రీవైజర్సు అప్పారావు పంతులుగారి ముఖ్యాశ్రితులు. వీరురచించిన గ్రంథములు—1. సావిత్రీవిజయనాటకము, 2. ప్రద్యుమ్నోపాఖ్యానము, 3 జయసేనవిజయము.

చ॥ పెనిమిటిరొమ్ముఁ ద్రొక్కి నల ప్రేయసికూరిమి యొట్టి దంచు శా
ధుని నునువాల్కి మెట్టు నలదొయ్యలి పేరిమి యొట్టి దంచు భ
ర్తను దలసంపఁజేయు చెలిరాగ మదెట్టిది యంచు నవ్వె యా
ముని దయఁ గాంచి హైమవతిచొక్కపుఁగ్రొత్తడివాఁడెలంగుతన్.

ఉ॥ పాయనియట్టియానలుఁడు భామిని శ్రీదమయంతియట్టులున్
గాయజ శ్రీరతీసతులకైవడి వాసవుఁడుంబులోమజా
తోయజనేత్ర యట్లు శశి, తొయ్యలి రోహిణి రీతి, సత్యనా
రాయణమూర్తి హైమవతి రంజిలు చుందురుగాత నెప్పుడున్.8.

ఉ॥ తీయనుమీఱ హైమవతి దీర్ఘసుమంగలి యౌనుగాత నా
రాయణమూర్తికూర్మి మెయి నాయమఁ జూచుత మేలిదంపతీ
న్యాయము వారియందున ననారతము న్నివసించుఁగాత శ్రీ
కాయజాఁబోలు నందనులఁ గాంచి సదాముద మొందుఁగావుతన్.

182. అడిదము రామారావుగారు.

వీరినివాసస్థలము విజయనగరము తాలూకా పూసపాటిరేగ. ఆఱువేల నియోగులు. ఆపస్తంబసూత్రము. వసిష్ఠగోత్రము. తండ్రి వీరరాజుగారు. తల్లి సుందరాంబ. ప్రమాదీచసంవత్సర పుష్య శుద్ధ ౧౨ స్థిరవారము జన్మదినము. వీరు 1902 సంవత్సరము ప్రవేశపరీక్షయందుఁ గృతార్థులయి కొన్ని సంవత్సరములు విజయనగరమున రిపనుహిందూ హైస్కూలులోఁ గ్రింది తరగతులకు సహోపాధ్యాయులుగానుండి యాకాలములోనే శ్రీవెలుటూరి లక్ష్మీపతిపంతులుగారియొద్దఁ గొన్ని తెలుఁగు సాహిత్యగ్రంథములు, వ్యాకరణము మొదలగునవి చదివిరి. వీరు ప్రస్తుతము శ్రీవిజయనగరము మహారాజావారికాలేజిలో హైస్కూలు తరగతులకుఁ దెలుఁగుపండితులుగా నున్నారు. వీరు రచించిన గ్రంథములు :—1. ఢిల్లీదర్బారు, (పిల్లలనిమిత్తము వ్రాయఁ

హైమవతీశ్వరుల్గడుదయం దమసౌఖ్య మొసంగి ప్రోచుతన్
హైమవతీశ్వరత్వమున నందముఁబొందు వధూవరద్వయున్. 1.

ఉ॥ పాయక తాన దిక్కనెడివారి దొసంగులు వాయునట్లుగాఁ
జేయధరాధరేశునకుఁ జిత్తమురంజిలఁ బుట్టినట్టియా
తోయజనేత్రి హైమవతి దోరపువైఖరిమీఱ సత్యనా
రాయణపాదపంకజమె యాదరువై విలసిల్లఁగాలుతన్. 2.

ఉ॥ ప్రాయము రూపు తేజమును వన్నెయు వాసియు మేలిచిన్నెలున్
సోయగమున్ సమానముగఁ జొప్పడ జట్టుజీకంబుఁ గొన్న నా
రాయణమూర్తి సర్వవిబుధావళి తద్దయు సన్నుతింప వా
లాయము ప్రేమతో విజయ లక్ష్మిని నక్కున గారవించుతన్. 3.

చ॥ ఎలమిని నింపుచెద్దయముల నెల్లజగంబులయందు నద్దము
ద్దులఁదులకించు హైమవతిఁదోడి నెలంతలు మెచ్చ సర్వమం
గళయయి తానిజేశునకు, క్ష్మాధరవర్యునకున్ మహాబుధా
వళికిని నెల్లకాలమును వారనిసంతస మీయకుండునే. 4.

ఉ॥ ఈయమ కారయంగ నితఁ డీతనికిన్ మఱి యీమెయే తగుం
గా యని చూపరు ల్వొగడఁగా నలరారు వధూవరద్వయం
బేయెడఁబండువెన్నెలయు నిందుఁడు వాక్యము దానియర్థముం
జాయయు రూపముంబలె ననారతముం బెడఁబాయకుండుతన్. 5.

మ॥ గన మొప్పారఁగ నొక్క హైమవతి తాఁ గాత్యాయనీదేవి య
య్యవరం జేయదిసాధు, హైమవతి వే యొక్కర్తు మందాకినీ
వనజాతేక్షణ యయ్యు భర్తతలపై వర్తింపదే, యార్యయై
మనశ్రీ హైమవతమ్మ యాత్మపతి ప్రేమం బొందు టబ్రంబొకో. 6.

ద్వరసౌఖ్యామృత సంగతి ప్రసవసంపత్ఫల్యసంతానముం
జిరసంతోషములొందుఁ గావుత యశశ్రీయుక్తి నెల్లప్పుడున్. 4.

ఉ॥ దీవనలందుదంపతులె దేవసతీపతు లాంధ్రభారతీ
సేవకపూరుషోత్తమవిశిష్టకవీశ్వరమంత్రివర్యమే
ధావిబుధాప్తమీసభ సుధర్మసభాసదు లెల్లఁ జూడఁగన్
దేవత లింద్రభోగములఁ దేలెడి గావుత నీసతీపతుల్. 5.

181. నారపరాజు లక్ష్మీకాంత కవిగారు.

వీ రారువేలనియోగిబ్రాహ్మణులు. ఆత్రేయసగోత్రులు. వీరినివాసస్థలము బాపట్లతాలూకాలోని యింకొల్లుగ్రామము. తండ్రి శ్రీరాములుగారు. తల్లి వెంకమాంబ. వీరి తండ్రితండ్రి యగు వేంకటామాత్యులు సప్తసంతానములఁగాంచి ప్రసిద్ధిఁజెందిన పురుషులు. అతిదాతలు. వీరు ప్రమాదీచ సంవత్సరమున జన్మించిరి. వీరికి అచ్చతెనుంగున నభిమానము మెండు. వీరు గుంటూరు టౌను హైస్కూలులో సహాయాంధ్రోపాధ్యాయులు గానున్నారు. బాల్యమున విద్యార్థిగానున్నతఱిఁ గవిజనచకోరచంద్రోదయమను నాలుగాశ్వాసముల ప్రబంధమును రచించిరిగాని వంచనాప్రమాదవశంబున నప్పు డది యొకపుస్తక విక్రేత చేతికించిక్కి సంస్కారముఁ బొందకయే ముద్రితమైనట్లును, ఇప్పుడా గ్రంథకర్తలగు వీరు దానిని చక్కఁగ సంస్కరించి తిరిగి ముద్రింపించుటకుఁ బ్రయత్నించుచున్నట్లును తెలియుచున్నది. మహాకవికాళిదాసము, ప్రతిజ్ఞావిజయము, రాఘవజననము, మున్నగు గ్రంథములను రచించిరి.

ఉ॥ శ్రీమహితప్రభావమునఁ జెల్వెసలారుచు లోకపాలనం
క్షేమదిఁగోరి యొండొరుల నెప్పుడు బాయక యుండునట్టి యా

నుద్యోగములు నొనర్చి బంటుమిల్లిలో శ్రీ సీతారామస్వామివారి దేవాలయము ప్రతిష్ఠించిన భోనగిరి సుబ్బయ్యగారు. తల్లి మహాలక్ష్మమ్మగారు. 1860 సం॥ 28 ఏప్రిల్‌కు సరియైన రౌద్ర సంవత్సర వైశాఖ శుద్ధ సప్తమి జన్మదినము. ఆంధ్రభాషా పరిచయము కలవారు. గుంటూరు జిల్లాయందు బదిసంవత్సరములు ప్రథమవిద్యా పాఠశాలా పరీక్షాధికారులు గను 8 సంవత్సరములు నూజవీటి సంస్థానమునందు తాశీల్దారు గను, ఇపుడు శ్రీరాజా పార్థసారధి అప్పారావు బహద్దరు జమీందారువారి సంస్థానంబున శతరూప్యమాస వేతనంబున నేజెంటుగ నున్నారు. వీరు రచించిన గ్రంథములు :— 1, పార్థసారథి శతకము; 2. కృష్ణవేణీ విలాస మనుపద్యగద్యాత్మిక నవల.

శా॥ శ్రీకళ్యాణగుణాకరుండు వరలక్ష్మీ లక్షితుం డాత్మభూ
శ్రీకందర్పముఖప్రజానురతి సంప్రీతిం గటాక్షించు న
స్తోకశ్రీవిజయా యురున్నతి వలదో్భాగ్యైకసౌభాగ్యవి
ద్యాకౌశల్యము లిచ్చిదంపతుల కంతఃప్రీతి వర్ధిల్లఁగన్. 1.

ఉ॥ వక్షమునందు నాస్యమున వామశరీరతలంబునందుఁ బ్ర
త్యక్షము నిల్పిరేరావల వరార్ధశరీరులఁజేయు పుండరీ
కాక్షవిధాతశంకరులయాచితలక్ష్మిఁ జిరాయురున్నతుల్
దక్షత నిచ్చి సౌఖ్యములఁ దన్పి వధూవరుల న్భరింపుతన్. 2.

ఉ॥ కూరిమిఁ బెండ్లిపేరు వినఁ గోరికలీరి కలెత్తఁబెండ్లినా
డారయ వృద్ధిఁజెంది మదివల్లిప్రసూన ఫలోత్కరంబులై
సేరుగదంపతీ వరమనీషలనైక్యముఁజేసి సౌఖ్యమిం
పారగ నిచ్చునట్లలరి వర్ధిలుత న్మనచిన్నిదంపతుల్. 3.

మ॥ అరయం బెండిలిదేశనుప్పతిలి యనోన్యానురాగాంకురం
బు రహి న్వర్ధిలి రోజవధూవరవయనూర్తి న్విజృంభించి స

మ॥ లలితౌదార్యయశోధురంధరుఁడు సంశ్లాఘ్యప్రమేయప్రచా
రుఁడు విద్యావినయప్రభుత్వగుణధుర్యుల్ పద్మనాభాత్మమం
త్రులు మంత్రిప్రెగడాన్వయప్రభువు లన్యోన్యంబు వియ్యంకులై
యలరన్ బంగరుబంగరుంగదిసిన ట్లయ్యెం బ్రమోదంబుగన్. 1.

చ॥ వినయము నాభిజాత్యము వివేకము భవ్యకళానురాగమున్.
జనసుతవర్తనంబు నతికాంతరమాప్రతిభాదిభద్రల
క్షణములు సర్వ మీనగు మొగంబులలోఁ బ్రతిబింబ మందఁ గ
న్గొన నగు నవ్వి దంపతులకూరిమికిన్ స్వరణంబు తెంచఁగన్. 2.

ఉ॥ శ్రీయు యశంబనామయమశేషశుభంబులనూనకీర్తిదీ
ర్ఘాయువులన్ వరుండు వరహైమవతీశుభదృష్టిఁ గల్గి నా
రాయణసత్కృపన్ దనరి యావధువున్ గుణచంద్రుఁగాత సు
శ్రేయముసజ్జనాభినుతశీలసమర్థత లొంది పొందుగన్. 3.

చ॥ ప్రభువును దైవముం గనినభంగి మనోహరునిన్ భజింపుమీ
శుభముఘటిల్లు హైమవతి చూడుమునీసతి మంత్రినింబలెన్
విభవముగల్గు సత్యమ భువిం గడుఁ గీరితి హెచ్చెడు న్మహా
ప్రభుత తనర్పు వచ్చు భగవత్కృపజేకురుఁ బూరుషార్థముల్.4.

180. దంటు లక్ష్మీకాంతముగారు.

వీరినివాసస్థలము గుంటూరివద్ద సిద్ధపల్లి. తెలుగాణి బ్రాహ్మణులు ఆపస్తంబసూత్రము. కౌండిల్యస గోత్రము. తండ్రి సంస్కృతాంధ్ర వేదియు గ్రామాధికారియూ నగు సుబ్బారాయఁడుగారు. పితామహుండు వదాన్యుఁడును శ్రీ రామాంజనేయాలయ ప్రతిష్ఠాతలు గ్రామాధికారులునైన దేవయ్యగారు. మాతామహుఁడు భారద్వాజస గోత్రుండును తపస్వియుదాది మన్నెగు

తినెదరుగాక! క్షీరయుత దివ్యరసంబులఁ దృప్తిదీరఁగన్
వినెదరుగాక! దీనజనవేదన సాదరయుక్త చిత్తులై. 4.

ఉ॥ చుట్టములెల్లరుం గలసి చూచుచు నుండఁగఁ గాన్కలెన్నియో
పెట్టుదు రట్టు చేయుటకు విప్రుఁడఁ గావున సాహసంబుతే
దట్టులనూరకుండఁగ నెదైనను గట్టు మొసంగ నెంచి నే
నిట్టులఁ బద్యరత్నముల నిచ్చితి నూత్నవధూవరుల్ గొనన్. 5.

179. భమిడిపల్లి సీతారామకవిగారు.

వీరు, ఉభయగోదావరీ మధ్యదేశంబున, ఆత్రేయపురగ్రామమున జన్మించిరి. కాసలనాటి బ్రాహ్మణులు. భారద్వాజ గోత్రులు, ఆపస్తంబ సూత్రులు. సుబ్బారాయకనకాంబలకుఁ దృతీయ పుత్త్రులు. జననము, 10-4-1882 సంవత్సరము. సంస్కృతాంధ్ర భాషలన్ యథోచితజ్ఞానము కలవారు. పాఠశాలలందుఁగళాశాలలందుఁ దెనుఁగునందుం దమతోడి విద్యార్థులలో నగ్రగణ్యులై యుండిరి. ఆంధ్రభాషా ప్రవీణతకు బహుమతులందుకొనిరి. కవియను నామంబునం జెన్నొందిరి. పట్టపరీక్షయం దాంధ్రభాషయందు రాజధానీ విద్యార్థులందఱిలో నగ్రగణ్యులగుటయేగాక సహపాఠకులనేకులకు గురువులయి కృతార్థులఁ జేయించిరి. సంస్కృతమునం దొకటియుఁ దెనుఁగునం డైదారును అష్టకములును, వేంకటరమణ శతకంబును, రచియించి, ఆంగ్ల పాఠగ్రంథము (Readings in Poetry) నుండి యనేకములను దెలిఁగించిరి. పంచకాఖ్యానము, ఆంధ్రభూసుర సందేశము, ఆంధ్రయశ్శోల్లాసము ప్రాంతయుద్ధము, మొదలైన చిన్నపొత్తంబులు చేసిరి. పెక్కురపైఁ బ్రశంసాపద్యములం జెప్పి మెప్పువడసిరి. అష్టావధానం బొనర్చియిష్టుల స్తోత్రంబునకుఁ బాత్రులైరి. పోస్టాఫీసు డిపార్టుమెంటులో రాజమహేంద్రవరము హెడ్డాఫీసునందుద్యోగియులు.

శ్లో॥ విభుథేశాది ప్రశస్తాస్సకలముని వరాశ్శేషముఖ్యాదిశిష్టాః
జరహితాస్సర్వదేవాః కలిరహితజనాస్తారకాస్సిద్ధయోషాః
యమితాః కన్యావరాతా కవిహితమనసా సిద్ధకార్యావిదోషా
ముదితాపీరాః ప్రకుర్వంతు రహితకఠినా మంత్రసిద్ధాప్రసిద్ధా. 7.

ఈ పయిశ్లోకములు బద్యములును. అయిదింటి ప్రతి చరణాక్షరములను జదివినయెడల, "శ్రీకరము, అయ్యప్పకవి రచితపద్యములు. విజయము" అని వచ్చునట్లు వ్రాసియుండిరి.

178. చక్రవర్తుల కృష్ణమూర్తి సిద్ధాంతిగారు.

ఉ॥ శ్రీసతిపాదసేవనముఁ జేయుచు నుండఁ బయఃపయోధి పై
భాసురలీల శేషఫణిఁబండిన శ్రీహరి సర్వమంగళా
వాసదృగంచలంబునఁ గృపామతితో శతవత్సరంబులెం
తో సిరులిచ్చి నిత్యము వధూవరులం దగ నేలుఁ గావుతన్.

శా॥ శ్రీశైల్వార్ఁగ నూత్నరేణువులలో శీతాద్రిలో శాల్మలీ
భూజంబందుఁ దృణంబులో నరలలోఁ బొల్పారు చల్పిమలో
తేజం బొక్కటియై తనర్చునెవఁ డద్దేవుండు సంప్రీతుఁడై
రోజన్ పాకడుఁగాక దంపతుల శ్రేయోభీష్టసంప్రాతయై 2.

ఉ॥ శ్రీలలరన్ సువాసినులు జేతులనారతులెత్తి పాడఁదూ
ర్యాళులు మ్రోగభూసురులరావమెసంగఁగ స్వస్తిఁజెప్ప సీ
తాలలనామణిన్ గడుముదంబునఁ బెండిలియాడురాముఁ డీ
బాలలనూత్న దంపతుల బాగుగఁ జేయుత సర్వకామమున్. 3.

చ॥ మనెదరుగాక! చుక్కలుహిమాంశుఁడు మింటఁ జరించునంతకుం
గనెదరుగాక! లెక్కరసుఖంబుగ వారఘువాధుకైవడిం

మను శ్రీ వరదుఁడు పరిపాలించుఁగాత" అనియు, ప్రథమదళముయొక్క యతిస్థానములను జదివిన యెడల "ప్రమాదీచమార్గ శీర్షబహుళ పంచమీ గురు మఖాతులాబాహుము" అనియు, రెండవదళముయొక్క ప్రథమాక్షరములు చదివిన యెడల, "వజ్రము, వైడూర్యము, గోమేధికము, పుష్యరాగము, మరకతము, మాణిక్యము, నీలము, పవడము, ముత్యము" అనియు, రెండవ దళముయొక్క యతిస్థానాక్షరములను నాలుగు చరణముల కొక్కొకటి చొప్పునఁదీసి చదివినయెడల "భమిడిపాటి అయ్యపకవి" అనియు వచ్చు నట్లు వ్రాయఁబడియున్నది.

శ్లో॥ శ్రీహేరంబగణాధి నాయక మహాశీస్సంయుత స్థైర్యసా
కర్తృప్రీత సమస్తసాధు సుగుణాతీత స్తవాక్రాంతధీః
రత్నస్థాపితరౌప్యచిత్రిత మహాపీఠస్థితార్యాదృతః
ముక్తిప్రాభవకారణః ప్రశమితాతౌకుర్వతు స్వామినా. 3.

చ॥ అవనిసమస్తజీవముల హర్షముతో సృజియించు చుండి న్యా
య్యవరపథంబునందు జయ మందుచు మోదముతోడ నెప్పు డా
ప్పుపదనమందు వాణి వరభక్తుల కిష్టము లిచ్చు చుండు నా
క విహితధాతృసత్కృపను గాంతురు విద్యల నీవధూవరుల్ 4.

చ॥ వినయము సత్యశీలవము వీర్యము విత్తము బుద్ధి శాంత మీ
రనయముఁ గూడియుండుటయు హర్షము సత్సుతవృద్ధి గాంతి నూ
చినయము సర్వకీర్తియును శ్రీహరిసత్కృపఁ బొంది సాధుచిం
తనయములై యజస్రమును ధన్యతఁ శ్రేయముఁబొంది యుండుతన్.5.

చ॥ పరమముదంబునన్ హరుఁడు పార్వతినిం గని మున్ను నిన్ గజా
ద్యరివరులన్ జయింపుటకు దగ్గితి శక్తినిఁ నాగ గౌరి దా
ముతియుచు శక్తి రైు పతికి మోదముఁ బెంచెను శీతదృష్టి నే
జయితరశక్తి సత్కృపను సౌఖ్యము యనఁ బొందుదురీవధూవరుల్ 6.

విశ్వతవైరా కళాశ్వకారణమహా కవికులాస్త్రత్వ సంకాశమేళ
జత్రిత సామ్రాజ్య వాక్రయశస్సునీ తవిచరత్రిపలోకజయవనయాత్ర
యామితసర్వ స్పృహాహ స్తభాసురమహీముఖరమిత్రస్వరాజాదితావి
లసితసత్వాశ్రితముస లక్ష్మ్యాశ్రిత మాశిరక్షత్వభాషాశనాస్త
త్సుత్యజాతిశయాధి గమ్యసుకస్వవై ణికవాదసంచయ నిత్యగురులు
మత్యనూన విలాసమాధన మారలౌక్యవివర్ధితాళి న్యాయ్యకులు పరులు
నుత్యధిష్ఠిత వీరనూతన మోదకీ ముఖరాంచితక్షితి ముఖ్యములును
శ్రితగుర్వితర సారసేవిత శిష్టతా నీకవిదుర్జయుల్ నియమములును
వరితమిత్రమ్ముగాంక వాసవవారిజాలఘుపీఠకాది దైవఘనభములు
రరితశైవతయోగ రాజితకైనిశాముదితాంచితాప్త సంపదశుభములు
దురితమారుతభేద దూరవిదూరకూ పవిశాలపాం థస్త్రవకరణములు
డురితసారస సారడోల విడుత్తమా వనసర్వ్యేడున్ రాశిఘనవితతియు
పద్మప్రియుఁడు శశిభౌముండునున్ బుధుఁడమరగురుఁడు గురుఁడడుఁ [సురగురు
రిక్కగవియుశని యుక్కెవిండర్కు సోముని నేమ రాహువింకను ధ్వ [జుడుం
పాపస్వభావంబు గోపస్వభావంబు ముష్కరభావంబు మూఢబుద్ధు
లిందుండనీ కసర్వేప్సితభావస త్యప్రచారకులయి ధరణిఁదనుపు
చును నీవధూవరులను ననుపమగుడి ముఖగడిసం శీలవిభలులుగను

గీ॥ గారవింపుచుఁ బ్రోతురుగాక వేద
శాస్త్రగీతాదిసర్వ భాషావిశేష
తమఘనం బైన నీసభాశ్రమవిలాస
లక్ష్మియశమును హెచ్చించు లలితముగను. 2.

ఈ సీసమాలిక ప్రతిపాద మందలి మొదటి యక్షరములను జదివిన యెడల " వి, వేంకటసత్యనారాయణరావును, హైమవతీ సీతావిజయ లక్ష్మ

జంత్రప్రావీణ్య సర్వప్రథితముని వరాకీర్ణ హీనప్రకోపా
గమ్యప్రస్థానవిఘ్నప్రకరకరవరశ్రీ భావుభావద్య పాతు.

ఈ శ్లోకము నాలుగు చరణములయందలి యాద్యంత్యాక్షరములు "శ్రీభుజంగరాజః పాతు" అని వచ్చునట్లు రచింపఁబడినది.

వృత్తానేకగర్భిత సీసమాలిక.

వినుత సర్వాశ్రిత ప్రణవపోషితహిత వనజాసనవర శోభనుఁడజాండు
వేంకటాశ్రమ నిగమాంక భాసకలోజ్జ్రసచతుర్భుజ మహాశక్తిహారియ
కక్షితదుర్మఖదీక్ష కశ్యపముఖమునివిరాజిత తపోధనుఁడు హరుఁడు
టంకారఘుంకార చంక్రమణవినూత్న నైకాలవిలసిత వాకృతియును
సత్యవర్తనవిదా మాత్యపోషితగజేమూత్రవికాసిత మిత్రలక్ష్మీ
త్యజనదుష్యాపసర్గ జనితశోకవార్యచతుర కార్యవిహారగౌర
నాకజనేడ్య వశీకృతభారత ముఖ్యమానవ ధర్మమోదమతులు
రాజవిలాసనష్టమనః ప్రచారిత గోత్రభిద నిరూఢిగుణవినతులు
యవరచితవిశుద్ధ బలిహితవచనసో మేష్టిసాధితవిధుఁ డిష్టకార
ణవరవిదతవద్భుహు వసనవహృదయా ధిష్టితార్జనవిభతిలకుఁడున్ వి
రాజ్యమానితబహుళ జ్యాధినాయకా కరవిశ్వసర్వ ప్రకారగురుఁడు
పుంజీష్టవరిత ప్రపంజరాత్మకమహా ముక్తియుక్తవినీతిశక్తి తతులు
నుదససంతోషవాచదయ శోవనవాతి పుస్తకదైవికాపాస్త్రిమతులు
హైరసర్వమణి సమీరిత సర్వపోష్యత్వసము జసచతురరతులు
మనువవ్వాయ స్థగురుడు విపాదశ రాసనశస్త్రిఁ డుపాసమతులు
వ్ధతకార్యపారుద్ధ రసకలభా గజనివేదితవైతి కార్యభార
తీర్థసమానవామర్ధిత విశదనేముడుజూచిన హత్రితటీజరవాస
సీర్ధితపాపవాఖార్ధ విదళనసీమగురుండ నటనెంచు ముగ్ధుఁడున్ గ
తార్థసమానవా దుర్ధనశివవతారకమంత్ర విధిరా ప్తసంగఘనుఁడు

177. భమిడపాటి అయ్యప్పశాస్త్రిగారు.

వీరు ఉభయభాషాప్రవీణావధానకవులు. కృష్ణాజిల్లా భీమవరము తాలూకా పర్ణపురము (అకునీడు) అనునది నివాసస్థానమైనను వీరి జనకులు వీరి జననమునకుఁ బూర్వము కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా సిద్ధాంతాగ్రహారమును నివాసముగా నేర్పరచుకొనిరి. వెలనాటి వైదికులు. ఆంగిరస, బార్హస్పత్య, భారద్వాజ ఋషిత్రయ ప్రవరాన్విత గార్గ్యస గోత్రము. సుప్రసిద్ధసాంగవేదాధ్యయనపారీణానుక్రమణిక మగుపైతృకము. సుప్రసిద్ధ శాస్త్రపారీణానుక్రమణిక మగుమాతృకము. తండ్రి భమిడిపాటి అయ్యప్పావధానులుగారి కుమారులును, ఉర్లాముసంస్థానముఖ్య వార్షికపార్షకులునగు సుబ్బావధానులు గారు. తల్లిమద్దూరిసర్వ భట్టాస్త్రిగారికుమార్తె యగు గౌరమాంబ. తమ్ముఁడు కామేశ్వరరావుగారు ఆఱుగురు చెల్లెండ్రు. తరుణి, మాతృకానుక్రమణికాంచితు లగు మద్దూరి అచ్యుతరామశాస్త్రిగారి కుమార్తె యగు పేరమ, తనయుఁడు, అచ్యుతరామశాస్త్రి. సర్వధారి సంవత్సర ఆషాఢ శుక్లసప్తమీ ఆదివారము. (15-7-1888)జన్మదినము. కొంతవఱకు వేదాధ్యయనముం జేసిరి. గుడివాడ తాలుకా అంగళ్లూరు(అంగలూరు)బోర్డు ఎలిమెంటరీస్కూలునందు మాస్టరుగా నున్నారు. వీరు రచించిన గ్రంథములు ; —సంస్కృతగ్రంథములు, 1. రామతారక తారకావళి, 2. హనుమద్విజయము, ఆంధ్రగ్రంథములు, 1. రామశతకము, 2. నాగేశ్వరశతకము, 3. భక్తిరసప్రధాన కీర్తన శతకము, 4. మీరాబాయి చరిత్రము, (హరికథ) 5. అనిరుద్ధ వివాహము (నాటకము) 6. ఆంధ్ర రఘువంశము, (కావ్యము) 7. అన్నదానమహిమ, (వచనము) 8. భారతమును హరికథా పంచకముగాఁ జేయు చున్నారు.

శ్లో॥ శ్రీపద్మాంతః ప్రచారార్క కుసుమ శరశాత స్థిత స్థిత్యుదారా
భుక్తిప్రాధాన్యముక్తి ప్రదవిశద ధరాధీశ ధీశక్తిబీజః

పీనోరోజాద్విరదశిరసో జానకీ మూర్ధ్ని ముక్తా
భర్త్రాన్యస్తాస్సకలశుభదాయేతయోస్సం భవంతు. 3.

శ్లో॥ ఇంద్రో రాజ్యమపారమగ్నిరనిశం తేజో యమో జీవనం
నీతిం నైఋతపస్సుతాన్పతిరపాం వాతో బలం విత్తదః
విత్తం భూతపతిర్విరాగ మసతి జ్ఞానంతు సత్యాశ్రయం
దంపత్యోః ప్రదదాత్వసౌ భుజగరాజ్యారాన్ముదా పశ్యతి. 4.

శ్లో॥ వివాహయుక్తే సబుధేతులోదయే
గ్రహేషు సౌమ్యేష్విహకేంద్ర గేషుయత్
అసౌమ్యవత్సు త్రిషడాయవత్సుయ
ద్వరస్యవధ్వాః ప్రభవేచ్ఛతత్ఫలం. 5.

శ్లో॥ ఆయుః ప్రదాగ్నేహవిషో జాషాణో
ఘృతప్రతీకో ఘృతయోని రేధి
ఘృతంచ పీత్వామధుచారుగవ్యం
పితేవపుత్రం హ్యభిరక్షితాదిమం. 6.

క॥ ఘృతముఖ ఘృతయోని హవి
ర్భృతి వై పెరుగుము గొని మధురిమసుందరగో
ఘృతమాయువు నిడు శిఖిసుతు
పితవలె నీదంపతులను బెంచఁగ వలయున్. 7.

పుష్పగుచ్ఛము.

చ॥ పరమరమారతుల్ విభవభద్రభరుల్ గవనీనధూవరుల్
పురహరశౌరదేశపురుపుణ్యపురుల్ మను భాను సూను త్రై
ధరస్థిరసారసంపద పదభ్రదయుల్ భుజగాజరాజను
స్థిరతరసారభూపతిగతి స్థితి నొందుదు రిందుఁ బొందుగన్. 8.

రామమూర్తి వేంకట కృష్ణయ్యగార్లయొద్దఁ బండితులుగానుండి సత్కాలక్షేపము చేయుచున్నవారు. పెక్కురను వేదసాహిత్య జ్యోతిషవంతులనుగాఁ జేసియుఁజేయుచున్న విద్యాగురువులు. వీరు రచించినవి, సంస్కృతగ్రంథము:—హరిస్తోత్రము, తెనుఁగు గ్రంథములు:—సీతాస్వయంవరము, రామాయణశతకము, మఱియుఁగొన్ని చిల్లరవి.

సీ॥ హైమవత్యాఖ్యచే భూమిభృత్తనయాత్వ
మిలఁ బ్రకటనఁజేసి యలరునట్లు
పత్యర్ధదేహతన్ బరసతీధర్మంబు
నిలఁ బ్రకటనఁజేసి యలరుచుండి
ధారుణిసీతాభిధానతన్ జనకుని
శివధర్మ సద్వ్రతుం జేయునటుల
విజయలక్ష్మ్యాఖ్యచే వేంకటసత్యనా
రాయణునకు ననపాయినియయి

గీ॥ భుజగభూధర దుగ్ధాబ్ధి పుణ్యజాత
హైమవతి సీతజయలక్ష్మి, రామపూత
పుత్త్రపౌత్త్రాది సౌభాగ్యముత్సమేత
యగదయగుచు నాచంద్రార్క మలరుఁగాత. 1.

గీ॥ దివ్యనందన సంస్థితిఁదేజమెసఁగి
బుధజనజ్ఞాతి సుమనః ప్రమోదమునను
ద్విజసమాక్రాంతఫలమునఁదేజరిల్లి
విబుధనగమామ మిధునంబు వెలయుఁగాత. 2.

శ్లో॥ ప్రస్తాః కైశ్యాదినజలధరాత్తాస్తతో నేత్రయుగ్మా
న్మృత్స్నశ్రీద్వంద్వాత్తనుచదరాత్కంధరా యావిరేజుః

నగుమోమునకు వింతనగని గుడ్డ
చేమముల్ప్రోవరుచు సెఱిదిద్దు పున్నెపు
పాలేఱుకల్ కెలఁకులఁ బాదివికొనఁగ

గీ॥ విభునితోడ వైవాహిక వేదిమీఁద
సొంపుగను నీదు పెంపు వర్ణింపఁగలిగెఁ
గవిజనంబుల కిట్టి భాగ్యంబుగలదె
సుమతి సీతావిజయలక్ష్మి సుగుణనిరతి ! 9

ఉ॥ నెయ్యమెసంగ మీకొసఁగు నిర్మలకాంచన రత్నరాసులం
దొయ్యలులన్ సుగంధములఁ దోరపుటూళ్లుల వంబరంబులం
దియ్యనిపండ్లతోఁటలును ధేనుగజాశ్వ రథాళి నెప్డుమీ
యయ్య భుజంగ రాణ్ణృపతి హైమవతీ ! సుమతీ ! శుభాకృతీ !

176. వీటూరి వేంకటరామ శాస్త్రిగారు.

వీరి నివాసస్థలము యలమంచిలి తాలూకాలో చేరిన కొరుప్రోలు. ఆపస్తంబసూత్రము. భారద్వాజ గోత్రము. తండ్రి నాగేశ్వర శాస్త్రి గారు. తల్లి పద్మాంబ. తెలుగాణ్య వైదికులు. భావ సంవత్సరాషాఢ శుక్ల పూర్ణిమ జన్మ దినము. వీరు యజుర్వేదమందు, ఆంధ్రగీర్వాణ సాహిత్యముల యందు, ముహూర్తజాతక సిద్ధాంతముల యందును, ఉభయకవిత్వముల యందును, ఆంధ్రగీర్వాణ పురాణశైలియందును ప్రవీణులు. ఉర్లాముసభ యందు సంపూర్ణయజుర్వేద పఠనమందు యోగ్యతాపత్రికను పొందినవారు. ప్రస్తుతము గతించిన మహారాజశ్రీ పెద్దగుమ్మలూరు ప్రొప్రయిటరు ముంగమూరు మంగయ్యపంతులుగారు గవర్నమెంటువారి యనుమతినిస్థాపించిన వేదసంస్కృత పాఠశాలయందు వినుక నుపాధ్యాయులు. ప్రకృతము గొలుగొండ తాలూకా ముస్తాదరులు ఖానాందారులునైన బ్రహ్మశ్రీ రాఘుమూడి.

రమణుఁడు స్వవశవర్తనుఁడుగా మెలఁగుటకా
రిమివిహారత్రాజితీ రమణరమణి

గీ|| పద్మనుహ్మాటి వంశపావనుని ఘనుని
సత్యనారాయణుని జనస్తుత్య గుణుని
రాణివై ప్రాణిలోకకల్యాణి వగుము
సుమతి! హైమవతీ! నుతసుగుణ నిరతి. 7.

సీ|| పాలింపఁదనయేలు ప్రజలనిక్కట్టులఁ
బారయకుండఁగ దయాపరత మెరసి
యలరించువివిధ దేశాగత బుధకోటిఁ
దద్దయువాంఛితార్థంబులొసఁగి
పోషించునర్కలిభాషాసధూమణి
నవపద్యహృద్య విద్యానిరూఢిఁ
శ్రేమించునటులేక బీదసాదులఁ దన
దేశాభిమానంబు తిరము గొలిపి

గీ|| మంత్రిప్రెగ్గడ వంశసంభవ భుజంగ
రావ్ బహద్దర్ జమీందార్ విరాజమానుఁ
డతనిసుతకు బుద్ధులుసెప్ప నవసరంబె
సుమతి సీతావిజయలక్ష్మి సుగుణనిరతి. 8.

సీ|| తులలేనిరతనాల తొడవులునెమ్మేన
నునుపగునెడల విన్ననువుమెరప
బంగరువుంబూలఁ బనిదేరుచీరకు
చ్చెలులు మీఁగాళ్లపై జీరుకాడఁ
గురులముందరనడఁకునఁ జూపునువిగ్గు

ఉ|| ఇయ్యిలలోనదంపతులకెయ్యది కల్గినఁదల్లిదండ్రులున్
నెయ్యురుగారవింతురు మనీషిజనంబు ముదంబునొందుసా
హిత్యమునొండొరుల్గని నుతింగొనవీరికి సమ్మదంబుపై
నియ్యెడఁగల్గుసభ్యకవి బృందము దీవనలిచ్చుఁగావుతన్. 3.

చ|| చెలువునిచిత్తసద్మమునఁ జేరినిజేశుని ముద్దుపల్కుచా
యలనెలవూనినాయకుని యర్ధశరీరమవై మహోన్నతిన్
వెలయుచుఁదల్లిదండ్రులకుఁ బ్రీతియొనర్పుమ యబ్జపాణిమం
జులకలహంసికాగమన శోభిని హైమవతీ శుభాకృతీ ! 4.

మ|| అగజాశంకరులర్ధిమైనొసఁగు దీర్ఘాయుర్బలంబందిస
త్యగరిష్ఠుండగునంతకుంగెలిచి నీతండ్రిన్సమస్తార్థపా
రగునింజేసిన యిష్టదైవతము మార్కండేయమౌనీంద్రుఁ డొ
ప్పుగనీకిచ్చుఁజిరాయురున్నతుల నుత్ఫుల్లాబ్జ పత్రేక్షణా ! 5.

ఉ|| అచ్చపుభక్తితోడి వినయంబు నయంబెనయన్ సతీజనం
బచ్చెరువందఁగొల్వు మనయంబిలువేల్పుల నత్తమామలం
బొచ్చెములేనికూర్మిసరి బోటులఁజూడుముపుట్టినింటిపెం
పచ్చుపడంబ్రశస్తిఁగొను హైమవతీ ! సుమతీ ! శుభాకృతీ ! 6.

సీ|| గృహకృత్యములునిర్వహింపు మింపునఁదేలి
సద్గుణశాలి పాంచాలిఁబోలి
కైసేయు ముజ్జ్వలాంగకముల రకముగాఁ
దరళాక్షిరుక్మిణీ తరుణికరణి
పతియొదైవంబను పల్కుదపాటించు
నూటిగాసీతావధూటి సాటి

కలదు. మఱియు నాంగ్లేయ భాషయందును, ఓఢ్రమునందును, వ్యావహారికోచిత పరిజ్ఞానము కలదు. పాతపెక్కలి గ్రామమునకు గ్రామాధికారి పదవియందుండు ఇనాముదారులు. వీరు రచించిన గ్రంథములు:—సీతాకల్యాణనాటకము, 2. సావిత్రీనాటకము, 3. రాజరాజేశ్వర విజయమను నామాంతరముగల శ్రీపంచమ జార్జిచక్రవర్తి హిందూదేశాగమనము, 4. జంఝామారుతపంచాశతి 5. ఈశ్వరాభ్యుదయతారావళి, 6. దీనమందారశతకము, 7. శ్రీకృష్ణశతకము, 8. కాముకీవిలాసము మొదలగునవి.

శా॥ శ్రీవాణీ గిరిజాసరోజముఖు లర్థింగొల్వఁగారుణ్యలీ
లావిర్భూతదృఢానురాగమున లోకాఘంబులం ద్రోచునా
శ్రీవిష్ణ్వంబుజ గర్భశంకరులు లక్ష్మీసుస్థిరాయుస్సుఖ
త్వావాప్తిన్ వెలయింతు రిమ్మిథునముం బ్రాంచద్విభాగన్యమున్. 1.

సీ॥ అనుకూలదాంపత్యమలవడుఁ గాతయీ
మంగళాంగికి జగన్మంగళునకు
సంతతామోదంబు సమకూరుఁ గాతయీ
సుందరీమణికి నీసుందరునకు
వితతసౌభాగ్యంబు వెలయుఁ గావుతమయీ
రామకు సుగుణాభిరామునకును
సత్సంతానాప్తి విస్తరిలు గావుతమయీ
యంబుజాక్షికి నంబుజాక్షునకును

గీ॥ సకలలోకప్రశస్తనిస్తంద్రసాంద్ర
విభవశుభలాభ విజయగభీరసార
సుగుణములు గల్గుఁ గాత భూసురులకృపను
హైమవతికి నీసత్యనారాయణునకు. 2.

గీ॥ అమరఁగళత్రయుతు బండితులార్యసమితి
వేడ్క హైమవతీసీత విజయలక్ష్మి
రమ్యవేంకట సత్యనారాయణాఖ్య
వరుస నాశీర్వదింపంగఁ బ్రబలుగాత. 4.

సీ॥ వివిధశాస్త్రపురాణ విజ్ఞానులొకవంక
నొకవంక వేదపాఠకచయంబు
సకలతత్త్వరహస్య సంవేదులొకవంక
నొకవంక సత్ప్రబంధకవితతియు
ప్రకటగీతాశాస్త్ర పరిచితులొకవంక
నొకవంక వందిగాయక జనంబు
ప్రథితబాంధవమిత్రవర్గంబు లొకవంక
నొకవంక ముదుసలిముత్తవిదగణము

గీ॥ చెలఁగి యొకమొగి నాశీర్వదింపఁ దనరి
వేడ్క హైమవతీ సీతవిజయలక్ష్మి
ప్రథితవేంకట సత్యనారాయణమిథు
నంబులక్ష్మీహరులఁబోలి డంబుమీఱి. 5.

175. యగళ్లజానకీ రామయ్యగారు.

వీరి నివాసస్థలము గంజాముమండలమునందలి పాతటెక్కలిగ్రామము. ఆంధ్రకళింగులు. మౌద్గల్యస గోత్రము. తండ్రిబలరామయ్యగారు. తల్లిమహాలక్ష్మమ్మ. శ్రీముఖనామసంవత్సర శ్రావణబహుళద్వాదశి (1873 సంవత్సరము ఆగస్టు 19 తేది) జన్మదినము. ఆంధ్రగీర్వాణములయందును వ్యాకరణవిశిష్టమగు నాంధ్రసాహిత్యమునందును, అచ్చాంధ్ర, మిశ్ర, కవిత్వములయందును, ప్రవేశముగల భాషయం దష్టావధానముచేయుట యందును, ప్రవీణత

తాధుర్ీణులు. కవితావిష్యకకల్పలతాద్యనేక పారితోషికగృహీతలు. వీరు ప్రస్తుతము తాళ్లరేవుబోర్డు పాఠశాలాప్రధానోపాధ్యాయులు. వీరు రచించి నవి:—పద్యగర్భిత ముకుందశతకము. కొన్నిపాఠశాలా పఠనీయాంధ్రగ్రంథములు, మఱికొన్ని చాటుధారలు.

ఉ॥ శ్రీమహితుండు మంత్రికులశేఖరుఁడార్యుఁడు శ్రీభుజంగరా
డ్ధీమణిముద్దుకూఁతురు సుధీనిధిరాజిత సుందరాంగియా
హైమవతీ వధూమణికి నార్యయు, వాణియు, నాదిలక్ష్మియుం
శ్రీశుడినాయువున్ సకలవిద్యలుసంపదలిచ్చిప్రోవుతన్. 1.

గీ॥ ప్రథితవేంకటసత్యనారాయణాఖ్యుఁ
డవి, మనసిజార్య, ఘన, శ్రీ, రవులధైర్య
రూప, మతి, దాన, విభవసద్రుమలమించి
తనరుఁగావుత నాచంద్రతారకముగ. 2.

క॥ ప్రోవుతననయంబునుభువ
నావనశీలుండు శౌరిహైమవతీసీ
తావిజయలక్ష్మి సిరులన్
దైవారుగుణాఢ్యు సత్యనారాయణునిన్. 3.

సీ॥ ఈవధూవరులువాణీ విధాతలఁబోలి
కళలనాయుర్వృద్ధి వెలయుఁగాత
ఈసతీపతులు శచీంద్రులఁబోలిసు
పుత్త్రవైభవములఁ బొరయుఁగాత
ఈదంపతులుపార్వతీశానులనుబోలి
పతిభక్తిసతిరక్తిఁబడయుఁగాత
ఈయాలుమగలెప్డుఛాయారవులఁబోలి
పతిచేరికనుగాంతి వఱలుఁగాత

శు. ప్రభవసంవత్సర జ్యేష్ఠశుద్ధ చతుర్దశ్యనూరాధనక్షత్రాన్వితజన్మదినము. వీరు జ్యోతిషాంధ్రములయందు సమర్థులు. వీరు రాయవేలూరు వూర్హీస్ కలేజియందుఁ బ్రధానాంధ్రోపాధ్యాయులు. వీరు రచించిన యాంధ్రగ్రంథములు:—1. జ్యోతిషకల్పద్రుమము. 2. శ్రీసిద్ధేశ్వరీయము. 3. కాణిపాకపురీమాహాత్మ్యము. 4. ఖాదిరిపురీమాహాత్మ్యము. (ఇవి పద్యకావ్యములు) 1. చంద్రరేఖ, 2. చంద్రసేనవిజయము, 3. మలయమారుత, 4. మరుద్వతి, 5. శాంతమతి, 6. మదనవతి, (ఇవిగద్యకావ్యములు) 1. మిత్రరంజని, (గానయుక్తమగు నవీననాటకము.)

ఉ త్ప ల మా లి క .

శ్రీయువతీమణింబొదలు ప్రేమనురోమణి యందునందముం
బాయక చూచుకొమ్మను నుపాయమునందన యంకపీఠికిం
దీయఁగఁజూచిశేనగవుతీరుమోగంబుఁ దురుంగలింపనా
రా ! యనురాగమంమను గరంబుప్రియంబునమే ంమాడశా
త్రీయముదంబుచిత్తమునఁదేలఁగ మెచ్చుచతుర్భుజాండుధ
ద్రాయతకీర్తిమూర్తివర హైమవతీ జయలక్ష్మిసత్యనా
రాయణరావులందయను బ్రాభవకీర్తిప్రశస్తివిద్యదీ
ర్ఘాయువుభోగభాగ్యములఁ బ్రాకటపుత్రసమృద్ధిధైర్యమున్.
ధీయునొసంగుఁగాత జగతింగృతకృత్యులఁ జేసియొప్పారున్. 1.

174. ముడుంబ దొడ్డయాచార్యులుగారు.

వీర నివాసస్థలము తాళ్లరేవు కేశవపుర అగ్రహారము. శ్రీవైష్ణవ బ్రాహ్మణులు. ఆశ్వలాయనసూత్రము. శ్రీవత్ససగోత్రము. నరసింహాచార్యులుగారికి ఔరసులు. శేషాచార్యులుగారికి దత్తులు. తల్లి వెంకటాంబ. క్రోధనసంవత్సర శ్రావణబహుళ త్రయోదశీజన్మదినము. ఉభయభాషా పరిజ్ఞానులు. ఆంధ్రకవి

కృతార్థు లయినవారు కలరు. వీరు బొబ్బిలిసంస్థానపండితులగు బ్రహ్మశ్రీ సుసర్లసీతారామశాస్త్రుల వారియొద్ద న్యాయవేదాంతములఁ జదివినవారు. పర్లాకిమిడిరాజకీయాంగ్లేయ పాఠశాలలో సంస్కృత ప్రధానోపాధ్యాయులుగాఁజాలకాలముండి ప్రస్తుతము సంస్థానపండితులుగానున్నవారు. వీరురచించిన గ్రంథములు:—సంస్కృతగ్రంథములు:—1. మధుకైశ్వరీయనాటకము, 2. ద్వైతాద్వైత సారాదర్శము, 3. శ్రీశంకరాశయా ఽఽదర్శమను భగవద్గీతాటిప్పణము, 4 కన్యావివాహవయః కాలనిర్ణయము, 5. సంక్రాన్తిపుణ్యకాలవివేచనము. తెనుఁగు గ్రంథములు:—1. ఆంధ్రమహాభారత విమర్శము, 2. భగవద్గీతార్థవిచారము, 3. స్త్రీపునర్వివాహవిధిజిజ్ఞాస. 4. స్త్రీపునర్వివాహఖండనము.

శ్లో॥ అర్ధాంగీకృతదంపతిత్వవిభవావత్యంత రాగాన్వితౌ
సంశ్లిష్టామనసానకేవల మహోతన్వాపియావాదిమౌ
నామ్నాచాపిగుణేనలోక విదితౌ దేవౌశివౌదంపతీ
దంపత్యోర్వరము యోస్సదాపితను తామవ్యాహతంమంగళం 1.

శ్లో॥ పాణౌగృహీతేయు ముదారభావా
వధూర్గృహీత్రాసహ మోదతాంచిరం
ముఖేగృహీతోరసివాగ్గృహీతా
తనౌగృహీతేవచ సర్వమంగళా. 2.

173. అలూరు వాసుదేవయ్యగారు

వీరి వాసస్థానము చంద్రగిరితాలూకా పాకాలపేట. ఈపాకాలపేటకుఁబశ్చిమదిశగ నేఁడుమైళ్లదూరంబునను గార్గేయాశ్రమంబునకు నీశాన్యభాగంబుగనుండు పొల్కలయను గ్రామము జన్మస్థానము. వీరుములికినాటి వైదికులు. ఆపస్తంబసూత్రము. కాశ్యపగోత్రము. తండ్రిరామకృష్ణదైవజ్ఞులు. తల్లికృష్ణాం

శ్లో॥ నారాయణో వేంకటసత్య పూర్వో
వరశ్చనధ్వా సహ హైమవత్యా
ఆరోగ్యయుక్తం మహితంచదీర్ఘ
మాయుష్యమాప్నోతు సుతాంశ్చ సుష్ఠాన్. 2.

శ్లో॥ వధూవరౌ హైమవతీచ దేవీ
నారాయణో వేంకటసత్యపూర్వః
సదాశచీంద్రావివ నిత్యభోగ
యుక్తావుదాస్తాం మహనీయ వేషా. 3.

శ్లో॥ శ్రీమద్ధైమవతీచ వేంకటపతి శ్రీసత్యనారాయణ
శ్శోభాశ్రీరతిమన్మథావివమహా సారూప్య సంపద్యుతౌ
ప్రీత్యుత్కర్ష సమన్వితౌచ సతతం శ్రీరోహిణీందూయథా
రాజంతౌరమయాయుతో వరదరాణ్మన్నాయకో రక్షతు 4.

శ్లో॥ కరిగిరినాథో దేవః కమలాజానిః కృపాపయోరాశిః
కలయతుకుశలం నవయోర్వరవధ్వో రేనయోస్సుభూషితయోః.

శ్లో॥ శ్రీకవితార్కికసింహ శ్రీవేంకట వరదచక్రవర్త్యార్యైః
అకరోదాశీర్వాద శ్లోకాత్మక పంచరత్న మిదమగ్ర్యం. 6.

172. పాగనంది రామశాస్త్రిగారు.

వీరినివాసస్థలము పర్లాకిమిడి రాజధాని. వీరుకాసలనాటి వైదికులు. ఆశ్వలాయన సూత్రము. కాశ్యపగోత్రము. తండ్రి ముఖలింగేశ్వరుఁడు గారు. తల్లి రామలక్ష్మమ్మ. పరీధావి సంవత్సర శ్రావణ శుక్ల నవమి జన్మదినము. వీరు ఆంధ్రగీర్వాణములయందుమధ్యమవ్యాకరణ సమ్మితమగు సాహిత్యము కవిత్వమందును ప్రశస్తికలవారు. వీరియొద్దఁ బెక్కండ్రు ఛాత్రులు

శ్రీనివాస రాఘవాచార్యులవారు. వీరి తండ్రిగారు, వీరిరువురును జీవించియుండడమువలన నిద్దఱి నామధేయములును వ్రాయడమయినది. తల్లి శ్రీనివాసమ్మ. శ్రీతిరుమలై నల్లాన్ శ్రీవైష్ణవ చక్రవర్తి కవితార్కిక సింహస్వామి వారి వంశము శ్రీముఖసంవత్సర మిధునశుక్ల దశమి జన్మదినము. ఆంధ్రగీర్వాణములయందు, ఉభయ విశిష్టవ్యాకరణముల యందును, సంస్కృత కవిత్వమునందును ప్రవీణులు. తిరుపతి సంస్కృత విద్యాకల్పవల్లీ పాఠశాలయందలి శ్రీనివాస తాతాచార్యులవారు, వైయాకరణ శ్రీనివాసాచార్యులవారు, కాళహస్తి సంస్థానాస్థాన పండితులగు లక్ష్మీనరసింహశాస్త్రులవారు వీరికి విద్యాగురువులు. వీరి పూర్వీకులు నైజాం యిలాకా జడప్రోలు సంస్థానం రాజగురువులును, ఆస్థాన పండితులును, కార్వేటినగరం సంస్థానాస్థానపండితులును, వీరిపితామహులును దండ్రిగారును, మహారాజ రాజశ్రీ బ్రహ్మశ్రీ వడ్లమన్నాటి వేంకటాచలము పంతులవారియొద్ద నాస్థానపండితులు. వీరు 22 సంవత్సరములనుండి కాంచీపురము మిషన్ హైస్కూలునందలి సంస్కృతపండితులు. వీరు రచించిన గ్రంథములు:—సంస్కృతమున, 1. శ్రీవేణుగోపాల శతకము, 2. వరదరాజసప్తతి, 3. భాగవత దశమస్కంద సంగ్రహముగు శ్రీకృష్ణమంగళము, 4. యతిరాజస్తవము, 5. శ్రీరామానుజులవారి చరిత్రసంగ్రహము, ఆర్యావృత్తాత్మకము, 6. దశావతార స్తోత్రము, 7. కల్యాణవేంకటేశ సుప్రభాతము, 8. పద్మావతీ పంచరత్నము, 9. యథోక్తకారిస్వామి సుప్రభాతము, 10. వేదాంత దేశికులవారి సుప్రభాతము, మొదలగునవి. ఆంధ్రమున, పద్మావతీ పరిణయము, వచనము, కాంచీపురాణము వచనము. జగన్నాథ మాహాత్మ్యము మొదలగునవి.

శ్లో॥ సౌవర్ణేతి మనోరమే మణిమయే కల్యాణసన్మండపే
సర్వత్ర ప్రతిబింబితాంజనశిలాం పాణౌ గృహీతుం ముహుః
సంయుస్యన్నపి నత్వశోజనక రాజ్ఞీద్రిశ్యమానాంకతే
గృహ్ణాత్యాశరధి స్సదాసతుముదా దోర్దండవల్లీసాతవా. 1.

పూడిసంస్థానమునందె యాశ్రితులైయుండి తదాస్థానకవియై తత్సంస్థానాధిప తులగు శ్రీరాజాయినుగంటి బుచ్చితమ్మయ్య, చిన్నరాజు నృపాలురయాజ్ఞా నుసారముగా నీక్రింది యాంధ్రగ్రంథములను రచియించియున్నారు. మఱియు వర్తమాన ప్రభువులగు శ్రీరాజా యినుగంటి వేంకట రాజగోపాల సూర్యా రావుబహద్దరు వారి యాజ్ఞానుసారముగా మఱికొన్ని గ్రంథములను రచియిం చుచున్నారు. వీరు రచించిన గ్రంథములు:—1. విశ్వగుణాదర్శనము, (వచ నము, వేంకటాధ్వరికవి గ్రంథమునకుఁదెలుఁగు) 2. ఋతుసంహారము, (కాళి దాస ప్రణీతగ్రంథమునకుఁదెలుఁగు) 3. శ్రుతికంఠోపాఖ్యానము, (స్వకపో లకల్పితము) 4. రతిమన్మథనాటకము, (పండిత జగన్నాథకవి గ్రంథమునకుఁ దెలుఁగు) 5. కాదంబరినాటకము, (బాణకవికాదంబరి నుండి తెలుఁగు) 6. మఱికొన్ని చిల్లరలు, జార్జిపట్టాభిషేక వర్ణనాదులు.

ఉ|| ఒండొరులందుఁ గూర్మియును నోర్పును నేర్పునుదాసదాసికా
మండలి పైదయారసము మానితసంతతి సౌఖ్యమున్ సిరుల్
పండితబంధుమిత్ర గురుభక్తిచిరాయురరోగతల్ ముకుం
దుండిడుఁగాత మీకెపుడు నూత్నవధూవరులార! కూరిమిన్. 1.

చ|| వదనమునందుదర్షస్థలిని వామశరీరమునందమందమా
ముదమున వాగ్రమాంబికలఁ బూనిపరస్పరరాగమెంతయున్
విదితముసేయు పద్మభవవిష్ణుమహేశులహీనసర్వసం
పదలిడిమీకు నొండొరులపైనను రాగముఁగూర్చి ప్రోచుతన్. 2.

171. కవితార్కిక సింహావేంకట వరదాచార్యులుగారు.

వీరి నివాసస్థలము కాంచీపురము. శ్రీవైష్ణవ వడగల ఆచార్యపురు షులు. శ్రీవత్సగోత్రము. ఆపస్తంబసూత్రము. యజుశ్శాఖాధ్యాయులు. వీరి పితామహులు వెంకట రాఘవాచార్యులవారు. వీరి జ్యేష్ఠభార్యా కుమారులు

సీ|| ఏవధూవరులను సేవించువారికి
తోరణంబుల మదవారణములు
నేవధూవరులను భావించువారికి
మందురావళినశ్వ మండలములు
నేవధూవరులను నేవేళల భజించు
వారిగేహముల సౌభాగ్యతతులు
నేవధూవరులను నెలమితోఁ బూజించు
వారికి సద్యశోవైభవములు

గీ|| నెసఁగున పార్వతీ పరమేశ్వరులగు
శ్రీకరపురాణ దంపతులేక కృపను
భాగ్యభోగ్యమ్ములాయు రారోగ్యములును
నొసఁగి యీదంపతులఁ బ్రోచుచుండ్రుగాత. 2.

చ|| శ్రీయుతయౌట హైమవతి సీతయు లక్ష్మియనన్ దదీయశో
భాయుతనామధేయయగు బాలిక బెండిలి యాడె సత్యనా
రాయణరావుగావునఁ జిరాయువులై తగునీవధూవరుల్
స్వీయశుభావ్యయేశులిడు శ్రీలువహించి సుఖింత్రుగావుతన్. 3.

170. సత్యవోలు కామేశ్వరరావుగారు.

వీరి జన్మస్థలము (ఉప్పాడ) కొత్తపల్లి. నివాసస్థలము కిర్లంపూడి. ఆర్వేలనియోగులు. ఆపస్తంబసూత్రులు. భారద్వాజస గోత్రులు. రామాంబా వేంకటరాయుల పుత్త్రులు. సంగీతసాహిత్య లలితకవితాధురంధరులగు సోమసుందరకవిగారి తమ్ములు. వేంకమాంబాలచ్చిరాజులకు దత్తులు. రుక్మిణీపరిణయాదిగ్రంథకర్తలై ప్రసిద్ధిఁజెందిన భగవత్కవిగారి వంశజులు. రక్తాక్షి సంవత్సర చైత్రబహుళైకాదశి జన్మదినము. వీరు మొదటినుండియు శ్రీకిర్లమ

డినది. (అచ్చుపడలేదు) 6. సంస్కృతకాదంబరి నాంధ్రీకరించి వ్రాయఁబడినవచన కావ్యము. (అచ్చుపడలేదు) 7. మంచికుందోపాఖ్యానము, హరికథ. (అచ్చుపడినది) 8. శ్రీనరలక్ష్మీ శతకము. (అచ్చుపడినది) 9. కుమార శతకము. (అచ్చుపడినది) 10. చమత్కార రత్నావళి. లోకోక్తిముక్తావళి యనెడు గ్రంథము. పద్యకావ్యము. (అచ్చుపడుటలోనున్నది) 11. సూక్తిముక్తావళిని తెనిఁగించి వ్రాసిన పద్యకావ్యము. నీతి బోధకము. (అచ్చుపడుచున్నది) 12. శ్రీసర్వమంగళాశతకము, 13. శ్రీరాజశేఖర శతకము మొదలుగాఁగలవి, (అచ్చుపడలేదు.) వీరి పూర్వులనివాసస్థలము జన్నాడ. సరసాంధ్రగీర్వాణకవితాచాతురీధురీణులై జగత్ప్రసిద్ధినిగొన్న శ్రీసత్యవోలు భగవత్కవిగారు. వీరికూటస్థులు, వీరి వంశజులు, కిర్లమపూడి. మంగితుర్తి, చదలవాడ, కొత్తపల్లి గ్రామములలో నివాసస్థులుగానున్నవారు. కిర్లమపూడి సంస్థానకవీంద్రులగు సత్యవోలు కామేశ్వరరావుగారు వీరికి సహోదరులు. వీరలిరువురునించుమించుగా నాంధ్రకవితా పాండిత్యంబున సమానులై యున్నవారు.

సీ॥ జానకీకరసార సద్వయి నెయ్యవి
పద్మరాగంబులభాతినలర
రఘురాముశిరముపైఁ రంజిల్లుచెయ్యవి
కుందబృందములన నందమొంద
ఘనుఁడైనశ్రీరాము తనుకాంతియుతములై
యేయవినీలాల ఛాయ నెసఁగెఁ
గళ్యాణమణివేది గ్రాలుచు నెయ్యవి
నవరత్నముల రంగునంజెలంగె

గీ॥ నట్టిశ్రీరామ వైవాహికాంచితంబు
లైనతలఁబ్రాలముత్తెముల్ మానితులయి
వెలయునీదంపతులకు సున్నత్తికలన
నొసఁగి శుభదాయకము లౌచు నెసఁగుఁగాత. 1.

గీ॥ హైమవతి శర్వాణిరూప నాట్యకోవి (=నాట్యవతి)
హైమవతిగతివనిఁ దనంబాదరించి (=కరకచిట్టు)
హైమవతియనమాయింట నవతరించి
సత్యనారాయణుని బొందుసలిపెననఘ ! 3.

వ॥ వనజహితాన్వయ నాయమను పార్థివోత్తమశశాంకుఁడైనతా
మునికడగంట చూడ్కి సతతమున్ ధనధాన్యసమృద్ధిఁ జెందినూ
తనులగు దంపతుల్విరువురుఁ బావిరువురుఁబోలె వెలంగి పుత్రులం
గనిచిరకాలజీవులయి గారవమొందఁదలంతు మిత్రమా ! 4.

169. సత్యవోలు సోమసుందరరావుగారు.

వీరి నివాసస్థలము పీఠికాపురసంస్థానములోని యండ్రపాడకొత్తపల్లి. ఆపస్తంబసూత్రము. భారద్వాజగోత్రము. ఆర్వేలనియోగి బ్రాహ్మణులు. తండ్రిగారిపేరు వేంకట్రాయుడుగారు. తాతగారిపేరు సోమరాజుగారు. తల్లిగారిపేరు రామాంబ. పరీధావి నామసంవత్సర కార్తిక శుద్ధవిదియ వీరి జననదినము. వీరు సంస్కృతాంధ్ర సాహిత్యవంతులు. సరసాంధ్రకవితాచతురులు. గానవిద్యావిశారదులు. వీణావాదనప్రవీణులు. వీరిదివరలో చాలకాలము శ్రీరాజా రావు వెంకట జగ్గారాయనింగారి యాస్థానకవులుగా నున్నవారు. వీరిచేత నిదివఱకు రచియింపఁబడిన యాంధ్రకావ్యములు :—శ్రీవామననాటకము, (అచ్చుపడినది.) 2. శ్రీరుక్మిణీపరిణయనాటకము (అచ్చుపడలేదు) 3. మాహేంద్రనాటకము (అచ్చుపడలేదు) 4. కలియుగకృతయుగవర్ణనాంశములతో నిండియుండు శ్రీజగదంబానారద ప్రసంగమనెడు గ్రంథము. దీనిని శ్రీరాజా కొచ్చర్లకోట వెంకటరామకృష్ణారావుగారచ్చుచేయించి ప్రకటించిరి. 5. శ్రీజయదేవునిచే రచియింపఁబడిన గీతగోవింద కావ్యమునాంధ్రీకరించి రాధామాధవ విలాసమను పేరఁ బద్యకావ్యముగా విరచింపఁబ

సంగ్రహము, అను పేర మనుచరిత్రకథ పద్యకావ్యము, 3 ఆంధ్రకవి కుసుమ మాలిక, అను పేర నాంధ్ర కవులచారిత్రమును నాటవెలది పద్యములను, సాహిత్యమునందేకాక సంగీతమునందును వీరికి పరిచయముకలదు. హరికథలను చెప్పుటయందుఁగూడఁ బ్రవీణులు. పద్యకవిత్వమేగాక పదకవిత్వమును చెప్పుటయందును నేర్పరులు. ఇంకను, ఆనందసాగరము, రామాయణసారము, విద్వద్దర్పణము, అను మూఁడు గ్రంథములను వచనరూపమున వ్రాయుచున్నారు.

ఆ॥ ఒడలనొక్కయింతి జడలనొక్క స్రవంతిఁ
గలిగి కేలజింకఁ దలను జింక
దాల్పఁదాల్చువాఁడు దగరల యొకిమీఁకు
మనుచుఁగాక యాలుమగలవీఁక 1.

చ॥ పలుకుపెలందికిన్ గరిమపాటిలఁజేసిన పండితాళియం
దలఘుఁడవీవటంచు నెదనారసి దానికి మాఱుమేలుగా
నలునభవత్తనూజవదనంబునఁ బంచిన వేడుక న్సుమం
గలిగఁజిరాయువుం బడయఁగాఁగలదంచు రచించెమిత్రమా! 2.

సీ॥ నింగికంగవ్రగాలు నిగరంపుఁబెనుజాలు
నాలుగావడి నెత్తినాఁచెననుచు
జగములకును దుంటయగురక్కసుని యింట
నడఁకువ దాస్యంబునడపెననుచుఁ
గయిఁబునుక వహించి మెయిఁజేలువధరించి
గిత్తనెక్కి బికిర మెత్తెననుచు
తిరుదంబువిడనాడి చీరంబు దిగనాడి
క్రీడితోఁ పనిఁజేసి యోడెననుచు

168. కోకా శ్రీరామారావు నాయఁడుగారు.

వీరు ఆదివెలమకులజులు. పైలురుగోత్రులు. వేంకటాచలపతిరాయ పౌత్రులు. పండితాళ్వారు రాయనివారికిని తాయారాంబికకును బుత్త్రులు. అంగీరసనామ సంవత్సర చైత్రశుద్ధ నవమినాడు మచిలీపురము (బందరు) నజన్మించిరి. ఆదినము శ్రీరామనవమి యగుటను వీరికి శ్రీరామారావను నామకరణము చేసిరి వీరుబందరు హైస్కూలులో విద్యాభ్యాసమొనర్చిరి. మెట్రిక్యులేషను క్లాసులోఁ జదువుచున్న తరి హృద్రోగ బాధితులయి చదువుటమానవలసివచ్చినది. పిమ్మటవాంధ్ర భాషయం దభిరుచిగల వారగుటచేఁ బ్రాచీనకవి గ్రంథంబులును, లక్షణగ్రంథంబులును జదువనారంభించిరి. స్వయంకృషివలననే విద్యాభ్యాసమునొనర్చిరి. 1892సం॥ మెట్రిక్యులేషను తెలుఁగుటెక్ష్టువిషయమయిన ప్రశ్నోత్తరములను వ్రాసిముద్రించిరి. ఆదినములలో బందరు నాటక సమాజములయందు వచననాటకములే ప్రదర్శింపఁబడుచుండుటచే హరిశ్చంద్రోపాఖ్యానము, కీచకవధ, దశరథనిర్యాణము మున్నగు నాటకములను వచనరూపమున వ్రాసియుండిరి. 1894 సంవత్సరము ఆగష్టునెలలో వైవాహికకార్యంబులు ముగిసినపిదప కారణాంతరమున 1896సంవత్సరము ఏప్రియలునెలలో బందరుపురమును విడిచి రాజమహేంద్రవరమున కరిగి యందలి సబ్ కలెక్టరాఫీసులో కాపీస్టుగను, క్లర్కుగను, కొంతకాలము పనిచేసిరి. ఆదినములలో గోదావరి డిస్ట్రిక్టుబోర్డునకు వైస్ప్రెసిడెంటుగా నుండిన మ॥ గంజాము వేంకటరత్నము పంతులుగారి ప్రోత్సాహమువలన 1897 సం॥ ఏప్రియలునెలలో కాకినాడకుజని, యందలి లోకల్ ఫండు ఇంజనీయరాఫీసులో క్లర్కుగాఁ బనిసేయుచు, మనంబునం బెనంగొనిన ప్రబంధరచనాభిలాషచేత నుద్యోగమును విసర్జించి, 1902 సం॥ మున తిరిగి బందరు ప్రవేశించిరి. కుటుంబసంరక్షణార్థమయిన చిక్కులచే కృష్ణాజిల్లాకోర్టులో కాపీస్టుగా మరలఁ బ్రవేశించిరి. వీరిచే రచియింపఁబడిన గ్రంథములు:—1. ఆదిమచక్రవర్తియము అనుపేర హరిశ్చంద్రకథ, అయిదాశ్వాసముల ప్రబంధము, 2. కథా

సీ|| మంగళప్రదమైన సంగీతవాద్యాది
విభవంబులొక వంక వెలయుఁగాక!
సన్మిత్రబంధువాద సహితాభినందన
ప్రకరంబులొక చాయఁ బ్రబలుఁగాక!
భక్తప్రమోద సంభావితాశీర్వాద
తతియొక క్రేవ విస్తరిలుఁగాక!
అన్నతృప్త ప్రజాభ్యున్నత స్తుతియతి
హితముగా నొకచెంత నెసఁగుఁగాక!

గీ|| పరిమళద్రవ్యగంధముల్ పర్వుఁగాక!
నీశ్వరాశీర్వచనములు హెచ్చుఁగాక!
హైమవతి రాజపుత్రికల్యాణ మెసఁగు
భాసురాహ్లాదకర శుభవాసరమున. 3.

ఉ|| ఆయతలీలదంపతులైయి సొబగొందుచునున్న సత్యనా
రాయణరావు హైమవతి రాజితకీర్తి ధరాతలంబునం
బాయని ప్రేమతోడ భగవంతుని భక్తిని గొల్చి పుత్రపౌ
త్రాయురరోగతాసుఖములన్వహమొంది సుఖింతురు గావుతన్. 4.

ఉత్సాహము.

పరుఁడు క్రీస్తుకృపను మిమ్ము భవ్యదివ్యదీప్తితో
పరమమార్గమందు నడిపి సర్వశుభము లొసఁగుచున్
నిరతరక్షణంబుఁగూర్చి నిండుకూర్మి వెలయ భా
సురసుఖంబు తెఱఁగఁజేసి శోభ పెంపుఁజేయుతన్. 5

167: బాబుజాన్ చౌదరిగారు.

వీరి పూర్వికులనేక సంవత్సరముల క్రిందట వంగదేశములోని యొక భాగమునుండి గంజాము జిల్లాలోచేరిన శ్రీపర్లాకిమిడి రాజావారి యాస్థానమున మిరాశిదారులుగనుండి కరణీకము జేయుచుండిరి. వారు జనపరిగణనమున గౌడబ్రాహ్మణులని తెలియఁబడుచున్నారు. వీరి ప్రపితామహులు గంగాధర చౌదరిగారు భారద్వాజగోత్రేయులు, కాత్యాయని సూత్రము. వీరివంశములో రెవరెండు పురుషోత్తమ చౌదరిగారను వీరి చినతాతగారు 1833 సంవత్సరము కటకమునందు క్రీస్తుమతమవలంబించిరి. తండ్రిగారయిన గోపినాథ చౌదరిగారు 1878 సం॥ యజ్ఞోపవీతము త్రెంచి కటకపురియందే క్రీస్తుమతావలంబకులయిరి. జాన్ చౌదరిగారు 1876 సం॥ మే 25 తేది ధాతసం॥ చైత్ర బ ౧౧ నాఁడు జనన మొందిరి. మాతృభాష ఉరియా. క్రీస్తుసేవకులు. చౌదరుగారు తెనుఁగుదేశములో మన్యందున నీభాషాకృషిచేసి కొనుచున్నారు. రవిపత్రికకు ఉపసంపాదకులు. గౌరవార్థము భారత రాజన్యులకు క్రీస్తును వార్త బంపుకార్యము నిర్వర్తింపుచు వారితో నుత్తరప్రత్యుత్తరములు సలుపుచుందురు. చిన్నమిరాసీదారులు.

చ॥ విమల వివాహబంధమున విశ్వములోపలనొప్పిగొప్పసౌ
ఖ్యములను బొందుచుంట యొకగౌరవకార్యముగాన దేవుఁడీ
క్రమమును సృష్టినిల్పెఁగనుకన్ జనులెల్లరు వృద్ధిఁబొందను
త్తమమగు నీతిరీతి యిది తద్దయు మంగళమార్గమయ్యెడున్. 1.

చ॥ ప్రమదమనోజ్ఞశోభిత వివాహమొనర్చ భుజంగరాడ్వరుం
డమితమహోత్సవంబు వహియందగు పెద్దలకోర్కె మీఱఁగన్
సమయము వేచి వేఁడుకదు సంభ్రమ మొప్పఁగమార్తకున్ శుభం
బమరిన బంధువర్గహితమై చెలువొందఁ సమాదరంబునన్. 2.

గీ|| వేయుమాటలిఁకేటికి వినుమి పుత్రి
కావివాహోత్సవమున భాషావనితయు
ధన్యయాయెఁగదయ్య నీపుణ్యమునను
సరసకవిగేయ! రాజాభుజంగరాయ! 3.

క|| ఘనరిచ్యాక పరిణయమో
యనఁదనరుంగాత విబుధులరఁగ నేలూ
రున శ్రీవేంకటనారా
యణ హైమవతీ వివాహమతి వర్ధితమై. 4.

సీ|| బాలదంపతులిలబహుచిరజీవులై
తంచుఁగోవిదులు దీవించుచుండ
బాలదంపతులకు బహుమానములనిడి
బంధుమిత్రులు ప్రీతిఁబరగుచుండ
బాలదంపతులకు స్త్రీలలాములుచేరి
మంగళారతుల నొసంగుచుండ
బాలదంపతులకు బాలికారత్నముల్
ప్రేమఁబూదండలర్పించుచుండ

గీ|| నేమియొసఁగుటకును శక్తిలేమివలనఁ
బంచరత్నంబులను సమర్పించినాఁడ
నవధరింపుఁడు వేవేగనలఘుమతులు
దేవుఁడిలమిమ్ము నాశీర్వదించుఁగాత. 5.

వీరు రచించిన యాశీర్వచన పద్యముల యందలి రెండవతేట గీతము నందలి ప్రతిచరణాద్యక్షరములను జదివిన "హైమవతి" యనివచ్చును.

ట్రెయినింగు స్కూలునందుఁగొన్ని వత్సరములుపాధ్యాయులుగా నుండిరి. ప్రకృతము రామాయపట్టణ వేదాంత పాఠశాలయందు వేదవిద్యార్థి. పదునా ఱేండ్ల నుండియే యనాయాసముగాఁ గవిత్వముఁజెప్ప నారంభించిరి. వీరు రచించిన గ్రంథములు:—1. సుహితశతకము, 2. సమూయేలుచరితము, 3. ఏ. బి. యం. మాహాత్మ్యము, 4. శ్రీయేసునామవిజయము. 5. యోనా కథావళి, 6. డ్రిల్లానమంజరి, 7. మనశ్శతకము, 8. మఱియుఁగొన్ని పత్రికలు. ఈయన హైందవ క్రైస్తవాది జనోపయుక్తమగు “మన్నాశాల” ను గూడ స్థాపించిరి.

క॥ శ్రీకరుసిరులిడనీతిది
వాకరుబెండిలికి నరుగవరగుణగణర
త్నాకరుశుభము లొసంగద
యాకరుదంపతులఁ బ్రోవనాత్మఁదలంతున్. 1.

గీ॥ హైందవులకును మఱిక్రైస్తవాదులకును
మంత్రిప్రెగడకులైక ధీమంతులకును
వడ్లమన్నాటివంశాబ్ధి వంద్యులకును
తివురనింతటి భాగ్యంపుదినముకలదె. 2.

సీ॥ క్రైస్తవజనయుక్త గ్రంథవినిర్మితా
సక్తిచాటదెదేవ భక్తినార !
స్వర్గరాజ్యమెయనఁ జనుహూణరాజ్యాను
రక్తిచాటదె రాజభక్తినార !
ఆంధ్రమాతాక్షేమమరసి నీడదొడ్డ
పాటుచాటదె దేశభక్తినార !
కవులనెల్లమహాను భవులనొక్కటఁజేర్చు
శక్తిచాటదెగురు భక్తినార !

కితరం బేదియుఁ జొల్పడఁ దోఁపదికవిమ్మా యిమ్మొఁ బ్రదీపించుఁ జిం
చితరాగంబె యొసంగుమీమిధున హృత్సీమావకాశంబులన్. 8

సీ॥ ఉరముపై నెక్కించి నుపిదనొక్క ఘుమండు
సగచీరనిడె నొక్క సదయహృదయ
అర్ధాంగిగాఁ జేసెనతివ నొక్క వరుండు
అమ్మఁగాఁబడె నొక్క యతివమిన్న
ప్రాణార్థములనిచ్చెఁబడఁతి కొక్క ప్రభుండు
తలమోసెపతి నొక్క తలిరుబోఁడి
రణములు ఛేదించె రమణికై యొకభర్త
పలుపలిచ్చెను నొక్క వనజగంధి

గీ॥ ఇట్టులన్యోన్య ప్రేమతో నెంద రెంద
అవనిపుణ్య సుశ్లోకంబు నందినారు
అట్టుమీమిధునంబు మోహానురాగ
రాగసంయుక్తమై ధాత్రిఁ గాలుఁ గాత. 9.

గీ॥ ఇట్టులీవధూవరులకు నిలమినిత్య
మంగళముగూడ జయము దేవాంగనాళి
దివినిబాడఁగ నాశీర్వదించి వేడ్కఁ
గాలు ; వుంరాలిపాయను కవియొకండు. 10.

166. మల్లెల దావీదుగారు.

వీరి నివాసస్థలము బాపట్ల. క్రైస్తవులు. తండ్రి. రవరంతు ఉసాకు గారు. తల్లిరబ్బుక్కమ్మ. వీరు 1891 సం॥ అగస్టుమాస మాఱవతేదిని జన్మించిరి. ఒంగోలు కలాశాలయందు విద్యనభ్యసించి బాపట్ల మిషన్

దమయంతి యింతిస్వాంతములోన నలవిభా
రాధించి కరము గరంచినట్లు
అర్యామహాదేవి యమలశీలత చేత
స్థాణునివలపించి తనరినట్లు

గీ|| హైమవతి సీతవిజయలక్ష్మింబికయును
విభునినలరింపఁగాత సద్విధులచేత
లలితవిమలానురాగ వల్లరులచేత
వరుఁడు సత్యనారాయణవరలుఁగాత. 4.

గీ|| లతలయందుఁ గపోతదంపతులయందు
దినములందును చంద్రచంద్రికలయందు
నెడతెగనిమైత్రిమీలోన నెగడుఁగాత
పటములోఁదోఁచు మీనధూవరులలీల. 5.

గీ|| కోకిలములంటమావిపైఁ గూరుచుండి
మధుసమయగీతి కలసుధా మధురమొలుకఁ
బాడిప్రకటించు ననురాగపాటవంబు
లాశ్రయించుత మిమ్మునన్యోన్యమైత్రి. 6.

గీ|| హల్లకములందు వనపల్లవాళియందు
కలితకల్లోలినీ జలకణములందు
రాగములరారునదియ స్థిరంబుఁజేసి
మీదురాగంబు స్థిరముగావింపవలయు. 7.

మ|| ప్రతిరాగంబునఁ దేజమున్నది మధావారాసిసోదావిసం
ప్రతిసేయందగదంచుఁ జెప్పినొక సద్రాగప్రవిష్టుండుమా

ఇవి నాటకములు. 7. తారావళి, 8. పద్మావతి, ఇవి నవలలు. 9. వారుణీదేవి, ఇది ప్రబంధము. 10. గులిస్తా, ఇది ఫారసీ గులిస్తానునకు భాషాంతరీకరణము. 11. స్వభావవిలసనము, ఇది నానా విధపద్యములుచాటువులుగా నప్పుడప్పుడు చెప్పినవాని సంపుటీ కరణము. ఇవిగాక మఱికొన్ని శతకములు, ఉపన్యాసములు. అద్వైతవేదాంత ప్రతిపాదకమైన చిన్న చిన్న పుస్తకములు.

శా॥ శ్రీలీఁజాలఁగ వేర్చు సర్వజగముల్ సేవింపఁగా నోర్చు నే
వేళంబాఁసువి మిశ్రితాంబుకణమున్ విశ్వంబుగా మార్చుమా
యాలంకారము లార్చు నే సహజమజ్ఞాతో ద్భవాండంబుగా
లీలందీర్చునొ యాస్వభావ బలశాలిన్ శాంతచైతన్యమై
చాలన్‌గూర్చుత యీవధూవరులకున్‌సౌభాగ్య మారోగ్యమున్.1.

ఉ॥ ప్రాజితబ్రాహ్మణాన్వయము, పండితవంశము చారుభూరిరా
జాజయమంత్రి ప్రెగ్గడ భుజంగ నృపాలునకాత్మ పుత్త్రినీ
తాజయలక్ష్మతూంబిక సదాసుగుణా న్వితధన్యగా దలే
జోజయు శీలయాటను యశోధన యాటను సీతయాటచేన్. 2.

ఉ॥ ఆయమపూర్వ పుణ్యమున నద్భుత శీలుఁడునైన సత్యనా
రాయణరాయమంత్రిగుణ రాజితుఁడై వరుఁడయ్యెమున్న నా
రాయణుఁ డాదిలక్ష్మికిని హైమవతీ సతికాత్రిశూలియున్
నాయకుఁడైన యట్లుబుధవంద్యను హైమవతిన్ దదీశ్వరుల్.
శ్రీయును మంగళంబును విశేషముగా సమకూర్చుఁగావుతన్. 3

సీ॥ సీతాపతివ్రత చెలఁగిరాఘవునకు
మించువేడుక నలరించినట్లు
రుక్మిణీరమణి సౌరునవొప్పి శ్రీకృష్ణు
మదికనురాగంబు మలపినట్లు

వినుతపాతివ్రత్యమున నద్భుతక్రియల్
సేయ మనిచెననసూయ యెవఁడు
దురితాత్ముఁడగు తనవరు నేలవేల్పుల
కుముదలనిడఁ జేసెసుమతి యెవఁడు
పతిని జిరాయురున్నతుఁ జేయుసచ్ఛక్తి
వెలయించికా సావిత్రి యెవఁడు

గీ॥ అట్టిసత్యమయుండు లోకాద్భుతగుణ
శాలి, శాంతస్వరూపుఁడసాధ్యశక్తుఁ
డైనదేవుండు, పరమదయార్ణవుండు
శ్రీమతిని హైమవతిని దాసోముఁగాత. 4.

మంగళ మహా శ్రీవృత్తము.

శ్రీలలితసత్త్వుఁ డలశిష్టజనరక్షుఁడు వశీకృతవిపక్షుఁడతిశ్రీమన్
జాలఁబలిభక్తియును సత్కరుణ శక్తియును సద్గుణవిరక్తియును నేత
ద్భూతికనుధాయనలెఁ బాయక నిరంతర ప్రవర్ధిత వినిర్మలసుకీర్త్యా
వాలముగ జేయునటు పాలనము సేయుతన పారమిడి మంగళ మహా శ్రీన్

165. ఉమ్రేఅలీషా గారు.

వీరి నివాసస్థలము పీఠికాపురము. సున్నీశాఖ. మహమ్మదీయ మతము ఖాదరియాగోత్రము. తండ్రి మొహియ్యుద్దీన్ బాద్షాగారు. వీరు హిందూ మహమ్మదీయ ద్వైతశాస్త్రవేత్తలు. తల్లిచాన్బీయాంబిక. ఇప్పటికి 26. సంవత్సరముల వయస్సు. వీరు రచించిన గ్రంథములు:— 1. గీతావతీ పరిణయము. 2. శారికాస్వయంవరము, 3. మణిమాల. 4. విచిత్రబిల్హణీయనాటకము, 5. చంద్రగుప్త. 6. దానవవధయను ప్రహ్లాదహిరణ్యకశ్యపీయము.

క॥ శ్రీకరులుపదార్థములఁ
జేకదగలవారు పార్వతీశ్వరులుసదా
స్తోకాయు స్సుఖములొసఁగి
సాకుతనీనూత్న బాలజంపతులఁగడున్. 1.

సీ॥ జీవేశువదనరాజీవాగ్రముల్గాలు
శారదవిద్యా విశారదతయు
హృదయవల్లభుని హృత్సదనంబు వంకుల్క
శ్రీమహాదేవి సుశ్రీసమృద్ధి
ప్రాణనాయకుని సామేనభాసిలుసర్వ
మంగళాదేవిసు మంగళంబు
ఆత్మవల్లభునివామాంకంబునందొప్పు
నలశచీదేవి భోగాతిశయత

గీ॥ పెండ్లికొన్కలుగాఁగసంప్రీతినొసఁగి
కృపవెలర్పఁగఁ గాంచిరక్షింత్రుగాక
తమ్ముఁబోలె హైమవతమ్మ దయితుఁగూడి
ధరణివర్ధిల్లనాచంద్ర తారకముగ. 2.

ఉ॥ సారసముద్భవించి ఘనసారసుగంధము వెల్లిజల్లికా
సారముమీఱఁజేయుగతి శారికవ్రాలిరుతంబుసేయుచా
యారమఁడీరుసేయుగతి నీసతిభాసురధీసమేతయై
భూరిగఁబుట్టె నింటికిని బొందిన యుంటికివన్నెఁదెచ్చుతకా. 3.

సీ॥ దయితుఁడీలతకుఁ బ్రాకయి కీర్తిఫలమంద
ధృతినొసంగను ఇంద్రమతికిసౌవఁడు

మత్తకోకిల.

ఓవధూవరులార ! పెండిలియుత్సవమ్మున మిత్రమ్ములన్
సావకాశములేకఁ జూడఁగఁజాలనైతిని గాననా
భావమండలి ప్రేమఁజూపఁగఁ బంచరత్నములంపితిన్
జీవరత్నములంచు వీనిని స్వీకరింపుఁడుకాన్కఁగాన్. 6.

164. పులుగుర్త లక్ష్మీనరసమాంబగారు.

వీరి నివాసస్థలము గోదావరి జిల్లా కాకినాడ. వెలనాటివైదికులు. ఆపస్తంబసూత్రము. మ॥ పులుగుర్త వేంకటరత్నముగారిసహ ధర్మచారిణి. చింతలపూడి నీలాచలము, అగ్గమగార్లపుత్రిక. కవివర్యులగువడ కుదిటిరామన కవిగారి దౌహిత్రి. వీరు ప్రమాదివత్సరమున జన్మించిరి. ఈమెకుఆంధ్రగీర్వాణ భాషలయందు మంచిసాహిత్యముగలదు. ఆంధ్రసాహిత్యమునందు ప్రవీణురాలు. ఈమెపెక్కు స్త్రీలకు విద్యగరపి సాహిత్యవతులుగఁ జేసినవిదుషి. తన సోదరీ లోకమునకంతకు విద్యాబుద్ధులు గరపవలె ననిరొంచి శ్రీసావిత్రియను మాసపత్రికను నెలకొల్పిన సదాచారసంపన్నురాలు. ఈమెసాధ్వీలోకార్థము విద్యావతుల యర్హాకృత్యములు, పాతివ్రత్యము, సత్సహవాసము, మున్నగుదాదాపు ముప్పది ఘనోపన్యాసములును, " కామమంజరి, రాగతరంగిణి కళావతి, లోకబాంధవి, వజ్రపేటిక " మున్నగు ననేక నీతికథలును, స్త్రీల పూజాసమయ మందును, మంగళప్రద కార్యముల యందును పాడుకొనుటకు గారీవరముగ 100పాటలుగల మంగళారతుల శతకమును, స్త్రీలకు నయవిద్య గఱపు " స్త్రీనీతిగీతము " లను కీర్తనలపుస్తకమును, మహిళాకళాబోధినియను పద్యగ్రంథమును, సతీధర్మములు, నీతిపదములు, అనువ్వాపద్యగ్రంథములుమరియెన్ని చిల్లరపాటలు, పద్యములు, దండకములు, రచించిరి.

సీతయు నామ్మళ సీమంతిని సుకన్య
సావిత్రిదమయంతి చంద్రమతియుఁ
గృష్ణయు రుక్మిణికీర్తి మాలినికుంతి
చారుమతి సువేదిసత్యభామ

గీ॥ శీలగాంధారి కృపిమహాశ్వేతమాద్రి
వేదవతి చంద్రముఖిపుష్పవేణిసుముఖి
సుమతి మొదలైన సాధ్వుల సుస్వరూప
మివ్వధూవరులను బ్రోవ నెంచుఁగాత. 3.

సీ॥ శ్రుతికర్తలగు గార్గి సూర్యయు మైత్రేయి
శ్రద్ధయు నితర వాక్సరసిజాస్య
సంస్కృతగ్రంథరచనఁ జేసినట్టిసీ
తయు భామతియు మోరికయు సులీల
తెలుఁగునఁ గావ్యము ల్సలిపిన మొల్లయుఁ
దరిగొండ వెంకమ్మ తత్వవేత్రి
సద్గుణవతుల సచ్చరితముల్ వ్రాసిన
బండారు అచ్చమాంబాలలామ

గీ॥ మొదలుగాఁగల పండితల్ బ్రదికియున్న
వారుగా లోకమున నెన్నఁ బడుదురట్టి
వారికరుణను నివ్వధూవరులు ప్రేమఁ
గలిగి చిరజీవులై ఖ్యాతిఁ గాంత్రుగాత. 4.

క॥ అంగజు ననుజాని రాణియు
మంగళదేవతయు సర్వమంగళయుందయన్
మంగళ పరంపరలనునొ
సంగి వధూవరుల రక్షసల్పుదు రెపుడున్. 5.

SHAKESPEARE.

చారుమతీపరిణయనాటకము.

కాళిదాసునితో సమానుఁడని ప్రసిద్ధింగాంచిన షేక్స్పియరు మహాకవినాటకములు ప్రపంచమునందెల్లెడల మెప్పువడసినవి. అందు గొన్నిటి నాంధ్రభాషలోనికి కొందఱు భాషాంతరీకరించిరిగాని, మన దేశీయులకు రుచింపరీతిని చేయకుండుటచే నవి విశేషించి వెల్లడిలోనికి రాలేదు. అందు మనదేశమున కనుగుణమగు స్వల్పమార్పులఁజేసి తెలిగించిన బాగుండునని యెంచియు నామహాకవియూహలును, రచనా నైపుణియు, మనదేశీయులకుఁ దెలుపనెంచియు మేమీపనికిదొరకొంటిమి "As you like it" అనునాటకమును పైజెప్పినరీతిని నాంధ్రీకరించుచున్నాము. ఇది మన తెనుగువారికందఱికి నానందసంధాయకముకాఁగలదని నిశ్చయముగ జెప్పఁగలము. అందఱునుదీనిని చదివి వారియభిప్రాయముల దెలుపఁగోరెదము. ఇయ్యది సకలజనాదరణీయమగు నేని నాలుగుమాసములకొక నాటకముచొప్పున నొకదానివెనుక నొకటి తెల్గించి ప్రచురింప నెంచితిమి. ఈనాటకమునకు "చారుమతీ పరిణయము" అని పేరిడితిమి. సులభసాధ్యముగ నుండుటకును వెల రు. 0—6—0 లు మాత్రమే యేర్పరచితిమి. భాషాభిమానులందఱు నీనాటకముల నాదరింపఁ బ్రార్థితులు. (అచ్చులోనున్నది)

భారతీ వేర్‌హౌస్,

ఏలూరు, కృష్ణాజిల్లా.